విధ సాహిత్య పరిశోధన పత్రిక   సంపుటం:

వృష భస్త్రి — భాగ పటములు   సంచిక:

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండునెలలకొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౩౦. { వృష. జ్యేష్ఠ—భాద్రపదములు. } సంచిక ౨-౩.

పత్త్రికాప్రశంస.

వాజపేయయాజుల రామసుబ్బారాయఁడు.

చ. జగతిని నీవొనర్చెడు ప్రచారముచూచి ప్రమోదమంది నీ
యగణితసేవ కావిధులయందలి నేర్పిది యంచుఁ జెప్పఁగాఁ
దగునని వ్రాసినాఁడను యథార్థపుఁ దత్త్వము నంతెగాని నిన్
బొగడఁదలంచి నాదుకలమున్ నడిపింపఁగలేదు పత్త్రికా!

ఉ. ముప్పదియేండ్లు వచ్చినవి పొందగు కఠావన మాక్రమించె నీ
గొప్పతనంబు నాంధ్రజనకోటికి తెల్ల గ్రహింపరీతి నే
ర్పొప్పఁగఁజేసి శుద్ధమగు సూక్తులఁ జాటితి వింతదాఁక నేఁ
జెప్పెడి దేమి నీకుఁ జిరఁజీవిగ వర్ధిలుమమ్మ పత్త్రికా!

ఉ. కాలముమారె ఘోరకలికాలమువచ్చెఁ బ్రశాంతమున్న నే
మూలలనైనఁ గన్పడదు పొక్కుచునుండెను దెగ్గుతల్లి యే
వేళకు భాష కేగతిని విప్లవమున్ గననో యటంచు, నీ
శీలము గొప్పదాట దరిఁ జేరఁగఁజాలవు నిందపద్ధతుల్.

ఉ. నన్నయనాఁటిభాష, కవినాథులు చూపిన యట్టిత్రోవ, పె
ద్దన్న రసప్రయోగములయందలి యందము చందమెల్లఁ ది
క్కన్న తెలుంగుసొంపు వినఁగాఁ గనఁగాఁ బఠియింపఁగా
మహాభ్యున్నతిత్రోడ లభ్యమగుచుండును నీయెడ నేఁటికైనను.

ఉ. భాషను మార్చకుండఁ బరివర్తనమందొక మార్పులేక, యే
వేషముతోఁ బనేలయని విజ్ఞతఁగాంచి వివాద మాడ కే
రోషముగాంచఁబోక పది రూకలకై యెపుడాశ లేక సం
తోషముతోఁ బ్రచారమును దొరపుభక్తి నొనర్తు వెప్పుడున్.

ఉ. నీవయ నాకు ముఖ్యమగు నెచ్చెలి వెయ్యడనైనఁగాని శ్రీ
దేవిని నీవయంచు వెనుదీయక నిన్నదఁగొల్తు భావయం
దేవిధమైనలోప మొకయింతయుఁ గానఁగరాదు నీతికిన్
దావలమౌను నీ చరిత; తప్పవు పెద్దలమార్గ మెన్నఁడున్.

మ. అదియే నీకొనగూర్చెఁ గీర్తిధన మత్యంతంబుగా ధాత్రిలో
ముదమారన్ గడియించినావు కవితన్ బోషించు సామర్థ్యమున్
విదితంబయ్యెను దేశదేశములకున్ నీశక్తి యేనాఁటికిన్
వదలన్ బోకుమ పెద్దలేఁగు సరణిన్ వర్ధిల్లు సౌభాగ్యముల్.

గీ. వృద్ధు లేఁగినమార్గంబు వీడఁబోక
సత్కవిత్వప్రచారంబు సాఁగనిమ్మ
కాలగతులకేనాఁడు జంకవలదమ్మ
కీర్తి వచ్చును లోకైకమూర్తి వనుచు.

ఉ. మెచ్చెడువారు స్వల్పమని మెచ్చనివారలసంఖ్య యెప్పుడున్
హెచ్చుగనుండునంచుఁ బఠియించెడువారలు తక్కువంచు లో
నచ్చువడంగ భీతి పడకమ్మ ప్రశాంతిగనుండుమమ్మ వి
ద్వచ్చయముండె లోకమున భాస్వరకీర్తియు నీకుఁ గల్గెడిన్.

క. కాదని నిన్నదిరించిన
వాదములాడని భవిత్రుభావముఁ జెప్పన్
రాదుగ; భాషా సేవా
రాధన తత్పరులకెల్లఁ బ్రమదంబగుతన్.

సూరి.

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి.

గీ. చక్రవర్తి న్యుపాహృత సారరత్న
ఖచిత సౌవర్ణ కంకణ క్వణ దనర్ఘ
కావ్య కృన్నిజ కరకంజ ! నవ్యకీర్తి
నొసఁగుచున్నాఁడ నిదిగో ? నాయుపద గొనుము.

* * *

సీ. వచనవాఙ్మయకవిబ్రహ్మ నే నని చాటి
తెలుపఁగ నీతిచంద్రికను గూర్చి
విద్వత్కవిత్వసంపద్విశిష్టుఁడ నని
ప్రకటింపఁ గొన్ని కబ్బములు వ్రాసి
ప్రథమాంధ్రకోశప్రవక్త నే నని చెప్ప
వితతనిఘంటునిర్మితికిఁ దొడరి
యాంగ్లసారస్వతవ్యాసంగి నని తెల్ప
* న్యాయశాస్త్రము తెల్గునన్ రచించి
సర్వతోముఖ భవదీయశాస్త్రసార
వేత్తృతాస్ఫూర్తి చంద్రికావిసర మాంధ్ర
సుకవిచాకోరమునకును జూఱ లిచ్చి
శాశ్వతుఁడ వైననిన్ను సంస్తవ మొనర్తు.

శా. అన్నా, చిన్నయసూరి! నన్నయబుధాధ్యక్షుండు మున్నెన్నఁడో
చెన్నుం బాసిన యీ తెలుంగునకు వాసిం గూర్చి, యాంధ్రీయభా
షౌన్నత్యం బిది దేశదేశముల విఖ్యాతమ్ముగాఁ జేసె, న
చ్ఛిన్నాత్మప్రతిభాప్రకాశితకృతిన్ జింతామణివ్యాకృతిన్.

---

* ఇంగ్లీషు లా చట్టము.

౩

గీ. పాణినీయశాస్త్రఫక్కి నయ్యది కేవ
లాంధ్రవిజ్ఞు లెఱుఁగ నైతి గాక
పరఁగుచుండ నీవు బాలబోధార్థము
తెలుఁగునంద గూర్చితివి మహాత్మ!

౪

శా. నీరక్తమ్మును దారవోసికొని మున్నేలక్ష్మలక్ష్యంబు లిం
పారం జేరిచి, విద్వదాశ్రయముగా నవ్యాప్త్యతివ్యాప్తిసం
చారం బెచ్చోట లేక కూర్చితివి భాషావ్యాకృతిన్, దానిపై
హోరాహోరిగఁ జల్పుచుండి రిట వాగ్యుద్ధంబులన్ బండితుల్.

౫

క. హరికారికలకు నీవ్యా
కరణ మ్మనువాద మనియుఁ గా దనియు నెవో
పరివాదమ్ములు గల వవి
తిర మగుకీర్తికిఁ గొఱంత దెచ్చున సూరీ!

౬

గీ. శిష్టకవికి నీకు శ్రీకాళహస్తిలో
నేదో వాక్యవాద మెనసి నట్టు
డాతఁ డోడె ననుచు ననుకొనుచున్నార
లార్య! దీనఁ గలయథార్థ మెంత?

౭

గీ. "సూరికి నేవ్రాసిన హరి
కారిక లాధార"మని జగంబునఁ జాటం
గోరి యొకరేయిఁ దత్కృతిఁ
గూరిచె నతఁ డనియుఁ జెప్పికొందురు నిజమే?

౮

గీ. ఇంతకు నతండు "కారికావృత్తి గాని
మూలము రచింపలేదు నే నెఱుఁగ" యనుచు
వ్రాసికొనినట్లు విస్పష్టపడుచునుండె
శ్రద్ధ నరయుఁగఁ దాటాకుఁబ్రతులలోన.

౯

క. సమధిగతసర్వశాస్త్రా
గముఁడు, విచిత్రాత్మకావ్య కవితాలహరీ
క్రమపరితోషితనృపజనుఁ
డమలాత్ముఁడు కృష్ణకవి బుధారాధ్యుఁ డగున్.

౧౦

చ ఎఱుఁగవయేమొ ? కల్లురిబుధేంద్రుఁడు నీవు రచించినట్టి వ్యా
కరణము* గుప్తభావముఁ బ్రకాశ మొనర్చుచు నద్భుతార్థ వి
స్ఫురితము నొక్కవ్యాఖ్యఁ బరిపూర్ణముగాఁ బ్రకటించి, నీయశ
స్స్ఫురుచిరలక్ష్మి కొక్క నవశోభ ఘటించె నుదంచితంబుగన్.

౧౧

ఉ. కాని, యతండు శిష్టకవికారికలందు విశిష్టగారవం
బూని నిరంతరంబుగ నెటో తనవాదము నిల్పుపొంటె నె
న్నేని లిఖించెఁ గాని యొకఁ డేనియు విశ్వసనీయ మైనటుల్
కానఁగరాదు నాకుఁ; దలఁకం బని యేమి యథార్థ మెన్నఁగన్.

౧౨

గీ. అచ్చటచ్చట నీనిగూఢాశముములఁ
గొన్నిటిని దిన్నగాఁ గూర్చుకున్న నేమి
†టీక వ్రాసె "సారస్యపేటిక" యనంగఁ
గీర్తిశేషుఁడు శ్రీరామమూర్తి శాస్త్రి.

---

*గుప్తార్థప్రకాశిక:— కీ॥ శే॥ కల్లూరి వేంకటరామశాస్త్రిగారిది.

†బాలవ్యాకరణ సారస్యసర్వస్వపేటిక:— కీ॥ శే॥ విద్వాన్ దూసి రామమూర్తిగారిది.

౧౩

గీ. తెలుఁగువ్యాకరణమున కాస్తిక్య మొసఁగి
యనునిమేషముఁ దద్గతైకాస్థఁ లిమి
నమితకృషి సల్పుమావఝ్ఝులాన్వవాయ
రత్నమును నీవు మఱవంగ రాదు సూరి!

౧౪

చ. మఱచితి నొక్కమాట రసమంజులవాక్యపరీత రీతి వి
స్ఫురణము గల్గునట్లు సుకవు ల్మది నెన్నఁగ నీతిచంద్రికన్
విరచనచేసినాఁడ; వటుపిమ్మట నిమ్ముగ నుత్తరార్థ మె
వ్వరు రచియించిరో యెఱుఁగవా? యది తెల్పెద నాలకింపుమీ.

౧౫

గీ. కందుకూరి వీరేశలింగకవి దాని
మధురరచనావిశేషసంపద యొసంగఁ
బూరణ మొనర్చె రసపుష్టి పొదల; నైనఁ
"జిన్నయకుఁ జాలఁ" డనుచుఁ గేచిన్మతంబు.

౧౬

గీ వ్యాకరణఫక్కికకును వేదాంతపారి
భాషికపదంబులకు నేదొ బాంధవంబు
సన్నిహితముగఁ గలదని చాటుపొంటె
జతన మొనరించితివఁట నిశ్చయమె? సుకృతి!

౧౭

గీ. వారణాసినుండి వచ్చినమీమాంస
కులను శాస్త్రవాదగోష్ఠిఁ దనిపి
నిరుపమాన "సూరి" బిరుదమ్ముఁ గొనినాఁడ
వాంధ్రకీర్తి మిన్ను నంటు నట్లు.

౧౮

సీ. శబ్దరత్నాకరోచ్చైర్నిఘంటున కేది
తల్లి యాచమఁ బురోహితమ్మ గఱపె
సూర్యరాయనిఘంటువర్య మెద్దాని పా
తములను సప్రమాణముగఁ గొనియె
వివిధాంధ్రకృతిపాఠ భేదమ్ములం దేది
సందేహవిచ్ఛేద మందఁ జేయు
జిలుఁగుచేవ్రాఁత ముద్దులు మూటఁగట్టుచు
నెద్దానిప్రతి కంటి కింపునింపు
నట్టి నీవిశ్వకోశోద్ధ మస్మదాంధ్ర
భోజ పీఠాపురీప్రభు పోష్యమాణ
నూతననిఘంటు సంస్థామనోజ్ఞభవన
సీమఁ గై సేసియుండెనో చిన్నయసుధి!

౧౯

సీ. ఆంధ్రభారతికి దేశాంతరాభివ్యాప్తి
నొసఁగిన "బ్రౌను" చేయూఁత నీయు
బాసపైఁ గడిమోని వల పూని చనినట్టి
[1]. నరసింహసెట్టి మన్ననలు సేయ
సార్థాభిధుండు హయగ్రీవశాస్త్రి నీ
సహపాఠి యగుచు నెచ్చరిక నొసఁగ
[2]. దేవరాజాదిసుధీమణిగణములు
ఛాత్రులై నిన్ను నిచ్చలు భజింప

1. హానరబిల్ శ్రీ గాజుల లక్ష్మీనరసింహులుసెట్టిగారు.
2. తంజనగరము తేవప్పెరుమాళ్లయ్య, బహుజనపల్లి సీతారామాచార్యులు (శబ్దరత్నాకరకారులు) మొదలగువారు.

[1]. పచ్చయప్పకళాలయ పండితత్వ
గౌరవమ్మున విజ్ఞసంఘములు వొగడఁ
జెన్నపురమున సుగముగా జీవయాత్ర
నొనరిచినవాఁడ వీవు ధన్యుఁడవు గావె?

౨౦

క. జాతులతోఁ బనియేమి? స
మాతతపాండిత్యశక్తిమంతుఁడవుగదా?
సాతానువాఁడ వైనను
జోతల నర్పింప దగదె సూరీ! నీకున్.

౨౧

క. అకలుషగతి నెసఁగిన తా
వకచరితము సకలమును శుభం బగు భంగిన్
[2]. వకుళాభరణ మ్మనునొక
సుకవి తెలుంగున వెలార్చె సూరీ! వింటే?

౨౨

గీ. [3]. ప్రభవలోఁ బుట్టి దుందుభివత్సరమునఁ
దనువు వీడితె?—కట్టఁడిదైవ మకట!
నరిగ నేఁబదియాఱేండ్లు తిరుగనీక
దాఁచఁబెట్టెను నీకయి రాచపుండు.

---

1. పచ్చయప్పకళాశాలలో సూరి 1845-46-47-48 సం॥రలలో పండితపదవి నిర్వహించినట్లు కాలేజీరిపోర్టు (1847—48) సూచించుచున్నది. ప్రెసిడెన్సీ కాలేజీలోఁగూడఁ గొంత కాలము పనిచేసెను.

2. శ్రీ నారాయణకవి వకుళాభరణము అను నతఁడు సూరి జీవితచరిత్రము రచించి ప్రకటించెను.

3. సూరి జననము 1806-మరణము-1862.
ఇతఁడు చరమదశలో రాచపుండుతో బాధపడియుండెను.

రసార్ణవసుధాకరము-చమత్కారచంద్రిక.

వ్యాకరణవిద్యాప్రవీణ-విద్వాన్, చిలుకూరి పాపయ్యశాస్త్రి.

సంస్కృతమున 'రసార్ణవసుధాకర'మను మూఁడు విలాసములు గల యీ యలంకారగ్రంథమును రచియించిన కవివరేణ్యుఁడు- ఆంధ్రమండలాధీశ్వరుఁడు, సర్వజ్ఞచూడామణియు నగు సింగభూపాలుఁడు. ఎనిమిది విలాసములతో విలసిల్లి, సరససాహిత్యచాతురీధురీణత నెల్లెడల వెదచల్లు 'చమత్కారచంద్రిక' యను నీ యలంకారగ్రంథమును రచియించినయాతఁడు - రసమీమాంసారచయితయగు కాశీశ్వరమిశ్రుని శిష్యుఁడును, సర్వజ్ఞసింగభూపాలుని యాస్థానకవీశ్వరుఁడును నగు విశ్వేశ్వరకవిచంద్రుఁడు.[1] విశ్వేశ్వరకవి తనకృతిని సింగభూపాలకీర్తిసుధాసారశీతలనుగా నొనరించి,[2] గ్రంథమం దెల్లెడలను నాతని సాహితీధురీణతను, రాచకొండ రాజధానిగాఁ జేసికొని యా ప్రభువర్యుఁడు ప్రదర్శించిన శౌర్యౌదార్యాదికమును వెల్లడించి యున్నాఁడు.

---

1. తదిష్టమఖిల పరిమాణసంసిద్ధో రససుధానిష్యందే సుమనోభి రనుభూయమానే యోగ్యానుపలబ్ధి లక్షణ మభావప్రమాణం రసాభిమానసైక దురాగ్రహాణాం విపరీతపాకురాణాం మనసి వైశద్యాభావ మేకో విభావయతి. తథాచోక్త మస్మదాచార్యైః కాశీశ్వరమిశ్రైః రసమీమాంసాయామ్.

చమత్కారచంద్రిక-పంచమవిలాసము.

2. కృతి రభిమతకృతిచతురా చతురోదాత్తనాయకగుణోదారా
ఇతి లక్షణకృతిరత్నం రచయే శ్రీసింగనృపగుణోదాహరణమ్.

....

ఇతి సరససాహిత్యచాతురీధురీణ విశ్వేశ్వరకవిచంద్రప్రణీతాయాం శ్రీసింగభూపాలకీర్తిసుధాసారశీతలాయాం చమత్కారచంద్రికాయాం వర్ణపదవివేకో నామ ప్రథమోవిలాసః.

చమత్కారచంద్రిక-ప్రథమవిలాసము.

ఈ గ్రంథములందలి ప్రమేయము.

రసార్ణవసుధాకరము—ప్రథమవిలాసమున, నాయికానాయకలక్షణములు తద్భేదములు, శృంగారరసవిభావములు, రీతులు, గుణములు, వృత్తులు, సాత్త్వికభావములును లక్షణోదాహరణములతోఁ గూర్పఁబడినవి.

ద్వితీయవిలాసమున—సంచారిభావములు, రసాశ్రయవివేకము, సంభోగ విప్రలంభశృంగారరసభేదములు, కరుణాదిరసవిచారమును నిరూపింపఁబడినవి.

తృతీయమున—నాట్యస్వరూపము, లాస్యాంగములు, దశవిధ రూపకములు, తదంగములు మున్నగు విషయములు, వివిధదృశ్యకావ్యములందలి యుదాహృతులతోఁ జర్చింపఁబడినవి.

చమత్కారచంద్రిక—ప్రథమవిలాసమున, వర్ణపదగుణదోషవిచారము,[3] ద్వితీయమున దోషస్వరూపనిరూపణము, తృతీయమున గుణదోషస్వరూపోదాహరణములు, చతుర్థమున వృత్తిరీతి పాకములు, క్షుద్రకావ్యస్వరూపమును, పంచమమున రసభావాదులు, షష్ఠమున శబ్దాలంకారములు, సప్తమమున అర్థాలంకారములు, అష్టమమున ఉభయాలంకారములును జర్చింపఁబడినవి. విద్యానాథవిరచితమయిన ప్రతాపరుద్రీయమునందువలె లక్షణములకు లక్ష్యములుగ నొసఁగఁబడిన శ్లోకములన్నియుఁ జాలవఱకు సింగభూపాలనామాంకితములై యున్నవి.

---

3. ఈవర్ణవిచారమున నీకవి గూర్చిన శ్లోకములు ఆంధ్రలాక్షణికులచేఁ దమ ఛందోగ్రంథములం దాయాప్రసంగముల నుదాహరింపఁబడినవి. మఱియు అల్లూరి కందాళార్యునిచే రచింపఁబడిన 'అలంకారశిరోభూషణము' అను సంస్కృతాలంకారగ్రంథమునందును, గౌరనరచియించిన లక్షణదీపిక (సంస్కృతము) యందును నీప్రథమోల్లాసమునందలి శ్లోకములు ప్రమాణముగాఁ గైకొనఁబడినవి.

చూడుఁడు:—పరిషత్పుస్తక భాండాగారమునందలి 3441 సంఖ్యగల అలంకారశిరోభూషణము. ప్రథమోల్లాసము.

చూ. గౌరనవిరచితమయిన లక్షణదీపిక ప్రథమవిలాసము. సంఖ్య-2585.

ఈ రెండిటికిఁ గల పోలికలు-విరోధములు.

1. లక్షణనిర్మాణమున సరళత రెండిటను గలదు.

2. లక్షణసమన్వయమును దెలుపుట రెండిటను గలదు.

3. ఇతరాలంకారికుల మతములను ఖండించుచు స్వమతమును వ్యక్తముసేయుట రెండిటను గలదు.

4. కవులిద్దఱును స్వయముగఁ గూర్చిన శ్లోకములు రెండిటను మధురములే.

5. సుధాకరమున, కవి స్వయముగ రచియించి కూర్చిన శ్లోకము లల్పముగను, ఇతరకవుల కావ్యములనుండి శ్లోకము లధికముగను లక్ష్యములుగఁ గూర్పఁబడినవి. చంద్రికయందు కవి స్వయముగ రచియించిన శ్లోకము లధికముగను, ఇతర కావ్యములనుండి శ్లోకము లల్పముగను గైకొనఁబడినవి.

6. సుధాకరమున, సరస్వతీకంఠాభరణమున భోజుఁడు దెలిపిన మతము చాలవఱకు ఖండింపఁబడుచు వచ్చినది. చంద్రికయందుఁ జాలవఱకు భోజునిమత మనుసరింపఁబడుచు వచ్చినది.[4]

7. సుధాకరమున నాయికానాయక స్వరూపోదాహరణములు రసభావాదులు దశవిధరూపక స్వరూపమును విపులముగఁ జర్చింపఁబడినవి. చంద్రికలో నీయంశములు కొన్ని పూర్తిగ విడువఁబడినవి. కొన్ని మాత్రము సూక్ష్మముగఁ జర్చింపఁబడినవి.

8. సుధాకరమున లక్షణములనామములు చాలవఱకుఁ బ్రాచీనాలంకారికులచే వాడఁబడినవియే సేకరింపఁబడినవి. చంద్రికలో నట్లుగాక లక్షణనామములు చాలవఱకు కవి స్వయముగ నిర్మించినవియే.

---

4. See Miscellanea-Literary notes (continued) by Dr. V. Raghavan B. A. (Hons) VI. The Chamatkara Chandrika of Visveswara. Annals oftheBhandarkar Oriental research Institute Poona. Vol. XVI page 131 to 140

9. సుధాకరమునందలి ప్రమేయము ప్రాచీనాలంకారికులు చర్చించినదియే. చంద్రికలో నట్లుగాక సంస్కృతాలంకారికు లెవ్వరును దమ గ్రంథములందుఁ జర్చింపని ఛందోవిషయము చర్చింపఁబడినది.

చరిత్రకుపయోగించు నంశములు.

సుధాకరోపక్రమమున, కృతికర్త వంశావళి కూర్పఁబడినది. అందును, దాచనృపతి మొదలుగ కృతికర్తయగు సింగభూభర్త పుత్త్రులవఱకుఁ గల వంశవృత్తము స్పష్టముగఁ దెలుపఁబడినది.

చంద్రికలో రసార్ణవసుధాకరకర్తయు, విశ్వేశ్వరకవికృతికి భర్తయు నగు సింగభూపతి రాచకొండ రాజధానిగాఁ జేసికొని వింధ్యశ్రీశైలముల నడుమ నున్న యంధ్రక్ష్మామండలమును బాలించినట్లు తెలుపఁబడినది.[5] ఈ సింగభూపతిని కల్యాణభూపతియని పేర్కొనినాఁడు.[6] శ్లేషభంగిచే నొకశ్లోక మీ సింగభూపతి కల్యాణదుర్గమును జయించి, యచట జయస్తంభమును స్థాపించి, సామ్రాజ్యసింహాసనము నధిష్ఠించినట్లు తెలియఁజేయుచున్నది.[7] ఈ కల్యాణదుర్గము కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావుగారు, తమ వ్యాసావళియందుఁ దెలిపిన నైజాము ప్రాంతమునం

---

5. రాజా స రాజాచల నామధేయా
అధ్యాస్య వంశక్రమరాజధానీమ్
సతాంచ రక్షా మసతాంచ శిక్షాం
న్యాయానురోధా దనుసందధార.

6. మండలీకృత కోదండో రణే కల్యాణభూపతిః
కరకంపితకల్హారో మీనాంక ఇవ రాజతే.

చ. చంద్రిక-తృతీయవిలాసము.

7. కల్యాణేక్షణచేష్టయా ప్రకటిత స్తంభప్రతిష్ఠాక్రమే
వం (మం?) దాక్షిణ్యసుందరే లలితదృక్కోణక్రియాతోరణే
భావోల్లాసవిలాసకే వరతనో రస్యా మనోమంటపే
శ్రీ సింగక్షితిపాలమూర్తి రచయతే సామ్రాజ్యసింహాసనమ్.

దలి కళ్యాణిపట్టణము కావచ్చునేమో ?[8] విమర్శకులు నిర్ణయించెదరు గాక.

సింగభూపతి కళింగదేశాధిపతిపైఁ గోపింప నాతఁడు తనకన్నియ నీతని కర్పించి యనుగ్రహపాత్రుఁడయ్యెనని మఱియొకచోఁ జంద్రికలోఁ దెలిపియున్నాఁడు.[9] ముద్రితములయిన వెలుగోటివారి వంశావళులలోఁ జూపఁబడిన వంశవృక్షములచొప్పున రసార్ణవసుధాకరకర్తయగు నీ సింగభూపతి యేడవతరమువాఁడు. ఈతని తాతయు సింగభూపతియే. తాతగారు జీవించియుండఁగ నీ మనుమనికిఁగూడఁ బ్రసిద్ధి చేకూరుటచే నీతనికి కుమారసింగభూపతి యను నామమేర్పడి, తరువాతి వంశక్రమమున నీ 'కుమార' యను శబ్దము బిరుదవాచకమై పరంపరాగతమగుచున్నట్లు గానవచ్చెడిని. కావుననే నేఁటికిని రేచర్లవంశీయులగు ప్రభువర్యులనామములు 'కుమార' శబ్దోపపదకములుగ నున్నవి. చంద్రికలో నీసింగభూపాలుని కుమారసింగభూపాలుఁ డని పేర్కొనినాఁడు.[10]

ఈసింగభూపతి యాస్థానకవియు, 'అమరపదపారిజాత' మను అమరకోశవ్యాఖ్యానమును రచియించిన బొమ్మకంటి అప్పయాచార్యుఁ

8. ఈకల్యాణము మహారాష్ట్రదేశమునందలి రైల్ స్టేషన్ అయిన కళ్యాన్ కాదు. కన్నడదేశమందలి కళ్యాణిపట్టణము. ఇది నైజాము రాజ్యమునందు గుల్బర్గా జిల్లాలో నున్నది.
చూ. లక్ష్మణరాయవ్యాసావళి-చాళుక్యులు దాక్షిణాత్యులే. పుట ౫౫.

9. సింగక్షోణిభుజః కళింగనృపజే క్రుద్ధస్య తస్మిన్ క్షణే
దత్తాం తత్తనయా ముపాయనతయా లోకోత్తమాం పశ్యతః
వ్యావృత్తా ధనుషః కటాక్షసరణి స్తస్యాభ్రిలతాలోకినీ
ద్రుక్కోణం పరిహృత్య రాగమహిమా చిత్తే పరం చేష్టతే.
చ. చంద్రిక-పంచమవిలాసము.

10. కుమారశ్రీసింగే జలధిరశనాం శాసతి మహీ
మమర్యాదా ధ్వస్తా పతితపరిణాహప్రతిభువః
అధర్మా నిర్మూలా నరకపరిపాకప్రణిధయో
వినష్టా దుశ్చేష్టా కలికలుషసంకేతపరిధయః చ. చంద్రిక-సప్తమవిలాసము.

డుము నీతని 'కుమారసింగభూపతి' యని పలుమాఱు లుగ్గడించియు న్నాఁడు. ఆప్రసంగముననే సింగభూపాలుని పాండితీవైభవమును సుస్పష్టముగాఁ జాటియున్నాఁడు.[11]

విశ్వేశ్వరుఁడు తన కృతిభర్తయగు సింగభూపతి రసార్ణవసుధాకరమును రచియించినట్లు వాచ్యముగను, సంగీతసుధాకరమును రచియించినట్లు వ్యంగ్యముగను చంద్రికలోఁ దెలిపియున్నాఁడు. ఆశ్లోకముల నిట నుదాహరించెదను.

రూపకం దశధా ప్రోక్తం నాటకాదివిభేదతః
మహాప్రబంధసామ్రాజ్య మధికర్తు మిదం క్షమం
సింగభూపాలరచితే రసార్ణవసుధాకరే
అస్య ప్రపంచో విజ్ఞేయః కే తథా వక్తు మీశతే.

చ-చంద్రిక, తృతీయవిలాసము.

అనుక్తానా మిహాన్యేషాం లక్ష్యలక్షణవిస్తరః
సింగభూపాలరచితే రసార్ణవసుధాకరే
ఆదిద్వితీయయో స్సాధు శీలనీయో విలాసయోః

చ-చంద్రిక, పంచమవిలాసము.

---

11. శ్లో. రేచర్లాంశసంభూతే రాస్థాన్యాం సింగభూపతేః
సామ్మకంఠ్యప్రయాచార్యయాత్రా జాగర్తి శారదా ౧.
కుమారసింగభూపేన లక్ష్యలక్షణవేదినా
శోధితశ్చేదయం గ్రంథః కిం శోధ్యశ్శోధకాంతరైః ౨.
కుమారసింగభూపేన యః కదాపి న శోధితః
సగ్రంథశ్శోధితో౽ప్యన్యైః కిం బుద్ధై ర్వ్యవహ్రియతే 3.
కావ్యాలంకారనానార్థతత్త్వభావితమానసః
కుమారసింగభూపాల ఏక ఏవాస్తి నాపరః ౪.
కుమారసింగభూపాలకృతయ స్తస్య నిత్యశః
విధయన్తి ముదం దృష్ట్వా దృష్టాన్తాః కృతినః పరమ్. ౫.

అమరపదపారిజాతము-తుదిశ్లోకములు.

సంగీతక్రమచంక్రమప్రియసఖీ శృంగారసంజీవనీ
సౌజన్యద్రుమసారణీ చతురతాసామ్రాజ్యసింహాసనం
శ్రీసింగక్షితిపాలశేఖరమణే ర్వైదుష్యఘంటాపథ
శ్చాటువ్యాహృతివైఖరీ విజయతే సాహిత్యశిల్పావధిః

చ-చం. చతుర్థవిలాసము.

'రసార్ణవసుధాకర' 'సంగీతసుధాకర'ముల తుదిగద్యలపోలికను బట్టిచూడ నీరెంటిని రచియించిన సింగభూపతియొక్కఁడేయని తెలియుచునేయున్నది. నామసామ్యమునను ఏకకర్తృకత్వము స్థిరపడుచున్నది [12]

శ్లో. అథ శ్రీసింగభూపాలో దీర్ఘాయు ర్వసుధామిమామ్
నిజాంసపీఠే నిర్వ్యాజం కురుతే సుప్రతిష్ఠితామ్.

రసా-సుధా, ౧ విలాసము. శ్లో. 27

అనఁగా, సింగభూపాలుఁడు దీర్ఘాయుర్దాయముగలవాఁడై చిరకాలము తన యంసపీఠమం దీభూవలయమును స్థిరముగ నున్నదానిఁగా నొనర్చెనని భావము. వెలుగోటివారి వంశవృక్షక్రమమున నేడవతరము వాఁడగు నీసింగభూపతి రాజ్యప్రారంభకాలమును గాని, తుదిసమయమునుగాని యిదమిత్థమని నిర్ణయించుటకుఁ దగిన శాసనాద్యాధారములు నేఁటిదనుకఁ గానరాకున్నవి. కాని పైశ్లోక మాతఁడు చిరకాలము జీవించినట్లును, చిరకాలము రాజ్యమును బాలించినట్లును ప్రబలమయిన సాక్ష్యము నిచ్చుచున్నది.

---

12. శ్రీమదాంధ్రమండలాధీశ్వర ప్రతిగండభైరవ శ్రీయన్నపోతనరేంద్ర నందన భుజబలభీమ శ్రీసింగభూపాలవిరచితే రసార్ణవసుధాకరనామ్ని నాట్యాలంకారే భావోల్లాసో నామ తృతీయో విలాసః. రసా. సుధా.-తుదివచనము.
శ్రీమదాంధ్రమండలాధీశ్వర ప్రతిగండభైరవ శ్రీఅనపోత..............నభుజబలభీమ శ్రీసింగభూపాల విరచితాయాం సంగీతసుధాకరాఖ్యాయాం సంగీతరత్నాకరవ్యాఖ్యాయాం ప్రబంధాధ్యాయశ్చతుర్థస్సమాప్తః
See-Descriptive Catalogue of manuscripts (Alankara) Bhandarkar Oriental Research Institute Poona. Page 407.

మఱియు నీసింగభూపతి, వంశమును బెంపొందించు సుతులతోఁ గూడ వింధ్యశ్రీశైలముల మధ్యనున్న యాంధ్రమండలమును బాలించుచు వివిధములయిన భోగముల ననుభవించెనని యీక్రింది శ్లోకము చాటుచున్నది.

శ్లో. వింధ్యశ్రీశైలమధ్యక్ష్మామండలం పాలయన్ సుతైః
వంశప్రవర్తకై రర్థాన్ భుఙ్క్తే భోగపురందరః

రసా. సుధా. ౧ విలాసము. శ్లో. 42

పై రెండుశ్లోకములనుబట్టిచూడ నీసింగభూపతి పుత్త్రులతోడను పౌత్త్రులతోడనుగూడి చిరకాలము రాజ్యము పాలించినట్లు తెలియుచున్నది గదా! కావున శ్రీనాథుని సమయమునకును నీతఁడు జీవించియే యుండవచ్చును. శ్రీనాథుఁడు సరస్వతీస్తుతిపూర్వకముగ దర్శించి మన్ననవడసినట్టియు, సర్వజ్ఞబిరుదాంకితుఁడు, కృతికర్త, కృతిభర్తయు నగు సింగభూపతి రసార్ణవసుధాకరకర్త యయిన సింగభూపతియే కావచ్చును.[13]

రసార్ణవసుధాకరకర్తకు సర్వజ్ఞబిరుదము గలదా?

రసార్ణవసుధాకరకర్తయయిన సింగభూపతికి సర్వజ్ఞబిరుదము లేదనియే చాలవఱకు విమర్శకుల యూహ. రసార్ణవసుధాకరమునఁ గానరాదు. సంగీతసుధాకరమునఁ గలదేమో తెలియరాదు. కాని, చమత్కారచంద్రికయందును, అమరపదపారిజాతము (బొమ్మకంటి అప్పయాచార్య విరచితము) నందును లేదనుట యెంతవఱకుఁ బొసఁగునో విమర్శింపవలసియున్నది. చంద్రికను రచియించిన విశ్వేశ్వరకవియు, అమరకోశవ్యాఖ్య రచియించిన అప్పయాచార్యుఁడును సింగభూపాలుని సాహితీవైభవమును దమ శక్తికొలఁది కొఱఁతలేకుండ వ్యక్తము చేసియు, నాతనిఁ బరమప్రామాణికాలంకారికునిగా నంగీకరించినట్లు పెక్కుశ్లోకములఁ దమగ్రంథములందుఁ దెలిపియున్నారు. మఱియు వీరిద్దఱు వాచ్య

13. ఈకవుల కాలనిర్ణయమును గూర్చి వేఱొక వ్యాసమునఁ దెలుపువాఁడ.

సవరణ.

'రసార్ణవసుధాకరము చమత్కారచంద్రి' అను నీ వ్యాసమున ౬౩, ౬౪, ౬౭ పుటలలో 'అమరపదపారిజాతము' అనుచోట 'అమరకోశవ్యా (ఖ్య) ఖ్యానము' అని చదువుకొనునది.

మునను శ్లేషమూలమునను నాతని సర్వజ్ఞబిరుదము నగ్గడించి యున్నారు ఆశ్లోకముల నిచటఁ బొందుపఱుచుచున్నాఁడను.

శ్లో. విద్యాదైవత తాతతాపక గురో సర్వజ్ఞచూడామణే
స్తోతవ్యోఽసి మనీషిణాం త్వమథ వా మద్వ్యాజవాక్యైరలం
ఇత్థం సింగమహీపతిం గురుజనోఽప్యాభాషతే దో-వాన్
తత్తత్పద్ధతిధర్మమర్మణి పరిచ్ఛేదావి సంపాదికమ్.[14]

ఇందలి 'సర్వజ్ఞచూడామణే' యను పదము సంబోధనప్రథమా విభక్త్యన్తమేగాన బిరుదవాచకమగుటకు సంశయమక్కఱలేదని నా యూహ.

ఇటులనే బొమ్మకంటి అప్పయాచార్యుఁడు తాను రచియించిన అమరపదపారిజాతము తుది నీక్రిందిశ్లోకమును బొందుపఱచియున్నాఁడు.

శ్లో. శైవాత్మకం బుధగురుం నిలయం కలానాం
సర్వజ్ఞమూర్ధమణి మాశ్రితశుద్ధపక్షమ్
శ్రీబొమ్మకంట్యుపపదాంకిత మప్పయార్యం
సర్వేప్సితోషితసురం ద్విజరాజ మాహుః

ఈశ్లోకమందలి విశేషణములన్నియు శ్లేషమహిమచే అప్పయార్యునకును, చంద్రునకును సరిపడుచున్నవి. అప్పయార్యునిపక్షమున "సర్వజ్ఞః మూర్ధమణిః యస్య తం అను వ్యుత్పత్తిచే సర్వజ్ఞబిరుదాంకితుఁడైన సింగభూపతి ప్రామాణికశిరోమణిగాఁగలవాఁడు" అను నర్థము సర్వజ్ఞమూర్ధమణిం అనుపదమునకు సిద్ధించును. కావున వివిధలక్షణ లక్ష్యవేత్తయు, కావ్యాలంకారతత్త్వవేత్తయు, కృతికర్తయునగు తన యేలికకు సహజసిద్ధమైన 'సర్వజ్ఞ' బిరుదము నీయప్పయార్యుఁడును

14. ఈశ్లోకమందలి 'సర్వజ్ఞచూడామణే' అను నీపదము పరిషత్పుస్తకభాండాగారమునందలి వ్రాఁతప్రతియందును, మదరాసు దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమునందలి D 2-9-60 R 3679 సంఖ్యగలవ్రాఁతప్రతియందును స్పష్టముగఁ గన్పట్టుచునే యున్నది.

స్మరియించెననుటలో నీప్రతిపత్తి యుండనక్కఱలేదని నా యూహ. కావున నీకవివర్యులచే నుగ్గడింపఁబడి, ఆనాఁటి పండితవ్యవహారములో నెలకొనియున్న యీసర్వజ్ఞబిరుదమే తఱువాతివారి కందఱకు వచ్చిన ట్లూహించుట సమంజసము; కాని, రసార్ణవసుధాకరకర్తకు సర్వజ్ఞబిరుదము లేదని త్రోసివేయుటమాత్ర మెట్లును బొసఁగదు.

గ్రంథకర్తృత్వ నిర్ణయము.

వెనుక నేఁ దెలిపినరీతిని విశ్వేశ్వరకవి అప్పయార్యుఁడును నీతనిఁ గృతికర్తగాఁ దమగ్రంథములఁ దెలిపియున్నారు. కాని, కొందఱు రసార్ణవసుధాకరమును సింగభూపతిరచియింపలేదేమో? విశ్వేశ్వరకవియే దీనిని రచియించి సింగభూపాలునిపై నారోపించినాఁడేమో? అనునొక సంశయమును బొందుచున్నారు.

వారు, రసార్ణవసుధాకరకర్త సింగభూపాలుఁడు కాదనుటకుఁ దెలుపు హేతువులు—1. గ్రంథకర్త సుధాకరమునఁ దన్నుఁగూర్చి తాఁ జెప్పుకొనుట. 2. 'మస్మైవ కందర్పసంభవే' అని సుధాకరమునను చంద్రికయందును శ్లోకముల నిద్దఱు నుదాహరించుట. 3 సుధాకరమునందలి శ్లోకములే కొన్ని చమత్కారచంద్రికయందును గానవచ్చుట-యును నివి. ఈహేతువులెంతవఱకు స్థిరపడునో పరికించిచూతము.

కవి తన్నుఁగూర్చి తాఁ జెప్పుకొనినపద్యము లన్నియుఁ దానే రచియించెననుటకుఁ బ్రమాణము మృగ్యము. అట్లాతఁడే రచియించెనన్నను, దన్నుఁగూర్చి తాఁ జెప్పుకొనినమాత్రమున గ్రంథకర్తృత్వమునకు భంగము వాటిల్లనేరదు. అట్లేయయినచో భోజవిరచితమయిన సరస్వతీకంఠాభరణమునందును భోజునిఁగూర్చి చెప్పినశ్లోకము గానవచ్చునుగాన నదియు భోజకర్తృకము కాదనవలసివచ్చును.[15] ఎవ్వరేని భోజునిఁగూర్చి

15 జయ జయ జయ శ్రీమన్ భోజ ప్రభాతి విభావరీ
వద వద వద శ్రేయం విద్వన్ ఇదం వ్యవసీయతే
శృణు శృణు శృణు త్వద్య త్వాన్యోఽనురజ్యతి మండలం
నహి నహి నహి క్ష్మామార్తాండః క్షణేన విరచ్యతే.
చూ. సరస్వతీ కంఠాభరణము. 2 వ పరిచ్ఛేదము-189 శ్లో.

చెప్పిన పద్యమందుఁ బ్రవేశించెనందురా యిచ్చటను నట్లే యూహింప నగును.

మఱియు సర్వసమర్థుఁడయిన కవి తన్నుఁగూర్చి తన గ్రంథమునఁ జాఁ జెప్పుకొనుట యాతనికిఁగల గ్రంథగ్రథనపాటవమును దెల్పునుగాని, యంతమాత్రమున గ్రంథకర్తృత్వమునకు భంగమును గల్గింపనేరదు. కాదందురా? రసగంగాధరకర్తయగు జగన్నాథపండితరాయలకు నిట్టి యవస్థయే తటస్థించును. పండితరాయలు తన్నుఁగూర్చి చెప్పుకొనిన శ్లోకము:—

శ్లో. ఆమూలా ద్రత్నసానోర్మలయవలయితా దాచకూలాత్పయోధే
ర్యావన్త స్సన్తి కావ్యప్రణయనపటవ స్తే విశంకం వదన్తు
మృద్వీకామధ్యనిర్యన్మసృణరసఝరీమాధురీభాగ్యభాజాం
వాచా మాచార్యతాయాః పద మనుభవితుం కోఽస్తి ధన్యో మదన్యః.

చూ. రసగంగాధరము, ప్రథమాననము, గర్వోదాహరణము.

ఆంధ్రభాషయందు నుత్తమ ప్రబంధముల రచియించిన కవీశ్వరులు పెక్కురు తముఁగూర్చి తారుప్రౌఢముగఁ జెప్పుకొనియేయున్నారు. కావున నిట్లు చెప్పుకొనుట గ్రంథకర్తృత్వమునకు భంగము సేయఁజాలదు. ఇఁక రసార్ణవసుధాకరమున నొకశ్లోకము-

"యథాకందర్పసంభవే మమైవ
శ్లో. ఉభే తదాసీ ముఖ మోస్తు చిత్తే
కదుష్ణనిశ్వాసచేష్టితేన
ఏకీకరిష్య న్ననురాగశిల్పీ
రాగోష్మణైవ ద్రవతా మనైషీత్."

అను నీరీతిగ నుదాహరింపఁబడినది.[16] నాగరిలిపిముద్రణము నందే యీశ్లోకము గానవచ్చుచున్నది. మైసూరునందు ముద్రితమయిన

16. చూ. రసార్ణవ సుధాకరము. అనన్తశయన గ్రంథావళి 20.
కువలయ విలాసము. 112 శ్లో. (నాగరిలిపి ముద్రితము)

తెలుఁగులిపి రసార్ణవసుధాకరమున నీతావున నీశ్లోక ముదాహరింపఁబడ లేదు. ఈశ్లోకము లేకుండుటయేగాదు. ఈ శ్లోకమునకుఁ బూర్వమందున్న మూఁడు శ్లోకములందు నిందును వేర్వేఱుగాఁ గన్పట్టుచున్నవి. రెండుప్రతు లందును నిట్టిమార్పులు పెక్కులుఁ గానవచ్చుచునే యున్నవి.

చమత్కారచంద్రిక-చతుర్థవిలాసమునందు-

శ్లో. "ముఖప్రదానైరవిలంబపూర్వైః కంఠగ్రహైఃశ్లిష్టవిపీడితాంగైః
కరప్రచారైశ్శిథిలోరురోధైః లబ్ధైః ప్రియాయా ముముదే ముకుందః

ఇతి కందర్పసంభవే"

అను నీరీతిగ నీశ్లోకము రెండు తావులందును,

"తథాచ మమైవం
చిత్తేపలక్ష్మీ ర్నిటలేనభాగైః ప్రస్వేదవారాతప మాతనోతి
జగోప దేవోఽపి ఽరోమహర్షం జవాబ్ధివాతాహతికై తవేన
ఇతికందర్పసంభవే''

అను నీరీతిగ నీ శ్లోకమొకతావునందును కందర్పసంభవమునుండి యుదాహరింపఁబడినవి. కాని "తథాచ మమైవ, ఇతికందర్పసంభవే''అని-శ్లోకము చమత్కారచంద్రికయం దుదాహరింపఁబడియుండలేదు. చెన్న రాసు దొరతనమువారి ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమునందున్న వ్రాఁతప్రతియందుఁగాని, పరిషత్పుస్తకభాండాగారమునందలి వ్రాఁత ప్రతియందుఁగాని 'మమైవ' అని కానరాదు. "తథాచమమైవం" అనియే రెండిటను గలదు. మఱియు నీ "చిత్తేపలక్ష్మీ" రిత్యాదిశ్లోకము రసార్ణవ సుధాకరమునను దాహరింపఁబడినది.[17] కానియిట,'మమైవకందర్పసంభవే' అనిగాని, 'ఇతికందర్పసంభవే' అనిగాని పేర్కొనినట్లుగానరాదు. విశ్వే శ్వరకవి కందర్పసంభవమును దానే రచియించెనని చెప్పుకొనఁదలఁచి

17. చూ. రసార్ణవసుధాకరము. ద్వితీయవిలాసము పుట ౮౮ తెలుఁగులిపి ముద్రణము
" " పుట 125 నాగరిలిపి ముద్రణము.

సింగభూపాలుఁడు రసార్ణవసుధాకరమునేగాక సంగీతసుధాకరమునుగూడ రచియించెనని వెనుకఁ దెలిపియుంటిని. సంగీతసుధాకరమును విశ్వేశ్వరకవివిరచితమై సింగభూపాలునిపేర వెలసెనందుమా? మఱియు నీ రెండు గ్రంథముల (రసార్ణవసుధాకరచంద్రికలను) నొకకవియే రచియించినచో సుధాకరమున భోజునిమతమును ఖండించినయాతఁడు చంద్రికలో భోజునిమతము ననుసరించునా? [19] రెండిటి నొక్కరే రచియించెనను

దాహరించిన శ్లోకములు రసార్ణవసుధాకరమున 48, 49, 145 పుటలలోఁ గానవచ్చుచున్నవి. చూ. రఘువంశము-6 వ సర్గ మల్లినాథవ్యాఖ్య (నాగరిలిపి ముద్రణము)

మఱియు "తదుక్తం భూపాలేన" అని యుదాహరించిన శ్లోకము సింగభూపాలీయమునఁ గానవచ్చుచున్నది.

ముక్తాఫలేషు ఛాయాయా స్తరళత్వ మివాంతరా
ప్రతిభాతి యదంగేషు తల్లావణ్య మిహోచ్యతే"

ఈశ్లోకమునుదహరించుచు మల్లినాథుఁడు వ్యాఖ్యలయం దుదాహరించినాఁడు. ఇత్యాది రసా-సుధ ప్రథమవిలాసము 41 వ పుట 181 వ శ్లోకముగఁ గానవచ్చుచున్నది.

* కుమారసంభవము సప్తమసర్గ 91 వ శ్లోకవ్యాఖ్యానమునందలి "కైశిక్యారభటీచైవ" ఇత్యాది శ్లోకములు ప్రథమ విలాసము 87 వ పుటలోఁ గానవచ్చుచున్నవి.

చూ. (నాగరిలిపి ముద్రణము) పుట: 87.

19. "భోజే నోక్తాః స్థాయినోఽష్టౌ గర్వః స్నేహో ధృతిర్మతిః
స్థాస్నుత్వే నోద్ధతప్రాయః శాంతోదాత్తరసేష్వపి
తత్ర స్నేహో రతే ర్భేదః స్త్రీపుంసేచ్ఛాత్మకత్వతః"

ఇత్యాది శ్లోకవ్యాఖ్యానావసరమున భోజుని మతము ననువదించి, విపులముగఁ జర్చించి ఖండించియున్నాఁడు.

చూ. రసార్ణవసుధాకరము-అనన్తశయన గ్రంథావళి ౫౦. పుట 168-175.

చమత్కారచంద్రికయందు సరస్వతీకంఠాభరణమునందును జాలవఱకు సమానములైన శబ్దములుగల శ్లోకములను బరికింపుఁడు.

శ్లో. అలమర్థమలంకర్తుం యద్వ్యుత్పత్త్యాది వర్త్మనా
జ్ఞేయా జాత్యాదయః ప్రాజ్ఞైస్తేఽర్థాలంకార సంజ్ఞయా
జాతిస్స్వభావవాహేతు రహేతుస్సూక్ష్మ ముత్తరం
విరోధ స్సంభవోఽన్యోన్యం పరివృత్తి ర్నిదర్శనా

భేదస్సమాహితం భ్రాన్తిర్వితర్కో మీలితంస్మృతిః
భావః ప్రత్యక్షపూర్వాణి ప్రమాణానిచ జైమినేః
నానావస్థాసు జాయన్తే యాని రూపాణి వస్తునః
స్వేభ్యస్స్వేభ్యో నిసర్గేభ్యస్తాని జాతిం ప్రచక్షతే.

చూ. సరస్వతీకంఠాభరణము ౩వ పరిచ్ఛేదము. నిర్ణయసాగరముద్రణము-పుట 311-312.

శ్లో. అలమర్థానలంకర్తుం యేతదాశ్రయశోభినం
యేతు జాత్యాదయః ప్రోక్తాస్తేఽర్థాలంకార సంజ్ఞయా
జాతిర్విభావనా హేతు రహేతుస్సూక్ష్మ ముత్తరం
విరోధస్సంభవోఽన్యోన్యం పరివృత్తిర్నిదర్శనం.
భేదస్సమాహితంభ్రాంతిః వితర్కోమీలితం స్మృతిః
భావోఽను మానార్థాపత్తి రితి తే వింశతిః స్మృతాః

చూ. చమత్కారచంద్రిక. సప్తమవిలాసము ప్రారంభము.

శ్లో. శబ్దేభ్యో యః పదార్థేభ్య ఉపమాదిః ప్రతీయతే
విశిష్టార్థైకవిషయాంతా ఉభయాలంక్రియా మతాః
ఉపమా రూపకం సామ్యం సంశయోక్తి రపహ్నుతిః
సమాధ్యుక్తి స్సమాసోక్తి రుత్ప్రేక్షా ప్రస్తుతస్తుతిః
సతుల్యయోగితోల్లేఖః ససహోక్తిస్సముచ్చయః
సాక్షేపోఽర్థాంతరన్యాసః సవిశేషా పరిష్కృతిః
దీపకక్రమపర్యాయాతిశయశ్లేష భావికాః
సంసృష్టి రితి నిర్దిష్టా స్తాశ్చతుర్వింశతిర్బుధైః

చూ. సరస్వతీకంఠాభరణము 4వ పరిచ్ఛేదము. నిర్ణయసాగర ముద్రణము-పుట 398-399

శ్లో. శబ్దేభ్యో య ఇవాదిభ్య ఉపమాదిః ప్రతీయతే
విశిష్టార్థైకవిషయాంతా ఉభయాలంకృతయోమతాః
ఉపమారూపకం సామ్యం సంశయోక్తి రపహ్నుతిః
సమాధ్యుక్తి స్సమాసోక్తి రుత్ప్రేక్షా ప్రస్తుతస్తుతిః
సతుల్యయోగితో పేతః (శ్లేషః?) సమాసోక్తిస్స ముచ్చయః
ఆక్షేపార్థాంతరన్యాసౌ సవిశేషాపరిష్కృతిః
దీపనక్రమపర్యాయాతిశయశ్లేష భావనాః
సంసృష్టిరితి నిర్దిష్టా స్తా శ్చతుర్వింశతి ర్బుధైః

చూ. చమత్కారచంద్రిక-అష్టమవిలాసము ఆరంభము.

టకు సర్వథావిరోధియయిన విషయమొక్కటి గమనింపుఁడు. ఒకకవియే రెండు గ్రంథములను రచియించినపుడు, ఒకయంశమునందే మతభేదమును దెల్పుట సంభవించునా? చూడుఁడు:—సుధాకరకర్తమతమున రీతులు మూఁడు. చంద్రికాకర్తమతమున రీతులు నాలుగు. రెండిటను నామములందుసైతము భేదమే గానవచ్చుచున్నది.[20]

రసార్ణవసుధాకరమునందలి శ్లోకములను చంద్రికలో నుదాహరించుట విశ్వేశ్వరకవికి సింగభూపాలునియెడలఁ గలిగిన ప్రామాణికత్వమును హెచ్చించి, ఆ ప్రభువర్యునకుండెడి పాండిత్యవైభవమును వ్యక్తముచేయునుగాని, యది గ్రంథకర్తృత్వమును సంశయగ్రస్తమునుగ నొనరింపఁజాలదు.

కావునఁ బైయంశముల ననుసరించి, రసార్ణవసుధాకరమును రచియించిన కవివరేణ్యుఁడు సింగభూపాలుఁడే; చమత్కారచంద్రికను రచియించిన కవిచంద్రుఁడు విశ్వేశ్వరుఁడే; యనుట నిర్వివాదమని నా యూహ.

ఏనాఁటికయిన సరససాహిత్యచాతురీధురీణుఁడగు నీ విశ్వేశ్వరకవి రచియించిన 'చమత్కారచంద్రిక' అను నీయలంకారగ్రంథము విద్యాభిమానముగల ధనికుల యాదరమునకుఁ బాత్రమై ముద్రణభాగ్యము నందఁగల్గినచో ఆంధ్రమండలాధీశ్వరుఁడగు సింగభూపాలుని యశఃప్రశస్తులు లోకమం దెల్లెడలను జిరస్థాయులై విలసిల్లఁగలవని సవినయముగ నివేదించుచున్నాఁడను.

---

20. రీతిస్స్యాత్పదవిన్యాసభఙ్గీ సా త్రిధామతా
కోమలా కఠినా మిశ్రాచేతి స్యాత్ - ఇత్యాది
రసా-సుధా-ప్రథమవిలాసము పుట 64 నాగరిలిపి ముద్రణము.

రీతిః పదానాం ఘటనా ప్రోక్తా రీతివిశారదైః
రీఙ్ గతావిత్యతో ధాతో రియం రీతి రితీర్యతే
అసమాసా సమాసేన మధ్యమేన సమన్వితా
అతిదీర్ఘసమాసా చ మిశ్రాచేతి చతుర్విధా.
చమత్కారచంద్రిక-చతుర్థవిలాసము.

శ్రీనాథుని కవిత్వతత్త్వము-ఆదికావ్యోక్తులు.

కుందూరి ఈశ్వరదత్తు బి. ఎ.

శ్రీనాథుని కవిత ప్రౌఢవయఃపరిపాకమునఁ బొల్పెసలారెడు వారవనిత. వలచి వలపించుకొనుచు విలాసవిభ్రమముల వెలార్చు వెల్లాటకత్తె. అట్టి భాషాకావ్యమోహనము మరగిన రసికశిఖావతంసుఁ డెప్పుడును దాని సాంగత్యము ననుభవించువేళ నది ధరించిన రత్నతాటంకములు, హేమకంకణములు, ముత్యాలసరులు మొదలగు కైసేతల నెచ్చటనుండి సంపాదించుకొనెనో యోజింపఁడుగదా. కేళీవిహారానంతరము బుసుపోకకుఁ జిత్తమునట్టి ప్రసంగములపైఁ బ్రసరింపఁజేయువచ్చును. ఆపరిశీలనముదు బరిహాసమునిమిత్తమే! శ్రీనాథుని కావ్యపఠనమట్టిదే! ఆ కావ్యపాఠవేళ నా కావ్య మాంధ్రీకరణమా?; దానిలో నన్యకవుల యనుకరణమా?; యను పరిశోధనమును గావించుటకు లేశమైనను నవకాశము గలుగదు. కవిసార్వభౌముఁడు గడుసరి. తన పూర్వులగు సంస్కృతాంధ్రకవీశ్వరుల వాక్యరత్నముల నెన్నిటినో సంగ్రహించి తన కావ్యకన్య కలంకారములుగ గావించినాఁడు. బహుగ్రంథపఠనమువల్ల నట్టి యాదికావ్యోక్తులు వచ్చిపడుట యాశ్చర్యముగాదు. వినోదముకొఱకుఁ గొన్ని యుదాహరణము లాంధ్రకావ్యములనుండి యొసఁగెదను.

నన్నయ-శ్రీనాథుఁడు.

కాశీఖండ కావ్యపీఠికలో నన్నయభట్టును శ్రీనాథుఁ డీ దిగువ విధమునఁ బ్రశంసించెను.

"భాషింతు నన్నయభట్టుమార్గంబున
నుభయవాక్ప్రౌఢి నొక్కొక్కమాటు"

నన్నయ లెంకువంతులు సంస్కృతపదము లొకవంతు తెనుఁగు పదములు కలిపి కవిత్వమును జెప్పెను. శ్రీనాథుఁడు నట్లే, ఆవిధమునఁ

గవిత్వమును జెప్పుటయేగాక, యాతని పోకడల నెన్నో యనుసరించెను. కారణము స్పష్టము. నన్నయభట్టు, శ్రీనాథభట్టసుకవి గోదావరీతీరమున రాజమహేంద్రవరనగరమునందుఁ గవిత్వమును జెప్పుట తటస్థించెను. ఒకఁడు రాజరాజప్రాజ్యసామ్రాజ్యసౌఖ్యము ననుభవించెను. మఱియొకఁడు వీరభద్రారెడ్డి విభవ మనుభవించెను. రాజరాజ వీరభద్రారెడ్లు వేంగీవిషయాధీశ్వరులు. భీమేశ్వరకృపాలబ్ధరాజ్యధౌరేయులు. రాజమహేంద్రవర మే రాజధాని. ఏమీ యీ సామ్యము? శ్రీనాథుఁడును నన్నయభట్టును విషయానంతరవాసులయిన, నావేఁగీవిషయపాలురకడ నాస్థానకవులైరి. నన్నయభారతమును రాజరాజున కంకితమిచ్చెను. శ్రీనాథుఁడు కాశీఖండమును వీరభద్రారెడ్డి కంకితమిచ్చెను. కాశీఖండములో నన్నయ కవితానుకరణములఁ గొన్నిటిని జూపెదను.

నన్నయ.

ఉ. పాయక పాకశాసనికి భారతఘోరరణంబునందు నా
రాయణునట్లు దానును ధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁడుం దన కిష్టుఁడున్ సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్.

శ్రీనాథుఁడు.

ఉ. పాయక నిర్నిరోధనిరపాయసమగ్రకృపాగుణైకపా
రాయణతావిలాసము తిరంబుగ నంబుజనాభు వీరనా
రాయణు దానవైభవధురంధరు సంగరసవ్యసాచి ధీ
ధ్యాయురుపేతుఁ జేయుత నృపాగ్రణి నల్లయ వీరభద్రునిన్.

నన్నయ.

ఉ. రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజతే
జోజయశాలి శౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ డపరాజిత భూరిభుజాకృపాణధా
రాజలశాంతశాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్.

శ్రీనాథుఁడు.

ఉ. రాజశశాంకశేఖరుఁడు రాజకిరీటవతంస మప్పురి
ద్రాజమనోభయంకరుఁడు రాజులదేవర రాజరాజ శ్రీ
రాజమహేంద్ర భూభువనరాజ్య రమారమణీమనోహరుం
డాజిఁ గిరీటికీర్తినిధి యల్లయ వీరనరేంద్రుఁ డున్నతిన్.

నన్నయ.

కం. శ్రీ వనితావల్లభ వేం
గీవిషయాధీశ కావ్యగీతప్రియ నా
నావనినాథకిరీటత
టీవిలసద్రత్నసంఘటితపదకమలా!

శ్రీనాథుఁడు.

కం. వేంగీవిషయాధీశ్వర!
సంగరగంగాతనూజ! సాహిత్యకళా
సంగీతలక్ష్యలక్షణ
భంగీసర్వజ్ఞ! విమలపాండిత్యనిధీ!

నన్నయ.

ఉ. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునన్ మహీపి. వి
ద్యాశ్రమతత్త్వవిత్త్వమున దానగుణాభిరతిన్ సమస్త వ
ర్ణాశ్రమధర్మరక్షణమహామహిమన్ మహినొప్పు సర్వలో
కాశ్రయుఁ డాదిరాజనిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్.

శ్రీనాథుఁడు.

కం. ఆశ్రితకటాక్షేక్షణ
విశ్రాణన! విభవవిజితవిద్యాధర! వ
ర్ణాశ్రమరక్షాతత్పర!
యాశ్రితమందార! రెడ్డి యల్లయవీరా!

నన్నయ.

కం. శ్రీ రాజరాజ, వీర
శ్రీరమణీరమ్య, గంధసింధురహయశి
క్షాసాధదక్ష, దక్షు
ఖారిదయాలబ్ధసుస్థిరైశ్వర్యప్రదా !

కం. హేమాద్రిధీర ! దాక్షా
రామ శ్రీ భీమశంకరకృపాలక్ష్మీ
సామగ్రీపరివర్ధిత
భూమిరాసామ్రాజ్యవిభవ ! పుణ్యశ్లోకా !

అన్నై ఆంధ్రభారత పారక్షలాసము లందలి యీక్రింది కందపద్యముల పోలికను గనుఁడు.

నన్నయ.

కం. శ్రీరమ్యధర్మనిత్య
ప్రారంభవిభాసి, రాజపరమేశ్వర, ఘో
రారి మదకుంభికుంభవి
దారణదారుణకృపాణ దక్షిణహస్తా !

మ. భా. అర. ప. ద్వి. ఆ. ప-1

శ్రీనాథుఁడు.

క. వైరి మదకుంభికుంభవి
దారణదారుణకృపాణధారలు పరిభూ
కారములు కందమూలో
ద్ధారములకుఁ జాలుపడెఁ గదా నీ కరముల్

హర. వి. స. ఆ. ప. 18

శ్రీనాథునకు జక్కన, అనంతామాత్యుల కవిత్వము లాక్రాక్ర పట్టున నొరవడిగానుండె నట్లు తోఁచెడిని. కొన్ని యుదాహరణము లిత్తును.

జక్కన.

"దానంబునకు నిదానంబును, ధర్మంబునకు మర్మంబును, విభవంబునకుఁ బ్రభవంబును, విక్రమంబునకు ననుక్రమంబును, సౌఖ్యంబునకు ముఖ్యంబునై, యొప్పు నప్పురంబునకు నధీశ్వరుండు."

విక్ర. చ. ప్రథ. ఆ. 101

శ్రీనాథుఁడు.

"విభవంబునకుఁ బ్రభవంబును, విలాసంబునకు నివాసంబును, నపవర్గంబునకు సర్గంబును, ధర్మంబునకు మర్మంబును, దానంబునకు నిదానంబును, నానందమునకు మూలకందమును, విద్యకు నివద్యయు, విశ్రామంబునకు ధామంబును నై నప్పట్టంబున కధీశ్వరుండు... ... ..."

భీమఖండము, ఆ. ప్రథ. ప. ౧౧౦

జక్కన.

కం. కుకురు కురు చేర కేరళ
శక మరు కర్ణాట లాట సౌరాష్ట్రమహీ
పకుమంత్రిజనమనీషా
నికషోపలనయకలాప, నిగమాలాపా !

విక్ర. చ. షష్ఠ. ఆ. ప. 146

శ్రీనాథుఁడు.

కం. కుకుర కురు చోళ కేరళ
శక మరు కర్ణాట లాట సౌవీర నృప
ప్రకరసభాభరణ మహా
సుకవిజనాసీకవినుత శుభచరితునకున్.

శృంగారనైషధము ఆ ౧ ప. 41

జక్కన.

"మాగురంగూర్చిన ముండదై వముఃనకున్ మ్రొక్కంచమ జేజేయునున్"

విక్ర చ అష్ట. ఆ ప. 80

"తనకీర్తి నర్తకి దశదిశామండలీరంగమధ్యమున నర్తనము సేయ"

విక్ర. ప్ర. ఆ. ప. 102

శ్రీనాథుఁడు.

"ముగురంగూర్చిన ముండదైవమునకున్ మోమోట లేదో సుమీ"

భీమఖండము. తృ ఆ ప. 6

"తనకీర్తి నర్తకి ఘనతరబ్రహ్మాండభవనభూముల గొండ్లిఁ బెడఁగవిల్ల"

శృం. నై. ఆ. ౧ ప. 9

విక్రమార్కచరిత్ర, శివరాత్రిమాహాత్మ్యములలోని యీక్రింది విప్రకుమారవర్ణనముల సారూప్యమును జనువరులు డిలకింతురుగాక.

సీ. వెన్నెలఁ జరియిడ్డ వెండిపోఁగెలభోలు
యజ్ఞోపవీతంబు లఱుత నమరఁ
గన్నె చెంగల్వపూవన్నె మించిన నీరు
కావిదోవతికట్టు కటిఁ దలిర్ప
వెలిదమ్మి పేరిమిఁ దిలదేఁటి గతి గంగ
మట్టిపై వేలిమిబొట్టు దనర
నీలకందుకముపైఁ గీలించు ముత్యాల
విధమున సిగఁ గమ్మవిరులు మెఱయ
గీ. లలితనవయౌవనారంభకలితమైన
మేని మెఱుఁగులు మెఱుఁగులమెఱుఁగుఁ దెగడఁ
జంద్రధరుకృప బ్రహ్మవర్చసము గన్న
మాణవకు నొప్పు విప్రకుమారుఁ గాంచె. విక్ర. చ. స.ఆ.ప 143

శ్రీనాథుఁడు.

సీ. సరిగొన్న వెలిపట్టు జన్నిదంబులతోడ
రత్నాలతారహారము ధరించి
వలిపసిర్కావిదోవతిపైఁ బదార్వన్నె
కళదైన పసిఁడిమేఖల ఘటించి

గంగమట్టియమీఁదఁ గస్తూరిరసమునఁ
బుండ్రకమ్ము లలాటమున సమర్చి
కమలకర్ణికకుండలముల పార్శ్వములందు
లలితంబులగు నొంటు లలవరించి
గీ. యాత్మవంశపరంపరాయాతమైన
వైదికాచారమార్గంబు వక్కణించి
యారజము రాచఱికమును నలవరించి
నగరివీథులఁ జరియించుఁ బ్రెగడసుతుఁడు.

శివ. మా. ద్వి. ఆ. ప. 90

భోజరాజీయములోని యీక్రింది సూర్యోదయవర్ణనము శ్రీనాథుని భీమఖండములోని సూర్యోదయవర్ణనమున కామ్రేడితము. అట్లె మఱికొన్ని యుదాహరణములు.

అనంతామాత్యుఁడు.

సీ. ప్రాగ్దిశాసతి పాణిపల్లవమునుండి
తొఁచు మాణిక్యకందుక మనంగ
కైసేయువేళ నాఖండలాంగనమ్రోల
రాజిల్లు రత్నదర్పణ మనంగ
నిర్జరనాగంబు నిటలస్థలంబునఁ
దీర్చిన సిందూరతిలక మనఁగ
చక్రవాకములకు శాంతిగా వేలిచి
ప్రజ్వలించిన వహ్నిపటల మనఁగ
తే. నుదయరాగసంపద బింబ మొప్ప వింగుల
నిఖిలదిక్కులఁ దనతేజ మతిశయిల్ల
నెల్లవిప్రులు నర్ఘ్యంబులెత్తి మ్రొక్క
భానుఁ డుదయించెఁ ద్రైలోక్యబంధుఁడగుచు.

భోజరాజీయము. ద్వి. ఆ. ప. 117.

శ్రీనాథుఁడు.

సీ. ప్రథమసంధ్యాంగనాఫాలభాగంబునఁ
    జెలువారు సిందూరతిలక మనఁగఁ
గైసేసి పురుహూతుగారాపు టిల్లాలు
    పట్టిన రత్న దర్పణ మనంగ
నుదయాచలేంద్రంబు తుదఁ బల్లవించిన
    మంజుకంకేళినికుంజ మనఁగ
శతమన్యుశుద్ధాంతసౌధకూటము మీఁదఁ
    గనుపట్టు కాంచనకలశ మనఁగఁ
తే. గాలమనియెడు సిద్ధుండు గమిచి క్రింగి
కుతుకమొప్పఁగ నుమిసిన ఘుటిక యనఁగ
గగనమందిర దీపికా కళిక యనఁగ
భానుఁ డుదయించె దేదీప్యమానుఁడగుచు

భీమఖండము. ద్వి. ఆ. ప 49.

"భానుఁడుదయించె దేదీప్యమానుఁడగుచు."

విక్ర. చ. షష్ఠ. ఆ. ప 74

అనంతామాత్యుఁడు.

తే. ఎంతచెప్పిన నావగింజంత భూతి
పూయువాన్కి గుమ్మడికాయయంత
వెఱ్ఱిగలదను నార్యోక్తి వినమె తొల్లి
యితనియవివేకమది వేత యెన్న నేల! భోజరాజీయము. పుట 210.

శ్రీనాథుఁడు.

తే. ఆవగింజంత భూతిమైనలఁదికొనిన
వెలఁది గుమ్మడికాయంత వెఱ్ఱిపుట్టుఁ
గటకటా! యొల్లు తనబుద్ధి కాటఁగలియ
నిసువుఁ జంపఁగఁదలఁచెనో నీమగండు. హరవిలాసము. ద్వి.ఆ.ప.99.

పై విధముననే రామాయణభాగవతగ్రంథములలోని పద్యగతులు శ్రీనాథుని కావ్యములందును గనఁబడుచున్నవి. కొన్నిటిని వివరించెదను.

ప్రహ్లాదచరిత్రములోని యీ క్రిందిపద్యము భీమఖండములోని పద్యమునకుఁ బ్రతిబింబము. ఒకటి విష్ణుస్తుతి. రెండవది యీశ్వరస్తుతి. పోతనశ్రీనాథులు సమకాలికులను చరిత్రవిషయమునకిట్టి యనుకరణము సాయపడవచ్చును. శబ్దాలంకారభూయిష్ఠమగు పోతనకవిత్వము శ్రీనాథుఁ డనుకరింపక, రూఢివైచిత్రికై యిట్టియనుకరణమును గావించి యుండును. శ్రీనాథుఁడు పోతనగ్రంథమును జూచియుండునని నా యభిప్రాయము.

పోతన.

సీ. కమలాక్షు నర్చించు కరములు కరములు
శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ
సురరక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు
శేషశాయికి మ్రొక్కు శిరము శిరము
విష్ణు నాకర్ణించు వీనులు వీనులు
మధువైరిఁ దవిలిన మనము మనము
భగవంతు వలఁగొను పదములు పదములు
పురుషోత్తముని మీఁది బుద్ధి బుద్ధి
తే. దేవదేవునిఁ జింతించు దినము దినము
చక్రహస్తుని ప్రకటించు చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి గురుఁడు గురుఁడు
తండ్రి! హరిఁ జేరు మనియెడి తండ్రి తండ్రి.

శ్రీనాథుఁడు.

సీ. శ్రీభీమనాయక శివనామధేయంబుఁ
జింతింపనేర్చిన జిహ్వ జిహ్వ

దక్షవాటీపురాధ్యక్ష మోహనమూర్తిఁ
జూడంగ నేర్చిన చూపుచూపు
దక్షిణాంబుధితటస్థాయి పావనకీర్తి
చే నింపనేర్చిన చెవులు చెవులు
తారక బ్రహ్మవిద్యాదాత యాదల
విరులు పూన్పఁగ నేర్చు కరము కరము
తే. ధవళకరశేఖరునకుఁ బ్రదక్షిణంబు
సర్థిఁ దిరుగంగ నేర్చిన యడుగు లడుగు
లంబికానాయకధ్యాన హర్ష జలధి
మధ్యమునఁ దేలియాడెడు మనసు మనసు.

భీమఖండము. తృ. ఆ. వ. 198.

పైని నుదాహరించిన యీశ్వరస్తుతిమాతృక సంస్కృత భీమేశ్వరపురాణములో లేదు. శ్రీనాథకల్పితము. పోతనపద్యమున కనుకృతికి మఱియొక చిన్న యుదాహరణము.

"తనరారునవరత్న తాటంకరోచులు
చెక్కుటద్దములతోఁ జెలిమి చేయ.

భాగవతము. చ. ప. 58.

"తరళ హాటకరత్న తాటంకదీప్తులు
చెక్కుటద్దములై జీరువాఱ" హరవిలాసము. పం. ఆ. ప. 29.

విక్రమార్కచరిత్రము, భాస్కరరామాయణములలోని యీ క్రింది యాశ్వాసాంతపద్యములకును, శృంగారనైషధములోని యాశ్వాసాంతపద్యములకును గల పోలికను గమనింపుఁడు.

శా. లాటీచందనచర్చ చోళమహిళాలావణ్యసామగ్రి క
ర్ణాటీకీర్తికళాసరస్వతి కళింగాంతఃపురీమల్లికా
వాటీమంజరి గౌడవామనయనావక్షోజహారావళిరై
పాటింపందగు నీదుకీర్తి రథినీపాలాగ్రణీ సాహిణీ!

భాస్కరరామాయణము.

శా. నారీచిత్తసరోమరాళనవనానాగంధసౌగంధ్య వి
స్తారోదారభుజాంతరాళ ప్రతిభాసర్వజ్ఞ సోమాబ్జవి
స్మేరాకార శరన్నిశాకరకరాశ్లేషప్రియంభావుక
స్ఫారత్క్షీరపయోధిలంఘనకళా జంఘాలకీర్తీశ్వరా.

విక్రమార్కచరిత్రము. 4-229.

శా. నారీచిత్త సరోమరాళ నయచాణక్య విరించాన్వయ
క్షీరాంభోధి సుధామయూఖ కవితాసిద్ధాంతసర్వజ్ఞ జం
భారాతిద్విపహస్తకాండనిభ బాహాఖడ్గధారాపయో
ధారాళాంతవిరోధిభూధవమహాదగ్రప్రతాపానలా.

శృంగారనైషధము. 6-144.

శా. లాటీచిత్త సరోమరాళ కుకురీలావణ్యలోలాత్మ క
ర్ణాటీనృత్యకళావిలోకన సమారంభప్రియంభావుకా
భోటీనేత్ర చకోరచంద్ర మగధీపుష్పాస్త్ర చోళీకుచా
ఘాటస్థాపితమన్మథాంక కుహళీగాఢాంకపాళిప్రియా!

శృం. నై. 4-141.

నాచనసోముఁడు-శ్రీనాథుఁడు.

సర్వజ్ఞుని కవిత్వము కవిసార్వభౌమునికవిత్వ మొక్కకట్టున మేలుబంతి. సోముని కవనమునకుఁ గవిత్రయమువారి కవిత్వమైనను సాటి రాదు. సీసపద్యరచనములో సోముఁడసమానుఁడు. ఉపచారక్రియల మేళవించి సహృదయ హృదయరంజకముగా సీసపద్యపాదముల సాఁచుటలో నతనికతఁడెసాటి. శ్రీనాథుఁడు సర్వజ్ఞుని కవిత్వపటుత్వసంపద నలవరించుకొని యాతనివలెనె చారుత్వ ముట్టిపడునట్లు వివిధపోకడలతో సీసపద్యముల నెన్నో యల్లినాఁడు. సోమునితో సరివచ్చునని యనిపించు కొనుటయెగాక, యాతని మించినాఁడేమోయనిపించినాఁడు. సామ్య

మఱికొఅకు వారిద్దఱునుపయోగించిన క్రియలపట్టిక నిచ్చుచున్నాఁడను. క్రియావిచ్ఛిత్తికి వీరిద్దఱును బెట్టినది పేరు.

సంతరింప	ఉత్తరహరివంశము.	ప్రథ. ఆ. ప.	119
సవదరింప	,,	...	—
పరిఢవింప	,,	...	—
ఉపచరింప	,,	...	—
పేరణముసూప	,,	చతు. ఆ. ప.	216
కోలాటమాడ	,,	...	—
గొండిలి పరిఢవింప	,,	...	—
ప్రేంఖణమొనర్ప	,,	...	—
చేరఁబిలువ	,,	...	223
నేర్పుదెగడ	,,	...	—
మాటలాడ	,,	...	—
వరుసఁజూడ	,,	...	—
వలుదపాలయొయ్య	,,	...	300
నీటఁగలసె	,,	...	—
వెల్లిఁబోయె	,,	...	—
ఏటుగొనియె	,,	...	—
సౌందర్యమొసఁగు	,,	...	316
సరసమాడు	,,	...	—
వన్నెమిగులు	,,	...	—
విజ్జరాల్చి	,,	పంచ. ఆ. ప.	50
గాలిదిచూచి	,,	...	—
అలుకఁదీర్చి	,,	...	—
బుజ్జగించి	,,	...	—
బాదింప	,,	షష్ఠ. ఆ. ప.	60

వక్కళింప	"	...	—
పూజసేయ	"	...	—
పంతమడుగ	"	...	—
చవులు జూపి	"	...	118
చీకాకుపఱచి	"	...	—
తపులఁ జేసి	"	...	—
సవదరింప	ఉత్తరహరివంశము.	షష్ఠ. ఆ. ప.	252
మక్కళింప	"	...	—
చెలిమిసేయ	"	...	—
బాదరింప	"	...	—
సాముసేయ	"	...	313
సొబగుమీఱ	"	...	—
వియ్యమంద	"	...	—
గేలిసేయ	"	...	—

జక్కన క్రియాప్రయోగములు.

జక్కనకవి సోమునివలెనే సీసపద్యముల మనోహరముగా నల్లి, ఉపచారక్రియలను పెక్కిటిని గూర్చినాఁడు. సీసపద్యరచనలో సోముని తర్వాత జక్కనకవియే మేటి కెక్కినవాఁడు. శ్రీనాథుఁడును సోమన జక్కనల పద్ధతినే యనుసరించి, గజరాజగమనము ననుసరించు సీసపద్యములఁ జెప్పినాఁడు. జక్కన వాడిన క్రియలఁ గొన్నిటిని వివరించుచున్నాఁడను.

మేళవింప	విక్రమార్కచరిత్రము.	ప్రథ. ఆ. ప	166
విస్తరిల్ల	"	...	—
జూడుకొనఁగ	"	...	—
నాటుకొనఁగ	"	...	—
సవదరించి	"	ద్వితీ.	27
అలవరించి	"	...	—

గారవించి ...	,,	...	—
కీలుకొల్పి ...	,,	...	—
అతిశయిల్ల ...	,,	...	52
పల్లవింప ...	,,	...	—
అంగీకరించి ...	,,	ద్వితీ. ఆ. ప.	91
అభినయించి ...	,,	...	—
మేళవించి ...	,,	...	—
సంగ్రహించి ...	,,	...	—
ఓలలాడ ...	,,	తృతీ. ఆ. ప.	105
సొంపుమిగుల ...	,,	...	—
కేలిసలుప ...	,,	...	—
పరిఢవింప ...	,,	చతు. ఆ. ప.	138
చెంగలింప ...	,,	...	—
మచ్చరింప ...	,,	...	—
గారవింప ...	,,	...	—
కౌఁగిలింప ...	,,	...	182
కీలుకొనఁగ ...	,,	...	—
కాలుద్రవ్వ ...	,,	...	—
మెఱుఁగుపెట్ట ...	,,	...	219
చెలువుకొనఁగ ...	,,	...	—
నిగ్గుఁజెనక ...	,,	...	—
గారవింప ...	,,	...	—
అతిశయిల్ల ...	,,	...	—
నటింప ...	,,	సప్త. ఆ. ప.	14
చౌకళింప ...	,,	...	—
చెన్నుమీఱ ...	,,	...	—

బుజ్జగింప	,,	...	33
కుస్తరింప	,,	...	—
పరిచరింప	,,	...	—
గమ్మరింప	,,	...	—
కోమరుమిగుల	,,	...	36
చెలిమిసేయు	,,	...	—
తడఁబడంగ	విక్రమార్కచరిత్రము.	సప్త ఆ. ప.	116
మోహరింప	,,	...	—
ప్రోదిసేయు	,,	...	—
మేలనూడ	,,	...	—
చెంగలింప	,,	...	172
తుఱఁగలింప	,,	...	—
మాఱుమలయు	,,	...	—
నటింప	,,	అష్ట. ఆ. ప.	111

శ్రీనాథుని గ్రంథములనుండి యుదాహరణములు.

మచ్చరించి	భీమఖండము.	ప్రథ. ఆ. ప.	92
పరిభవించి	,,	...	—
సప్రతించి	,,	...	—
వక్కలించి	,,	...	—
గుద్దలించి	,,	...	—
పుక్కిలించి	,,	...	98
వాయఁదట్టి	,,	...	—
అంగీకరించి	,,	...	—
అవకళింప	,,	...	105
పొరలియాడ	,,	...	—
మురువుసూప	,,	...	—

పుక్కిలించియుమియు	,,	...	—
తడఁబడంగ	,,	...	41
సంతరించి	,,	ద్వితీ. ఆ. ప.	92
పీకుకొలిపి	,,	...	—
భుక్తి వెట్టి	,,	...	—
నర్తనము గఱపి	,,	...	—
అత్తమిల్ల	కాశీఖండము.	ప్రథ. ఆ. ప.	2
జలదరింప	,,	...	—
కౌఁగిలింప	,,	...	—
పరిఢవించు	,,	...	48
జీకువాఱ	,,	...	—
అవఘళింప	,,	...	—
వియ్యమంద	,,	...	—
మచ్చరించి	,,	...	130
మేలుకలిపి	,,	...	—
చిఱుతవోవ	,,	...	139
చొక్కుమడఁగ	,,	...	—
పరిఢవించి	,,	తృతీ. ఆ. ప.	12
పంతరించి	,,	...	116
అలవరించి	,,	...	—
పాలువెట్టి	,,	...	—
బాదరింప	,,	...	241
చెలిమిసేయు	,,	...	—
గొండ్లిగఱప	,,	పంచ. ఆ. ప.	52
కాటఁగలియ	హరవిలాసము.	ద్వితీ. ఆ. ప.	99

సశేషము.

శివరాత్రిమాహాత్మ్యము-ఈశానసంహిత.

శ్రీ పరమేశ్వరానుగ్రహమున ఆంధ్రసాహిత్యపరిషత్తువారి యమోఘపరిశ్రమమువలనఁ జిరకాలమునకుముందు శ్రీనాథకవిసార్వభౌముఁడు రచించిన శివరాత్రిమాహాత్మ్యము ఆంధ్రమహాశయుల హస్తము లలంకరించినది. చెన్నపురి దొరతనమువారి ప్రాచ్యవిద్యాపుస్తకభాండాగారమువారి యమూల్యపరిశ్రమమున స్కాందపురాణాంతర్గతమగు ఈశానసంహితలభించినది. శ్రీనాథుఁడు రచించిన శివరాత్రిమాహాత్మ్యమునకు ఈశానసంహిత మూలమని శివరాత్రిమాహాత్మ్యమునందే కలదు. పుస్తకముల సేకరించి ప్రాచ్యపుస్తకభాండాగారమున నిలువఁజేయుటే దొరతనమువారి పనిగాని ముద్రించి ప్రకటించుట వారి కవసరముగాదు. శివరాత్రిమాహాత్మ్యము చదివినవారికి ఈశానసంహితావిషయపరిజ్ఞానముగూడ నత్యావశ్యకమే. కావున దానివిషయమై కొంచెము వ్రాయవలసివచ్చినది. సుమారు పదిపండ్రెండేండ్లకుఁబూర్వము ఓరియంటల్ లైబ్రరీ పండితులు సుగృహీతనామధేయులు బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈశానసంహిత లభించినదనియు, నూఱుశ్లోకముల గ్రంథము నాలుగాశ్వాసములుగాఁ బెంచి యనువదించినాఁడనియు, నింక నొక్కయాశ్వాస ముండవలయుననియు, నాకు జాబుమూలమునఁ దెలిపియుండిరి. ఆ విషయము నేకొక వ్యాసములోఁ బ్రకటించియు నుంటిని. ఆ గ్రంథముప్రతి శ్రీ శాస్త్రిగా రాంధ్రసాహిత్యపరిషత్తున కొసంగిరి. దానిపై నొక విమర్శనవ్యాసము నాచే వ్రాయింపుఁడనికూడ వారు పరిషత్తునకు వ్రాసిరఁట. పరిషత్తువారు ఆప్రకారమే నన్ను నియోగించుట జరిగినది. తొలుదొల్త శివరాత్రిమాహాత్మ్యమునకుఁ బ్రతి వ్రాసి పత్రికలోఁ బ్రకటించి, అది పుస్తకరూపమునఁ బ్రకటింపఁబడినపుడు దానికిఁ బీఠిక వ్రాసి, తరువాత ననేకవివాదములకు గుఱియైన నాకిప్పు

డీ విమర్శనము వ్రాయుట కెటస్థపకుట విచిత్రముగానే యున్నది. ఇతరు లెవ్వరైన నీ సంహితను విమర్శించి ప్రకటించినయెడల వివాదమునందు న్యాయముఁ దెల్పినవారయి యుండెడివారు. నే నన్ననో వాదిప్రతివాదులలో నొక్కఁడనై యున్నాను. కాలక్రమమునకైన న్యాయము ప్రకటము కాక తీఱదుగదా ? పరిషత్తువారు నాకు సంహితపంపిన కొలఁది దినములలోనే "ప్రాచ్యలిఖిత పుస్తకాలయమునకు లభించిన సంహిత తాటాకుప్రతియా ? కాగితపుఁ బ్రతియా ? ఏకాలమున వ్రాయఁబడినది. ఏ ప్రాంతమున లభించినది ? "అత్ర గ్రంథపాతః" అను వాక్యము మూలమందున్నదా ? ప్రతి లేఖకులు వ్రాసినదా ? వ్రాఁతకత్తె ఏదేశపుది ?" అని ప్రశ్నించుచు వ్రాసియుంటిని కాని రెండు నెలలైనను సమాధానము రామిచే నిరాశుఁడనై ప్రకృతవ్యాస మారంభించుచున్నాఁడను.

గ్రంథస్వరూపము.

ప్రాచ్యలిఖితపుస్తకాలయమందున్న ప్రతిసంఖ్య Restored copy' No. R. 5583 T. 6. 38 Original No. 5-4-28. దీనికి ప్రతివ్రాసి శ్రీ ప్రభాకరశాస్త్రిగారు పరిషత్తునకుఁ బంపిరి. దానిని జూచి పరిషత్తు మేనేజరు బ్ర. శ్రీ. చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు వ్రాసిన ప్రతి నాకుఁ బంపినారు.

ఆ ప్రతి నాలుగధ్యాయములు గలదిగా నుండవలసిన ట్లగపడుచున్నను రెండధ్యాయములకు మాత్రమే కలదు. ఫుల్ స్కేపు సైజు ½ పుటలు ముప్పదినాలుగు గలవు. పుటకు సగటున 22 పంక్తులుచొప్పునఁ గలవు. మొత్తము శ్లోకములు 339 అన్నియును అనుష్టుప్ శ్లోకములు. ఈ భాగము కేవలము శివరాత్రిమాహాత్మ్యము నుద్దేశించియే యెత్తి వ్రాయఁబడిన ట్లగపడుచున్నది. అసలు సంహితయంతయు నింతియేమేమోయను సంశయముగూడఁ గలుగుచున్నది. దీని హేతువులు ముందుఁ దెలుపుకొందును. ఈ ప్రతి 70 అధ్యాయముతో నారంభమై 73 అధ్యాయాంతముతో ముగియుచున్నది. 70 అధ్యాయాంతమున

“ఓమిత్యాది పురాణే శ్రీస్కాందే ఈశానసంహితాయాం శివరాత్రిప్రాదుర్భావవ్రతపూజావిధానం నామ సప్తతితమోఽధ్యాయః” అని కలదు. దీనియందలి కథయు నిదియే. తరువాత 71½ శ్లోకములు కలవు అందు 10 శ్లోకములలో వ్రతముయొక్క ఫలస్తుతి మొదలగునవి యున్నవి. తరువాతి 61 శ్లోకములందును సుకుమారునిచరిత్రము చెప్పఁబడినది. అక్కడ 'అత్ర గ్రంథపాతః” అని కలదు. 72 అధ్యాయప్రశంసయే లేదు. కాని చివరి అధ్యాయమున 129 శ్లోకములందు శంకరయమసంవాదము వర్ణింపఁబడినది. చివర “ఓమిత్యాదిమహాపురాణే శ్రీస్కాందే ఈశానసంహితాయాం శంకరయమసంవాదో నామ త్రిసప్తతితమోఽధ్యాయః” అని కలదు. ఈ సంహితలోని కథకును శివరాత్రిమాహాత్మ్యములోని కథకును కొన్నిమాత్రమే భేదములగపడుచున్నవి. కాని అనేకాంశములు రెంటను సమానముగానే యున్నవి ఉన్న స్వల్పభేదములు పాఠకుల సౌలభ్యమునకై యీ క్రింది నుదాహరించుచున్నాఁడను.

పోలికలు—భేదములు.

మాహాత్మ్యమున శివుఁడు అష్టాదశవిద్యలను దొలుత బ్రహ్మకుపదేశించెను. అనంతరము శంకరాజ్ఞాప్రచోదితుండై కృష్ణద్వైపాయనుఁ డావిర్భవించి సర్గప్రతిసర్గాదిపంచలక్షణలక్షితంబులగు నష్టాదశపురాణంబులు నాల్గులక్షలపరిమితిగలవి రచించెను. అందుస్కాందము లక్షపరిమాణముగలది. అందు శివరాత్రిమాహాత్మ్యముగలదు. ఆశివరాత్రివ్రతమెవ్వ రాచరించి రేఫలంబులు దానం గలుగునో చెప్పుమని మునులభ్యర్థింప సూతుఁడు మొదట ప్రళయవర్ణనమును, దరువాత నారాయణుఁడు క్రోడాకారమున మహార్ణవమగ్నయగు భూమి నుద్ధరించి తన్నిమిత్తాహంకారమునఁ దానే జగత్కర్తనని గర్వించి క్షీరసాగరమునఁ బాపసెజ్జపైఁ బవ్వళించియుండెను అనంతరము స్వయంభువగు బ్రహ్మ నిద్ర మేల్కాంచి సృష్టిసేయం దలంచి క్రమము దెలియక చీకాకుపడి చివరికి శివధ్యానమున లబ్ధప్రజ్ఞుండై చరాచరాత్మకప్రపంచమెల్ల సృజించి

తత్కారణమునఁ దానే జగత్కర్తనని గర్వించి స్వవిరచితమగు సృష్టి నాలోకింప హంసము నధిరోహించి యెల్లలోకములు విలోకించుచు వచ్చి క్షీరసాగరమునఁ బవ్వళించియున్న హరిం గాంచి యెవ్వఁడ వీవు జగత్కర్తనగు నన్నాలోకించి యేల లేచి మర్యాద చేయవని ప్రశ్నించెను. నారాయణుఁడు తానే జగత్కర్తనని బ్రహ్మను దిరస్కరించెను. అంత వా రిరువురు యుద్ధమొనరించి పరస్పరవిజిగీషచేఁ బాశుపతాస్త్రంబు లొండొరులపైఁ బ్రయోగించుకొనిరి. తదస్త్రజ్వాలాదహ్యమానమగు లోకములఁ గావను, హార్యజులగర్వంబు మాన్పను, నస్త్రంబుల నడుమ ననుష్ణాశీతమగు నగ్నికంబంబు ప్రాదుర్భవించెను. అదియే శివలింగము. అది ప్రాదుర్భవించిన మాఘకృష్ణచతుర్దశీనిశికే శివరాత్రియని పేరు; అని తెలుపఁబడినది.

సంహితయందు "మహాపాతకోపపాతకము లొనరించిన యే సంకరులైనను లఘూపాయమున శివలోక మొందు నుపాయమేదైనఁ గలదా? యని మునులు ప్రశ్నింప సూతుఁడు పూర్వము పార్వతిచే నీయర్థమునే ప్రశ్నింపఁబడి యామెకు శివుఁడు శివరాత్రివ్రతవిధాన ముపదేశించెను. ఆమె దానిని షడాననునకుం జెప్పెను. నేను కృష్ణద్వైపాయనునివలన నాకథ వింటిని. దాని నాకర్ణింపుఁడు. నాల్గువేలయుగములు బ్రహ్మ కొక పగలు; అంతకాలమే రాత్రియు నగును. విష్ణువు వరాహరూపమున భూమి నుద్ధరించి విశ్రాంతికై పాలకడలిం బరుండెను. బ్రహ్మ సృష్టిని యథాక్రమముగఁ గావించి లోకము లాలోకించుచువచ్చి నారాయణుని గాంచి యధిక్షేపించి యాతనితో సమరం బొనరించెను. అందు వారిరువురు నన్యోన్యవధకాంక్షులై పాశుపతాస్త్రములం బ్రయోగించిరి. అస్త్రసంపాతము మాన్పను, హార్యజులఁ గావను, శాంభవంబగు స్తంభ మానడుమ నావిర్భవించెను. దానిఁ గాంచి కోప ముడిగి హార్యజులు కూడఁబలుకుకొని స్తంభాద్యగ్రములం బొడగాంచుటకు వరాహరూపమునను హంసవాహనంబునను నేఁగి కనలేక తిరిగివచ్చిరి. అంత

శివుఁడు వారికిఁ బ్రత్యక్షమయ్యెను. వారు వ్యస్తముగను సమస్తముగను శివుని స్తుతించిరి. శివుఁడు ప్రసన్నుఁడై మీరస్త్రములు ప్రయోగించుటచే దాని తేజంబున మీ తేజంబులు దగ్ధములైనవి. కావున మీరలు మీమీపదముల కనర్హులరు. మీరు శివరాత్రివ్రత మొనరించితిరేని మీమీపదములు మరల మీకొసంగెదను. అని చెప్పి వారిప్రార్థనము పైని శివరాత్రికాలనిర్ణయము వ్రతవిధానమును వారి కానతిచ్చెను. అని వర్ణింపఁబడినది.

మాహాత్మ్యమునం దీ చెప్పఁబడినకథకు ఉరులింగోద్భవమను సంజ్ఞ నిర్దేశింపఁబడినది. సంహితయందు "శివరాత్రి ప్రాదుర్భావతద్వ్రత విధానములు" అని నిర్దేశింపఁబడినది.

మాహాత్మ్యమునందు తొలుతనే మునులప్రశ్నమున శివరాత్రి వ్రతంబు చెప్పంబడియుండు. దాని నెవ్వ రాచరించి రే ఫలంబునొసంగు, మాకుఁ దేటపడ న్వివరింపు మనుటయు, ఫలమున కుదాహరణముగా సుకుమారచరిత్రము చెప్పఁబడినది. సంహితయందు వ్రతవిధానశ్రవణానంతరము మునులు ఆవ్రత మేఫల మొసంగునని ప్రశ్నింప ఫలము వర్ణించి యుదాహరణముగా సుకుమారచరితము చెప్పఁబడినది.

సంహితయందు 61 అనుష్టుప్ శ్లోకములలో వర్ణింపఁబడిన సుకుమారచరిత్రము మాహాత్మ్యమున మూఁడాశ్వాసములలో మూఁడువందలపది గద్యపద్యములలో వర్ణింపఁబడినది.

సంహితయందు సుకుమారునిజన్మభూమి—వింధ్యోత్తరదిగ్భాగమున ఇరావతీశతద్రూవిపాట్సింధువితస్తానదులు ప్రవహించు రమణీయమైన దేశము గలదు. అందు సింధునదీతీరమున కుబ్జకాభిధాననగరంబు గలదు. అందు గోప్వరాజు గలఁడు. అతఁడు వ్యవహారార్థము నయకోవిదుండగు బ్రాహ్మణుని స్థాపించెను. అతనికి సుకుమారుఁడని పేరు. అని రాజామాత్యతద్భార్య లనామకులుగా వర్ణింపఁబడిరి. మాహాత్మ్యమున వింధ్యపర్యంతభూమిపినంబున నడుమ రత్నపురమను రాజధాని కలదు.

దానిని హేమాంగదుఁడను శబరరాజు పాలించుచుండెను. అతనికి యజ్ఞదత్తుఁడను మంత్రి కలఁడు. మంత్రిభార్య సుశీలాభిధాన. ఆదంపతులకుఁ బెక్కువ్రతము లాచరింప సుకుమారుఁ డుదయించెను, ఆపట్టణము చుట్టును ఇరావతీశతద్రువిపాట్సింధునదీమాతృకంబులగు జనపదంబులు గలవు. ఆపట్టణపరిసరమున నర్మదాతీరకాంతారభూమిని మట్టియరుపేరి కల్పద్రుమంబునీడ నోంకారనాథుఁడు శంభుఁడు పాయకయుండును. అని పేర్కొనఁబడినది.

సుకుమారుని విద్యాభ్యాసము రెంటను సమానము. యౌవనమదోద్ధతుఁడై కులస్త్రీలఁ జెఱుచుటయు రాజనిష్కాసితుఁడై దేశాంతరమేఁగుటయు రెంటను సమమే. తొలుత కీకటదేశంబునకును దరువాత హూణమండలమునకుం జనినట్లు మాహాత్మ్యమునను, తొలుత నేదో యొక దేశంబునకును దరువాత హూణమండలమునకును జనినట్లు సంహితయందును గలదు. హూణమండలమునఁ జండాలీసమాగమము సంహితయందును కీకటదేశము విడిచి హూణభూమి కేఁగుత్రోవలో చండాలీసమావేశము మాహాత్మ్యమునందును వర్ణింపఁబడినది.

చండాలీసమాగమమాదిగ నాతఁ డామాలెతంగూడి నానావిధమాంసము లాహరించుచు బాటసారులగు విప్రుల సంహరించి, వారిధనంబు లపహరించి నానావిధదుష్కార్యము లాచరించినట్లు సంహితను, ప్రథమసమావేశనానంతరము జనంగమ ప్రమదా నిర్దిష్టమగు భద్రకాళీనికేతనమున కరిగి యట బ్రాహ్మణులతో వసించుచు నానావిధవిద్యలచే వారిని మెప్పించుచు వంచన బయల్పడనీకుండ మాలెత మాలబాలకునిచేఁ బంపిన విందు లారగించుచు దినదినము రేపైన మాపైనఁ దనవారి నెల్లో కనుఁబ్రామివచ్చిన మాలెతతో నిధువనంబు సాగించుచు బ్రాహ్మణుల కెరుకపడనీయక యే వక్కణశబరులంగూడి మృగయావినోదంబు సాగించుచు నొంటిపాటున వచ్చు విప్రుల మొత్తి వారిద్రవ్యం

బపహరించుచుఁ గొంతకాలము తనదుష్కార్యము బయల్పడకుండనే యున్నట్లు మాహాత్మ్యమునను గలదు.

హూణమండలమందే యాతఁ డాచండాలియందుఁ బంచపాతకసన్నిభులగు సుతులను సుతాద్వయంబునుం బడసి యామాలెత కాలగతి నొందిన పిదపఁ దచ్చిన్నికూఁతుల నేరమెంచుచు నిరువురు కొమరులం గని, యొకనాఁడు రాజుచే బహుధన మంది వచ్చు విప్రుల నాఱ్వురఁ బరిమార్చి వారిధన మపహరించి తద్వార్తాశ్రవణమునఁ గుపితుఁడైన రాజుచేఁ దన్నుఁ జంపుటకు దూతలు పంపఁబడిరని తెలిసి కూఁతునొక్క-తెను దోడుకొని కిరాతదేశమునకుఁ బలాయనమై యొక్క శివరాత్రినాఁడు శివపూజాదు లాలోకించి విగతపాపుఁడైనట్లు సంహితయందుఁ గలదు

హూణమండలమున నతనిదుర్వ్యాపారంబులు ప్రకటంబగుటయు నట వసింప నోడి, యాతఁడు చండాలితోఁ గూడి హూణమండలము విడచిపోయి తదనంతరము సుతులను నిరువురు సుతలను గనినట్లును చండాలీమరణానంతరము తనయ లిరువుర రమించుచు నిరువురుకొడుకులం బడసినట్లును మాహాత్మ్యమునఁ గలదు.

మహాపాతకియగు వీనిసంసర్గదోషమునకు హూణమండలవిప్రులుత్తప్తకృచ్ఛ్రచాంద్రాయణవ్రతాదిప్రాయశ్చిత్తములాచరించినట్లు మాహాత్మ్యమునఁ గలదు. సంహితయం దీవృత్తాంతమే లేదు.

హూణమండలము విడచి సుకుమారుఁడు కిరాతదేశమున కేఁగినట్లును, అట పణిక్పదమున కనతిదూరమున నాగేశాహ్వయుఁడగు శివుని యాలయంబున శివరాత్రివ్రతాదుల నాలోకించినట్లును సంహితయందుఁ గలదు. మాహాత్మ్యమున దుర్గమాటవీవిషమంబు హూణమండలంబు గడచి యెడనెడ (కొంతగ్రంథపాతము) పణిక్పదమునకు గవ్యూతిమాత్ర దూరమున ఆదిమధ్యంబు (ధ్వాంత) నాగేశ్వరాహ్వయంబగు పుణ్యక్షేత్రంబున శేషప్రతిష్ఠితుండై యనేకకల్పంబులనుండి వెలసియున్న

నాగేశ్వరునియాలయంబున శివరాత్రినాఁడు శివపూజాదు లాలోకించి విధూతకల్మషుండై నట్లు గలదు.

సుకుమారుని మరణానంతరము యమునానతిని యమకింకరు లేతెంచి వాని లింగశరీరము బంధించి కొని పోవుచుండ శివదూతలు శివాజ్ఞాచోదితులై వచ్చి వారి నాఁగి యుద్ధమున జయించినట్లు చెప్పఁబడిన పిదప 'అత్ర గ్రంథపాతః' అని సంహితయందుఁ గలదు. మాహాత్మ్యమునందు శివదూతలు యమకింకరులు సంకులసమరము గావించుతఱి నొక యమభటుఁడు యమునికడ కేఁగి యుద్ధవృత్తాంతము విన్నవింప నాతఁడు ఉంబరుఁడను సేనానిని పెక్కుసైన్యములను నూఱుమృత్యువులను శివగణములపైకిఁ బంపినట్లును వారెల్లరును ప్రమథులచే భంగపడినట్లును వర్ణింపఁబడి "భటులు ప్రమథులచే నట్లు భంగపడినఁ జిన్నబోయి యముం డేమి చేసె చెపుము" అను మునుల ప్రశ్నముతో నాశ్వాసము ముగియుచున్నది. అంతతోనే గ్రంథముకూడ సమాప్తమైపోయినది. తద్గ్రంథద్వయమునకును భేదములు సంహితయందు 73 అధ్యాయమున శివదూతలచేఁ దనభటులు పరాజయము నొందుటయు పాపిష్ఠుఁడగు సుకుమారుఁడు శివసాయుజ్య మొందుటయుఁ జూచి, విస్మయావిష్టుఁడును భీతచిత్తుఁడునై శివలోకంబునకరిగి శివునిదర్శించి తనకుఁ గలిగినపరాభవము విన్నవించుటయు శివుఁడు శివరాత్రివ్రతప్రభావంబున సుకుమారుఁడు గతకల్మషుండయ్యెనని చెప్పి యమునకు శివరాత్రివ్రతవిధానము సవిస్తరముగ వర్ణించిచెప్పెను. అంతసంతుష్టహృదయుఁడై యముఁడు తనపురంబునకు తిరిగిపోయెను. అను గ్రంథము అధికముగాఁ గలదు. అంతతో 73 అధ్యాయమును (బహుశః) సంహితయుఁ గూడ ముగిసినవి.

విశేషములు.

మఱికింతవఱకు నుపలబ్ధములగు నొక్కొక శిథిలాతిశిథిలములగు ప్రతులు రెంటివలననే శివరాత్రిమాహాత్మ్యసమగ్రతాసమగ్రతలు నిర్ణయించుకొనవలసి యున్నది. పీఠికలో శ్రీనాథుఁడు నాల్గాశ్వాస

ములు మాత్రమే రచించెననుటకుఁ గొన్ని హేతువులు చూపఁబడినవి. సంహితవలనఁగూడ నావిషయమే దృఢమగుచున్నది. పీఠికలో యమదూతలు పరాజితులైన పిదప యముఁడు స్వయముగా వచ్చి శివునిచే నిర్జింపఁబడిన అపరమార్కండేయుఁడను పాత్ర ముండి యుండునేమో యను సంశయము చూపఁబడినది. ఇప్పుడట్టి సంశయమునకు ఆ లేదు. స్వభటపరాజయమున ఖిన్నుఁడై యముఁడు శివలోకమునకేఁగి తనయనికారలాంఛనమగు దండముద్రను శివున కిచ్చివేసి సహాయనిరాకరణ మవలంబించినట్లును శివుఁడు శివరాత్రిప్రభావము బోధించి యాతనిని సమ్మోదపఱచినట్లును సంహితయందుఁ గలదుగదా? కేవల కాదంబరీరసాస్వాదలోలుపుఁడును లోకజ్ఞపరివృఢుండునగు శ్రీనాథకవిసార్వభౌముఁడు పేలవములగు నా చేలఘట్టములఁ దడవలేదని యే మనము నిశ్చయించుకొనవచ్చును. అందు ముప్పదియెనిమిది శ్లోకములలో శివలోకవర్ణనమును, పిదప నైదుశ్లోకములలో శివవర్ణనమును పిమ్మట నిరువదినాలుగు శ్లోకములు శివుని నుతించుటయు, తరువాత పదునాల్గుశ్లోకములలో సుకుమారుని దుష్కార్యములు నివేదించి దండముద్రనర్పించి నానోఽపరేశము చూపుటయుఁ గలదు. అనంతరము శివుఁడు శివరాత్రిప్రభావము వర్ణించుట నాలుగు శ్లోకములనున్నది. యమప్రశ్నమున కుత్తరముగా వ్రతవిధానము నుపదేశించి సుకుమారుని కాఫలము లభించిన ప్రకారము వివరించి నాభక్తులు నీకు సదాపూజ్యులని నిర్దేశించి భక్తలక్షణమును నాజ్ఞాపించుట యముఁడు పరితోషమంది తనపురమునకేఁగుటయు మిగిలిన శ్లోకములందు వర్ణింపఁబడినది. ఈ గ్రంథమంతయు మిక్కిలి ఛాందసమై ఖరిసి ప్రకటించుచున్నది. పరమమాహేశ్వరుఁడగు కవిసార్వభౌముఁడు శివనుతులఁగాని భక్తస్తోత్రములఁగాని మిగుల నాదరించువాఁడేయైనను కేవల నమకచమక పారాయణముఁగావించు వేదాభ్యాసజడుఁడు మాత్రముగాఁడు. ఆయా పట్టులందు శివవర్ణనములు భక్తబృంద స్తోత్రములు దేవాలయాది మహిమలును మిక్కిలి రసోత్తరములుగాఁగూర్చియే యున్నాఁడు. వాస్తవము

విమర్శించి చూచిన నాతని మనీష కాదరణీయాంశ మొక్కటియు నీయధ్యాయమున లేనేలేదు. కావున నాతఁ డీకథాభాగ మాంధ్రీకరింపలేదని యే సిద్ధాంతముగా శివరాత్రిమాహాత్మ్యమునకు వేఱొకప్రతి లభించువఱకు మనమంగీకరించుటే సమంజసము శ్రీనాథుఁ డీయీశానసంహితనే యాంధ్రీకరించె నను నిశ్చయము జనించుచో సారవంతములైనను నిస్సారములయినను గ్రంథభాగములన్నియు నాంధ్రీకరించెననుట కొంత యుక్తముగా నుండును కాని యాతఁడీ సంహితను జూడనే లేదేమో యను నూహకు నవకాశము గలుగుచున్నపు డా వాదమంగీకరించుట కెట్లు వీలగును. ఈక్రిందివిషయములు పాఠకులు బాగుగా గమనింతురుగాక.

పరిషత్తువారికి లభింపకపూర్వము శివరాత్రిమాహాత్మ్యమెట్లు నామరూపశూన్యమో సంహితయు మొన్న మొన్న దొరతనమువారికి లభించువఱకు నామరూపశూన్యము. మాహాత్మ్యమునకుఁ బ్రత్యంతర మింతవఱకునగపడదు. సంహితకునట్లే. మాహాత్మ్యము శిథిలాతిశిథిలము; ఘుణాక్షరబహుళము గ్రంథపాతభూయిష్ఠమును. సంహితాప్రతి శిథిలమగునో కాదో యెఱుఁగరాలేదుగాని గ్రంథపాతములు భూయిష్ఠములుగానే యున్నవి. విశేషించి యందు "అత్రగ్రంథపాతః" అను వాక్యము మిక్కిలిసంశయమున కాస్పదమైయున్నది. మాహాత్మ్యమున నే సందర్భమున గ్రంథపాతమని యూహింపఁబడుచున్నదో ఆసందర్భముననే సంహితయందు "అత్రగ్రంథపాతః" అను వాక్యము కంఠోక్తిగా నుండుటకుఁ బ్రబల కారణముండవలదా? ఈశానసంహితయను పేర నీనాఁటికి లభించిన యీ యసమగ్రగ్రంథమొక్కటితక్క మఱియెక్కడ నేదియుఁ గానరాలేదు. ఖండములుగలదియొకటియు సంహితలుగలది యొకటియు రెండు స్కాందములుగలవు. అందొకటిమహాపురాణము, నింకొకటి యుపపురాణమునని వ్యవహరింపఁబడుచున్నవి. అవియిపుడు ముద్రితములయ్యు నముద్రితములయ్యు ననేకప్రతులగపడుచున్నవి. వానిలోని సంహితలును ఖండము

లును విడివిడిగఁగూడముద్రితాముద్రితము లగపడుచున్నవి. కాని యెందు నీయీశాన సంహితపేరైనఁ గనవినరాలేదు. పోనిండు. కొన్ని కథలైన నీసంహితలోని వనుపేర నగపడుచున్నవన నట్లును లేదు. నాలుగధ్యాయ ములు మనకులభించిన దీనికిముందు నలువది తొమ్మిదధ్యాయములు నేమైనవి. వీనికిఁ దరువాతనింకను గొన్నియధ్యాయము లున్నవా? లేక వీనితోనే సంహితముగిసినదా? యనుసంశయములు వీడుటెట్లో యెఱుక పడకున్నది.

శివరాత్రిమాహాత్మ్యమున ఈశానసంహితానామ మొక్కతావు ననే యొక్కమాత్రే పేర్కొనఁబడినది. "స్కాందంబునం దీశానసంహితం జెప్పబడ్డయురులింగోద్భవంబును శివరాత్రిమాహాత్మ్యంబును" ఆ౧.ప౩౪.

"స్కాందపౌరాణికంబైన కథలలోన, ఘనత శివరాత్రిచరితంబు దెనుఁగుగాఁగ" ఆ ౧. ప 37.

"నూఱువేల్గ్రంథములతోడ నుతివహించి, శ్రీమహాస్కాంద సంహిత శివుని జెప్ప" ఆ ౧. ప ౪౭.

"శంకరసంహితా కథాదీపిత భవ్యమార్గమున" ఆ ౧. ప ౪౭.

అని నాల్గుతావులందుమాత్రమే శ్రీనాథుని గ్రంథమునకు మూలము పేరుచెప్పఁబడినది. నాల్గుతావులందు నాల్గువిధములుగా నున్నది; కాని యీశానసంహితయేయని చెప్పుటకుఁ గారణము గానరాలేదు. ఈ గ్రంథవిషయమై గొప్ప పరిశోధనముగావించి నాతోడి వివాదమునఁ బెక్కు వ్యాసములురచించిన శ్రీ బండారు తమ్మయ్యగారుగాని యింకను గల పెక్కురు శైవపండితులుగాని యీశానసంహితయొకటి కలదనియో లేదా శివరాత్రిమాహాత్మ్యమునకు మూల మీ సంహిత యుండినట్లు కలదనియో తెలుపకుండుటచూడ శ్రీనాథుఁ డీగ్రంథము నాంధ్రీకరింపలేదనుటకు గొప్ప ప్రమాణముకాకపోదు.

ఈయీశానసంహితను జూచియే శ్రీనాథుఁడు శివరాత్రిమాహాత్మ్యము రచించెనని యంగీకరించుచో నాకవి యిప్పుడు మన కుపలబ్ధమైన యీ ప్రతిని జూచియే యాంధ్రీకరించెనని తేలును. కావున సంహితయం దెటనెట పాతములుగలవో యవి యట్లే మాహాత్మ్యమున నెట్లుండఁగలవు? మఱియు నాలవయాశ్వాసము చివరనున్న "చిన్నబోయి యముం డేమిచేసెఁ జెపుమ" యను మునుల ప్రశ్నమునకుఁ జేటభారతమంత సమాధానముండగా దాని నేల విడచును? మహాకవియగు నాతఁడు పెక్కుస్థలములందు సంహితలోని చప్పిడికల్పనములు, వర్ణనములు, కథలు మొదలగువానిని స్వప్రతిభచే సానఁబట్టినరత్నములవలె వెలయించినవాఁడు కొన్ని గ్రంథపాతములఁ బూరించుకొనలేకపోయెనా? లోపముల సవరింప శక్తిలేనివాఁడా? యని సహృదయులు విమర్శించుకొనఁదగును. కావున నీ ప్రతిని శ్రీనాథుడు చూడలేదనియు నీశానసంహితనాంధ్రీకరింపలేదనియు నమ్మవచ్చును.

ఈశానసంహితాకాలము.

పైవిషయములవలన నీశానసంహిత శ్రీనాథునికిఁ బూర్వము లేదని తేలినట్లే. అట్లయిన నిదియెప్పు డెవ్వరిచే రచింపఁబడియుండును; అని యాలోచింపఁగా నీక్రిందివిషయములు దోఁచుచున్నవి.

శ్రీనాథుఁడు మృతినొందినపిదప అవతారికా భాగమునవతరింపఁజేసి కృతిని స్వయంగ్రహణము గావించిన మాహాత్మ్యకృతిపతియను మతినో లేక స్వయముగనో యప్రౌఢశైవపండితకవి దీనిని రచించియుండును. అతఁడీకథయందలి భక్తిచేతనైననేమి భక్తులఁ బ్రోత్సాహపఱుప నీగ్రంథ ముత్తమోత్తమ సాధనమని నమ్మికచేనేమి దీనిని సంస్కృతభాషలోని కనువదించినాఁడు. అతనికి సంస్కృతభాషాజ్ఞానము బాఁగ లేదనియు, కవితాశక్తికూడఁదగినంత లేదనియు నీగ్రంథము వేనోళ్ళఁ జాటుచున్నది. మహాత్మా॥మాతృః అధ్యా 70 శ్లో. 27 మొదలగు నపప్రయో

గములీ గ్రంథమునఁగలవు. వర్ణనములు పదములును కేవలపేలవములు గానున్నవి. "సతు కావకళాశాస్త్రం సర్వ మభ్యస్య రాగవాన్" అధ్యా. 71. శ్లో. 17. కామకళాశాస్త్రమను పదమెట్టి ప్రాచీనమో తెలిసికొన్న నీ కవి ప్రాచీనతయుఁదెలియఁగలదు. ఈ భక్తకవి యీగ్రంథము రచించునాఁటికే శివరాత్రి మాహాత్మ్యము శిథిలమైయుండును. అందలి పాఠములు లోపములు నాతనికి సవరించుకొన నలవికానివి. ఆకారణమున వానినెల్ల నట్లే విడచినాఁడు. పైపెచ్చుగ అత్ర=ఈస్థలమున అనఁగా శివరాత్రిమాహాత్మ్యగ్రంథమున నని యభిప్రాయము గ్రంథపాతః=గ్రంథము లోపించినది; అని కంఠోక్తిగఁ జెప్పివైచినాఁడు. ఆకారణమున నీయీశానసంహిత మిక్కిలి అర్వాచీనమనియే తలంపవచ్చును. ఆంధ్రభాషలోని గ్రంథములు సంస్కృతీకరింపఁబడుట యొక వింతకాదు. వసుచరిత్ర మొకానొకపండితునిచే సంస్కృతీకరింపఁబడినదని విన్నాము. భాస్కరపంతులను సత్ప్రౌఢాంధ్రకవిచే తెలుఁగునఁ దొలుత రచింపఁబడినకన్యకాపురాణము సంస్కృతీకరింపఁబడి ముద్రింపఁబడియున్నది. శ్రీశైలశైవ మఠాధిపులలోఁజేరిన శ్రీశ్రీ కతి బసవశాస్త్రిగారను మహాపండితులు పాల్కురికిసోమనాథ రచితమగు బసవపురాణము మొదలగు గ్రంథములను సంస్కృతీకరించి ప్రకటించుచున్నారు. కావున నీసంహితయు నట్టివానిలోఁజేరిన యొకటియగును.

తాను విశేషప్రతిభావంతుఁడు కాకున్నను గ్రంథము పాఠభూయిష్ఠమైయున్నను దానిని దాను సంస్కృతీకరింపఁబూనుటకుఁ గారణ మేమా? యనుప్రశ్నము రాకపోదు. శ్రీనాథుఁడు శివరాత్రిమాహాత్మ్యము రచించుటలో నేయభిప్రాయము మనమున నుంచికొనియెనో దానినే సంహితాకారుఁడుగూడ మది నెంచియుండును. పెక్కుతావులందు శివపూజామాహాత్మ్యములనువర్ణించిన శ్రీనాథునకునాయాగ్రంథములందు శివరాత్రిమాహాత్మ్యముఁదెలుపుటకుఁ దగినమహాపాతకము లుదాహరణ

ములుగా నగపడలేదు. తొలుత బ్రాహ్మణజన్మము. అందును రాజసత్కారము. సకలశాస్త్రపారంగతత్వము. వీనినెల్లఁ బాఱఁద్రోలి వావివరుస లుజ్జగించి కంటికగపడిన స్త్రీనెల్ల రమించుట. దొరకిన కల్లునెల్ల త్రాగుట. పచ్చిమాంసము భుజించుట. దేవాలయములఁ బాడుచేయుట. చండాలి నాలిగాఁ జేకొనుట. బాటఁగాచి గోవిప్రహత్య లాచరించుట తనకూఁతులనే దాను రమించుట ఇట్టి మహాపాతకములు వంచనములును, తిర్యక్కులకును జెల్లవు అట్టి మహాపాతకము లాచరించిన మహాపాపిష్ఠుఁడు, ఒడలు తెలియక కామవశంవదుఁడై తనమిండతకుఁ గల్లుమాంసము గొనిపోవుచు మార్గమధ్యమున ననిచ్ఛాపూర్వకముగ శివరాత్రి వ్రతపూజాదుల నాలోకించినంతమాత్రమున విగతాఘుఁడై కైలాసమున కేఁగుట, ప్రమథత్వ మొందుట, శివున కత్యంతప్రీతిపాత్రమగుటయును శివరాత్రిమాహాత్మ్యమునకుఁ జాలిన యుదాహరణము లని యా కవిసార్వభౌముఁ డెంచెను. ప్రతినాయకుని యుత్కర్ష మెంతయున్న వానిని జయించిన నాయకుని యుత్కర్ష మంత కధికమగును గాదా? అతలంపుననే శ్రీనాథుఁ డీకథను స్వకపోలమున సాధించి యటనట రసోత్తరములగు కాదంబరీవచనములఁ జొప్పించి మహోత్తమప్రబంధము రచించినాఁడు. ఇంతియేకాని తాను సంహితను నాంధ్రీకరింపను లేదు. ఆంధ్రీకరింపఁ దలంపను లేదు.

గ్రంథరచనమున వీరువురదృక్పథములు వేఱువేఱుగా నగపడుచున్నవి. శ్రీనాథుఁడు రసోత్తరములగు వర్ణనములు కల్పనములుఁగూర్చి కథను లోకోత్తరముగాఁ బెంచి తద్ద్వారమున సహృదయుల మనములందు గాఢతమభక్తిప్రరోహముల నాట నెంచినాఁడు. సంహితాకారున కిట్టిసుకుమారాలోచనము లేదు. అతఁడు మహాభక్తుఁడే కాని కేవలము జనులను మహాభక్తులుగాఁ జేసి వారిచే వ్రతములాచరింపఁజేయు మతప్రచారకుఁడో లేక పురోహితుఁడో కాఁడగును. కావుననే శ్రీనాథుఁడు శివరాత్రియను

మహాపర్వము ప్రవర్తించుటకుఁ గారణమగు "ఉరులింగోద్భవకథను" ఆపర్వమహత్త్వమును, దెలుపుటకు సుకుమారచరిత్రమును బ్రధానాంశములుగా గ్రహించినాఁడు. సంహితాకారుఁడు అట్లుకాక శివరాత్రివ్రతవిధానము తత్ఫలస్తుతిరూపమగు శంకరయమసంవాదమును గథావస్తువులుగా గ్రహించినాఁడు. మఱియు సంహితయం దఱువదిశ్లోకములు దక్కఁ దక్కినభాగమంతయు పూజావిధానములు నామములు స్తోత్రములతోడ నేకదా నిండియున్నది. అతఁడు కేవలము పౌరోహిత్యమే యాలంబించినవాఁడు కాకున్న ప్రథమాధ్యాయాంతమున "శివరాత్రిప్రాదుర్భావతద్వ్రతపూజావిధానం నామ" అను నక్షరములు వెలసియుండఁగలవా? అదియైనను సంహితాకారుని యప్రతిభత్వమును ఛాందసత్వము నవీనత్వమును రుజువుచేయఁజాలవా?

సారాంశము.

పైవిషయములన్నియు నాలోచింపఁగా నీయీశానసంహితమిక్కిలి అర్వాచీనమే కాని ప్రాచీనము గాదనియు శ్రీనాథునిగ్రంథమునకిది మాతృక కాదు సరేకదా పుత్రికయనియు, నిదియొక యప్రౌఢపురోహితపండితునిచే రచింపఁబడినదనియు పిండితాభిప్రాయము ప్రకటితమగుచున్నది. వింతలలో వింత. శ్రీనాథరచితమగు శివరాత్రిమాహాత్మ్య మిట్లు సంస్కృతీకరింపఁబడుటచే నామాహాత్మ్యమునవతారికాపద్యములుగూడ నలంకరించినవి కావనియు సంహితాకారునిబోలు మహానుభావుఁడెవరో దానిని బూరించెననియు వ్రాయఁబడిన పీఠికావాక్యముల కుపోద్బలము గలుగుచున్నది.

ముగింపు.

గ్రంథద్వయము ననేకపర్యాయములు మిక్కిలి శ్రద్ధతోఁ జదివిన మీఁదట నాకుఁ దోఁచిన విషయములు నేను వ్రాసితిని. నాకు సత్య

ములని తోఁచినవానినే నేను బ్రకటించితిని గాని యితరుల నిందింపను వంచింపను వాదోపవాదము లాడింపను వ్రాసినవాఁడను గాను. పరిషత్తువారు చిన్నగ్రంథమును దీనిని ప్రత్యేకపుస్తకముగాఁ బ్రకటించినచో శివరాత్రివ్రతపరాయణులు కామోహనమును శివరాత్రిమాహాత్మ్య గ్రంథవిమర్శనాభిలాషులకు సంశయచ్ఛేదమును గలుగును త్వరలో నట్లు చేయుదురు గాక.

లోకాస్సమస్తాస్సుఖినో భవంతు.

శ్రీ శ్రీ శ్రీ

కత్తి సాంబమూర్తిశాస్త్రి.

సాహిత్యవిమర్శనము.

సాహిత్యశిరోమణి- చిలుకూరి వీరభద్రశాస్త్రి.

సాహిత్యక్షేత్రమందలి గ్రంథములను బఠించి, వానియందలి గుణదోషములను వ్యక్తముసేయుచుఁ దమయభిప్రాయమును బ్రకటించుట విమర్శనమనఁబడును. ఇట్టి విమర్శనము కావ్యములు, నవలలు, నాటకములు, మున్నగువానిమీఁద జరుపఁబడును. ఒకప్పుడు విమర్శన గ్రంథములపైనను విమర్శనము జరుపఁబడును. సాహిత్యమును జీవితవ్యాఖ్యానమనినపుడు తద్విమర్శనము వ్యాఖ్యానమునకు వ్యాఖ్యానము సేయుటయగును.

ఏదియేనొకగ్రంథమును విమర్శించునపుడు మనమాగ్రంథముయొక్కయు, గ్రంథకర్తయొక్కయు వాస్తవాభిప్రాయమును దెలియఁగోరుదుము. మఱియు నావిషయమున మనయభిప్రాయమునుగూడ స్థిరీకరింపఁగోరుదుము. ఇతరులెవ్వరేని యొకగ్రంథమును విమర్శించియున్నచో నావిమర్శనము మనకులాభకారియగును. కాని స్వయముగ విమర్శించుటవలనఁ గలిగెడు నుపయోగము మాత్రము గలుగనేరదు. ఇతరుల విమర్శనమునుజూచి తృప్తినందినచో నావిమర్శకుని యభిప్రాయములు మనహృదయమున నాటుకొనుటచే స్వకీయాభిప్రాయమును స్థిరీకరింపఁజాలము. స్వయముగ విమర్శింపఁగడఁగినపు డితరుల విమర్శనమువలనఁ గొంతలాభము నవశ్యముఁ బొందఁగలము.

సాధారణముగ నొకవిమర్శకుఁడు సామాన్యపాఠకులకంటె నధిక జ్ఞానసంపన్నుఁడగును. అతని గ్రంథపఠనము గంభీరము భావపూర్ణము నగును. అతఁడొక కృతిని జదివి యనేక నూతనాంశములను మనకుఁ దెలియఁజేయుచు నూతనమార్గములఁ బ్రదర్శించును. గ్రంథములు జదువునపుడెట్టి జాగ్రత వహింపవలయునో దృష్టినెట్లు సారింపవలయునో

యాతఁడు మనకెఱుఁగఁజెప్పును. ఆతని యభిప్రాయముతోడను నిర్ణయముతోడను మన మేకీభవింపకపోయినను, ఆతని విమర్శనమువలన మనకు లాభము కలిగితీరును.

విమర్శనమువలన రెండు పనులు జరుగును. 1. కవియొక్క కృతికి విస్తృతవ్యాఖ్యాన మొనరించుట 2. ఆకృతివిషయమునఁ దన యభిప్రాయమును స్థిరీకరించుటయును. పెక్కురు విమర్శకు లీరెంటిని మేళవింపఁజేయుచున్నారు. కాని నేఁడు కొందఱు పాశ్చాత్యవిమర్శకులు వాక్రుచ్చున దేమన కృతికి వ్యాఖ్యాన మొనరించుటయే విమర్శకునిపని గాని, తనయభిప్రాయమును స్థిరీకరింపఁగూడదు. అట్టి స్థిరీకరణముచే నితరవిమర్శకులకు బాధ కలుగును-అని. కాని, ప్రత్యేకవ్యక్తియు నొక గ్రంథముపైఁ దనయభిప్రాయము నేదియో యొకరీతిని వ్యక్తము సేయక యుండఁ జాలఁడు.

విమర్శకునకుఁ దనమతమును స్థిరీకరింపనధికారము లేదని చెప్పు కొన్నను, వ్యాఖ్యాతయగు యాతనికి తన మతమను న దేముండును. వ్యాఖ్యానము సల్పుటయైనను సాధారణమైన కార్యముగాదు. ఒక గ్రంథమందలి గుణదోషవివేచనము సలుపునపు డాగ్రంథము నాతఁడు బాగుగఁ జదువవలెను. గ్రంథమందలి బాహ్యగుణదోషములను వదలి యాంతరంగికభావములలోఁతును గుర్తింపవలెను. క్షణికమైన సాధారణవిషయములను, స్థాయిగనుండెడి విశేషవిషయములను బాగుగ గమనింపవలెను. మఱియు నా గ్రంథము కళాపోషణమున, నీత్యుపదేశమున నెట్టి స్థానము గలిగియున్నదో గమనింపవలెను. అప్పు డాతఁడా గ్రంథమున నణఁగియున్న గుణములను వ్యక్తము సేయఁగలఁడు. అందలి తత్త్వముల నటనటఁ జెదరినవానిని నొకచోఁజేర్చి విమర్శింపఁగలఁడు. ఈ రీతిగ నాతఁడు విషయము, భావము, కళా మున్నగు దృష్టులచే గ్రంథ మెట్టి మహత్త్వముగలదో బాగుగ వ్యక్తముసేయును. ఇట్టితఱి గ్రంథము నందలి గుణదోషములు తమంతటతామే పాఠకులకుఁ బ్రత్యక్షమగును

కాని విమర్శకుఁడు తన పద్ధతిచొప్పున విమర్శించును. విమర్శింపఁదగిన గ్రంథమును ఐతిహాసికదృష్టితోడను, నైతికదృష్టితోడను, సామాజిక దృష్టితోడను, సాహిత్యదృష్టితోడను నాతఁడు విమర్శింపఁగడఁగును. కాని యేదృష్టితో విమర్శించినను నాతని యుద్దేశ్యములలో ముఖ్యమయినది, ఆగ్రంథమును గ్రంథకర్తను నాతఁడు బాగుగ నెఱుఁగుట, తానెఱుఁగు రీతిని నితరుల కెఱుఁగఁజేయుటయును. అట్లు విమర్శించునపుడు తన యిచ్ఛానుసారముగ నిర్ణయమును జేయుకుండుట తటస్థింపవచ్చును.

చదువువారి మనములందుమాత్రము ఈవిమర్శకుఁడు దెలిపిన విషయములు సత్యములా? సత్యదూరములా? కళాదృష్టిచే నీగ్రంథము తృప్తమగునా? గాదా? యను ప్రశ్నలుద్బుద్ధమగుట స్వాభావికము. ఇట్టిప్రశ్నలుదయించునపు డుపేక్షసేయుట తటస్థింపదు. గ్రంథమును బఠించునపుడు జాగృతులమగుట కిట్టిప్రశ్నలకు సమాధానము నెఱుఁగుటయు నత్యావశ్యకము. కళ నీతి మున్నగు దృష్టులచే విమర్శించుట వైజ్ఞానికవిషయములగూర్చి చేయుట శక్యముగాదు. సాహిత్యమునకు మనుజుని జీవితవిమర్శనముతో సంబంధముండును గాన నీతి, సమాజము, మున్నగువిషయముల గుణదోష వివేచనము నావశ్యకమగును.

'భిన్నరుచిర్హిలోకః' అను సూక్తిచొప్పున చదువువారెల్లరు నొక్కొక్కగ్రంథమును మంచిదిగనో, చెడ్డదిగనో చెప్పుదురు. ఒక కథ యొకని కత్యంతప్రీతిపాత్రమగుచో నాకథయే వేఱొకనికి వెగటును గల్గించును. ఒక నాటకము మనదృష్టికి నికృష్టముగఁ దోఁచిన మఱికొందఱద్దానినే వేనోళ్లఁ బ్రశంసింతురు. మనమిత్రుఁ డెవరైన నొక పుస్తకమును మనకుఁ జదువనిచ్చినచో బాగుగనున్నదా? యని మనమడుగుదుము. పిమ్మట నద్దానిని జదివి మన యభిప్రాయమును స్థిరపఱచుకొందుము. ఒక పుస్తకము నొకసారి చదివి యొకయభిప్రాయమును స్థిరీకరించిన, రెండవమాఱు మూఁడవమాఱు నద్దానినే చదివినచో మొదటి యభి

ప్రాయములో మార్పులేర్పడుటయుఁ దటస్థించును. అట్లు పెక్కుమారులే గ్రంథము నేని చదువుచు వచ్చినచో నప్పుడా గ్రంథముపై నిదమిత్థమని యభిప్రాయమును స్థిరపఱుచుటలో నసామర్థ్యమును, కాఠిన్యమును నేర్పడును. అట్టి కాఠిన్యమును దూరము సేయుటకే సిద్ధహస్తులయిన విమర్శకులసహాయ మపేక్షితము. మనము సారమయిన గ్రంథములనే చదివి, అసారమయిన గ్రంథములఁ జదువకయుండవలయునన్నచో మంచి విమర్శకుల యభిప్రాయములు మనకు మిక్కిలి యుపయోగకారులగును.

ఒక గ్రంథము చదువునపుడు తత్కర్తపయి మనకొకరీతి శ్రద్ధయు సానుభూతియు నుండవలయును. లేకున్న నా గ్రంథమునఁ గవిహృదయమును దెలిసికొనఁజాలము. శ్రద్ధాసానుభూతులను వదలి రాగద్వేషపూరితముగ విమర్శనము సాఁగించినచో విజ్ఞులయిన పండితు లట్టివిమర్శనముల నాదరింపరు. బాగుగ నాలోచించినచో రాగద్వేషపూరితమయిన విమర్శనము విమర్శనము కాదనియే చెప్పవచ్చును.

విమర్శకుఁడు, విపులవిషయములఁ దెలిసినవాఁడును బుద్ధిమంతుఁడును, గుణముల గ్రహించువాఁడును, పక్షపాతము లేనివాఁడును గావలయును. ఇట్టి గుణములు లేనప్పుడు గ్రంథముల విమర్శింపకుండుటయే యుత్తమము.

విమర్శకునకుఁ దాను విమర్శించు గ్రంథమును యథార్థస్వరూపమునఁ జూచుట ముఖ్యమయిన పని. చెడుభావనతోను, పక్షపాతదృష్టితోను సలుపు విమర్శనము నిందయో స్తుతియో యగును గాని విమర్శనము కాఁజాలదు. విమర్శకుఁడు విద్వాంసుఁడు కాకున్నచో గ్రంథమందలి గుణములఁ దెలియఁజాలఁడు. బుద్ధిమంతుఁడు గాకున్నచో నీరక్షీరవివేకము సేయఁజాలఁడు. పక్షపాతము లేనివాఁడు కాకున్నచో నాతని విమర్శనము వ్యర్థము గ్రహింపఁదగనిదియును నగును. పక్షపాత పూరితమయిన విమర్శనములు వెలువడినచో వానిని జూచి పాఠకులుత్తమగ్రంథములు విడుచుటయు, నికృష్టగ్రంథములఁ జదువుటయుఁ దటస్థిం

చును. కావున విమర్శకుఁడు, పండితుఁడు బుద్ధిమంతుఁడు నగుటకంటె మిక్కిలి పక్షపాతరహితుఁడగుట యత్యావశ్యకము. ఇట్టివాని విమర్శనముచే సాహిత్యమున కున్నతియుఁ బాఠకులకు లాభమును గలుగును.

విమర్శించుటకు సూక్ష్మవిషయముల గుర్తింపఁగలిగెడిబుద్ధివికాసముండవలెను. పెద్దపెద్ద విద్వాంసులు నొకప్పుడు విమర్శనమునసామాన్యజ్ఞానముగలవారు ప్రదర్శించునంతటి కౌశలమునైనఁ బ్రదర్శింపఁజాలరు. కాని పెక్కుగ్రంథములఁజదివి విమర్శింపఁగడఁగిన పండితులు విమర్శనాపద్ధతులకు బద్ధులై యుందురుగాన వారు నిష్పక్షపాతముగ విమర్శించినచో నట్టిది పాఠకులకుమిక్కిలి జ్ఞానవర్ధకము కాఁగలదు. విమర్శన మందఱును జేయఁగల్గుదురు. కాని గ్రంథవిమర్శనము నొకకళయే. ఆకళ పట్టువడుటకు నొకరీతి యోగ్యత, సహృదయత, శిక్షయును నావశ్యకములు. మఱియు విమర్శకునకుఁ దనయభిప్రాయముల నిస్సంకోచముగఁ బ్రకటించుటకు దనమనముపై నధికార మావశ్యకము. అట్టియధికారము లేకున్నచో విమర్శన మసమగ్రము నిరుపయోగమునగును.

ఒకపుస్తకమును విమర్శించునపుడు, అట్టివిషయములతోడనేకూడిన యొకటి రెండు లేక యనేకములైన పుస్తకములను బరిశీలించి, వానితోఁ బ్రకృతగ్రంథమును బోల్చి చూచి విమర్శించుట యత్యుత్తమపద్ధతి. ఆపద్ధతిని నొక్కొక్క విషయమున వేర్వేఱురచయితలెట్లు తమతమ యభిప్రాయముల వెల్లడించిరో తెలియఁబడును. ఎవని యభిరుచి యెట్టిదో, ఎవని శైలియెట్టిదో, ఎందేవిశేషములున్నవో, ఎందే నొసఁగులున్నవో మున్నగు నంశములు విదితమగును. ఈరీతి విమర్శనములు విస్తృతముగ వెలువడుచుండినచో నప్పుడు మనసాహిత్యము కేవలము మనోరంజకము మాత్రమేగాక విజ్ఞానవర్ధకమగును. ఇట్టి విమర్శనములు మనకు భావములందును రచనయందును నూతనమార్గములఁ బ్రదర్శించుచుఁ జేలవములయిన విషయముల సాహిత్యమునఁ జొరనీయకుండఁ జేయఁగలవు,

ఈరీతిగ విమర్శనాత్మకమయిన గ్రంథము లధికముగ వెలువడి నచో వానిని జనులు యత్యంతోపకారియగును. ఇట్టి సాహిత్యమేర్ప డినచో అనుచితవిమర్శన మార్గములు కట్టువడును. రాఁబోవు నైతిహా సికు లిట్టిగ్రంథముల కొరకు యితిహాసము నేర్పఱిచి సాహిత్యక్షేత్రమున పీనినొక శాఖలోఁ బరిగణించి యుపయోగము నందుదురు. సాహిత్యము పెంపొందవలయునన్నచో సిద్ధహస్తులయిన విమర్శకులు నిష్పక్షపాత మయిన దృష్టితో సత్యోత్తమరీతిని విమర్శించి గ్రంథములఁ బ్రకటించె దరుగాక.

చోడవంశము.

II

ఏఱువ తొండ్డయరాజు.

వడ్డాది శ్రీరామచంద్రమూర్తి, ఎమ్. ఏ

క్రీస్తుశకము పదుమూఁడు, పదునాల్గు పదునేనవ శతాబ్దములలో, ఆంధ్రదేశపు మాండలికవంశములలో సూర్యవంశపుఁ జోడులమనియు, కరికాలాన్వయులమనియుఁ జెప్పుకొనినట్టి చోడవంశ మొకటియనియు, ఆవంశములోని ఏఱువ తొండ్డయరాజు శాసనముల ననుసరించి, అన్నదేవ చోడ, భక్తిరాజుల శాసనములలో నీయఁబడిన వంశావతార క్రమ మొక పురుషాంతరము ముందునకు జరిగినదనియు నా 'చోడవంశ'మను వ్యాస మున నిదివఱకు నిరూపించితిని[1].

పై చోడవంశమునకు మూల పురుషుఁడని యూహింపఁదగిన ఏఱువ తొండ్డయరాజు భార్య మైలమదేవి యొక్క ద్రాక్షారామశాస నము[2] ననుసరించి ఏఱువ తొండ్డయరాజు పశ్చిమచాళుక్యచక్రవర్తి ఆఱవ విక్రమాదిత్యుని సామంతుఁడని తెలియుచున్నది. ఆఱవవిక్రమాదిత్యుఁడు

1. ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక. సంపుటము ౨౯ పుట ౭౯.

2. S. I. Inscriptions Vol. IV No. 1216.

త్రిభువనమల్లదేవబిరుదాంకితుఁడు. ఇతనిసామంతుఁడగు ఏఱువ తొండయు, సమధిగతపంచమహాశబ్దమహామణ్డలేశ్వర, వీరమాహేశ్వర కోడూరు పురవరేశ్వర సూర్యవంశోద్భవకులతిలక కాస్యపకరికాలాన్వయనామాది సమస్తప్రాశస్త్యసహిత శ్రీమన్మహామండలేశ్వర బిరుదాంచితుఁడు. మైలమదేవి శాసనము శక 1043 వ సంవత్సరమున (శ్రీమచ్చాలుక్య విక్రమసంవత్సరంబులు 46) చైత్రబహుళ అమావాస్య బుధవారము నాఁడు ద్రాక్షారామ భీమేశ్వరునికిఁబెట్టిన అఖండదీపము కొఱకీయఁబడినది.

ఏఱువ తొండయ మహామణ్డలేశ్వరుఁడని యుండుటచే శ్రీమత్త్రిభువన మల్లదేవరకు ముఖ్యసేనానాయకులలో నొకఁడుగాఁ గన్పించుచున్నాఁడు. వేఁగీసామ్రాజ్యమునుపశపఱుచుకొనదృఢసంకల్పముతో నున్న విక్రమాదిత్యునకు ఏఱువ తొండయమొక్కయు, ఏఱువ భీముని యొక్కయు సహాయ మవసరమైయుండియుండును. మైలమదేవి శాసనము ననుసరించి శకవర్షంబులు 1043 లో ఏఱువ తొండయ ద్రాక్షారామలో నున్నట్లు స్పష్టపడుచున్నది. ఆసమయమునకే కోడూరులో చాళుక్యతైలపదేవుఁ డున్నట్లు శాసనాధార ముండుటచేతను* ఏఱువ తొండయ కుమారుఁడుగా నిరూపింపఁబడిన ఏఱువ భీముని పరాక్రమ ముద్ఘాటింపఁబడిన చాటుపద్యములో ఏఱువ భీముఁడు

ఉ. పన్నితురంగమంబునకుఁ బక్కరవెట్టినవార్త చారుచే
విన్నభయంబునం గలఁగి వేసట నాఁటనె చక్రగొట్టముల్
మన్నియ పట్టణంబులును మక్కువ వేంగి కళింగలాదిగా
నిన్నియు నొక్క పెట్టగసి నేఱువ భీమనృపాలుధాటికిన్.

అని యుండుటచేతను, ఏఱువ తొండయ నాఱవ విక్రమాదిత్యునికి వేంగిరాజ్యమును జయించుటకు ఏఱువ భీమునితోకూడ పోయి శక

---

* Telingana Inscriptions.

చాళుక్యశాసనములు 88

1043 నాఁటికి గ్రామార్ధ్యాంశముగ పోయెనని యూహింపవలనువడు చున్నది.

వేఱొక విషయమువలనఁగూడ ఏఱువత్రోండ్లయు తన ప్రభుసేవలో నిమగ్నుఁడై, విక్రమాదిత్యునిపై నెదురుతిరిగి స్వతంత్రింపఁ బూనిన సామంతులను శిక్షించుచుఁ దన ప్రాణము పోఁగొట్టుకొనినట్లు మనమూహింపవచ్చును. వర్ధమానపురాధీశ్వరుఁడైన గోన గన్నయరెడ్డిగారి రాజ్యరక్షకులైన విఠ్ఠలనాథభూనాథుఁడు, ఆదవని, తుంబుళము, మానువ మొదలగు దుర్గములు సాధించి శక 1217లో రాయచూరుదుర్గ నిర్మాణము చేయుసందర్భమున నిచ్చిన శాసనములో గోన గన్నయరెడ్డియొక్క బిరుదావళులలో "ఏఱువత్రోండ్ల గోధూమఘరట్టన ఘరట్ట" అనిగలదు. రాయచూరు శాసనము ననుసరించి శక 1217 నాఁటికింకను గోన గన్నయ జీవించియున్నట్లగపడుచున్నది. అందాతఁడు కాకతీయకటకసన్నాహుఁడనియు, చోళజగజాళ వీరకాంతికాలుఁడనియు, కోనగిమైలి తలగొండుగండఁడనియు, ఉప్పలసోముని తలగొండుగండఁడనియు, పండిభూపాలుని తలగొండుగండఁడనియు, అక్కినాయకుని తలగొండుగండనియు, కందూరి కేశినాయునితలగొండుగండఁడనియు, ఆపాకభీమనిర్ధూమధాముండనియు, "ఏఱువత్రోండగోధూమఘట్టన ఘరట్టుఁడనియు, కోటపెర్మాడిరాయకంఠాభరణచూఱకాఱుండనియు, చోడోదయ పట్టసూత్రతురంగాపహారుండనియు, రుద్రదేవ దక్షిణభుజదండుఁడనియు, మొదలుగాఁగల యనేక బిరుదావళులతో సభివర్ణింపఁబడెను.

ఈ గోన గన్నారెడ్డి రంగనాథరామాయణమును రచించిన గోన బుద్ధారెడ్డి తండ్రియగునేమో కొంచెము విచారింపవలసి యున్నది. ఉత్తరరామాయణమును ద్విపదగా రచియించిన కాచవిభుఁడును, పిన విఠ్ఠలభూపతియును తమగ్రంథములలోఁదమ తాత గోన కోట గన్నక్షితీం

4 ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక సంపుట VI పుట 6.

ద్రుఁడనియు, తండ్రి బుద్ధరాజనియు వ్రాసియున్నారు. రాయచూరుశాసనమందలి విఠ్ఠలనాథుఁడును, ఉత్తరరామాయణగ్రంథకర్తయు నొకఁడేయని యూహించుకొనినచో గోన గన్నయరడ్డియు, గోన కాటగన్నక్షితీంద్రుఁడును నొకరేయని భావింపవచ్చును.

గోన గన్నారెడ్డి బిరుదావళులలో 'కాకతీయ కటకసన్నాహుఁ'డనియు, 'రుద్రదేవ దక్షిణభుజదండుఁ'డనియు నుండుటచేత నతఁడు కాకతీయుల దండనాథులలో నొకఁడనియు, రుద్రునకో, రుద్రమకో, ప్రతాపరుద్రునకో ముఖ్యసేనానాయకుఁడనియు, తేటపడుచున్నది. రాయచూరుశాసనము క్రీ॥ శ॥ 1295 నాఁటిదగుటచేతను, ఆనాఁటికింకను గన్నయరడ్డి బ్రతికియున్న ట్లాశాసనమువలననే తెలియుచుండుటచేతను, క్రీ॥ శ॥ 1195 లో మరణించిన కాకతి రుద్రునకు 'దక్షిణభుజదండుఁ'డై యుండఁజాలఁడు. కాన నీతఁడు రుద్రమదేవికో, ప్రతాపరుద్రునకో దండనాయకుఁడై యుండియుండును.

ఇతని బిరుదావళులలో నొకటియగు 'ఏఱువతొంట గోధూమ ఘట్టన ఘరట్ట' అనుదాని ననుసరించి మన కీతఁడు చోళవంశీయుఁడగు ఏఱువతొణ్డమును జయించినట్లు తెలియుచున్నది. కాని యాబిరుదము నీతని పూర్వులది కాని యీతనిది కాదు. ఏలయన క్రీ॥ శ॥ 1121 లో నున్న ఏఱువతొణ్డమును 174 సంవత్సరముల వెనుక 1295 లో నున్న గోన గన్నయ్య జయించుట సంభవము కాదు. కాకతిరుద్రుని కాలముననో రెండవప్రోలుని కాలముననో సామంతుఁడుగానుండియుండిన గన్నయ్య తండ్రితాతలలో నొకరు పశ్చిమచాళుక్య చక్రవర్తియధికారమును వేంగిలో స్థాపింపఁబూనిన ఏఱువతొణ్డమును జయించియుందురు. లేనిచో, గోనగన్నయ బిరుదావళులలో 'ఏఱువతొంట గోధూమఘట్టన ఘరట్ట'యని యుండియుండుట, సంభవింపదు. ఏఱువతొంటని మరణము, ఆఱవ విక్రమాదిత్యుని మరణానంతర మాంధ్రదేశములో జరిగిన సామంతమాండలికుల స్వతంత్రరాజ్యస్థాపనా ప్రయత్నఫలితమై యుండనోపు.

దేసూరి రెడ్లు.

నేలటూరు వెంకటరమణయ్య-మద్రాసు యూనివర్సిటి.

ఈక్రింది వీనమాలిక మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోని మెకంజీగ్రంథావళియందలి 15-4-3 వ నంబరుగల గ్రంథమునుండి సంగ్రహింపఁబడినది. ఇది దేసూరిరెడ్ల పరాక్రమమును దెల్పుచున్నది. శ్రీ విష్ణుదేవుని పాదమునందుఁబుట్టి గంగకు సైదోడని పేరొందిన పంటవంశమునఁ బేఁట యెల్లన్న యను నాతఁడు జనించెను. అతనికి అయ్యన్న, కృష్ణప్ప, వీరప్ప, నాగన్న, గంగన్న, రంగప్పలను నార్గురు పుత్రులు గల్గిరి. వీరిని వీరిమేనమామయగు దేవారెడ్డి చెన్నారెడ్డి పెంచెను. ఈ సహోదరులలో నాగన్న బహుశూరుఁడు. అతఁడు చెంజిపురి బయళ్ల జరిగినయుద్ధమున శత్రువులతోఁ బోరి వీరస్వర్గమును చూఱగొనెను. గంగన్నపై వచ్చు విద్వేషులకు మాఱ్కొడ్డి పొడిచి జయముఁగొనెను. కద నహాంపీకులనఁదగు గంగన్న రంగప్పలు దనకు భక్తితో సేవఁజేయుచుండఁగాఁ జెంజికి హృదయశల్యమునుబోలి దేసూరికోటయందు, కృష్ణప్ప రాజ్యము సేయుచుండెను.

అంతట ఖాన్‌ఖానుఁ డాగ్రహపరవశుఁడై నవాబుపై దండెత్తిపోయి గండికోటను ముట్టడించెను. అతనికోప మంతట శాంతి నొందదాయెను. 'అక్కడిఘుడికోటలా లాక్రమింపుము' అని చెంజిదుర్గాధిపతియగు నంబారుఖానునిపేర తాకీదంపెను. ఆతాకీదును జదువుకొని యంబారుఖానుఁడు దనక్రిందుసర్దారులగు మురార్జల్లి, బాహోజీమహిపతిరావు, బాజఖాను, మహమ్మదుఖాను, కైరాతఖాను మున్నగువారినిఁ బిలిచి గడిసీమ లన్నిటినిఁ గట్టుఁడు' అని సెలవు పెట్టెను.

వారును వెంటనే సేనాసమన్వితులయి బయలువెడలి మొదట మటముకోట నాక్రమించి యచట క్రూరుఁడును నిర్భయుఁడును నగు దుర్గోజిఖండితుని తానె ముంచిరి. అచటినుండి బయలుదేరి యలకోట తెల్నాటికోటలను ముట్టడించి కైవసముఁజేసికొని యందు దాదార రానెను (?) తానె ముంచి కంచి కరుగుడిపాళెము మొదలయిన స్థలముల నాక్రమింప నుద్యమించి యటు దమసేనావాహినిఁ ద్రిప్పిరి. మురారిజుల్లియును, శాలోజియహిమతిరాయఁడును అయ్యవారిపురము పేఁటలు గాల్చివేసి యచటినుండి కంచిపై నెత్తి జగడమిచ్చి ప్రజలను బాధఁబోలిరి. రాత్రివచ్చి కంచిని ముట్టడివేసిరి.

అప్పుడు కృష్ణప్పరెడ్డి తన్నేలిన దామెర వెంకటప్పనాయుని విభవము నుద్ధరించుటకు సమకట్టి, దామెర అంకప్పనాయుని యనుమతిఁగొని శత్రువుల నిర్మూలింపఁదొడఁగెను. మొదటఁ దనయునికిపట్టయిన దేసూరికోటను గాపాడుటకై తన పినతండ్రియైన పెదకృష్ణారెడ్డిని, అల్లుఁడగు దేవారెడ్డి, పెద్దన మొదలగు శూరుల నందు నిల్పెను. సైన్యముతో బయలువెడలి మధురాంతకముపై కూచిచేసి జయముఁగొనెను. తరువాత మటముకోటపై దండయాత్రసాగించి మహాఘోరయుద్ధమున శత్రుసంహారముగావించి, దుర్గోజిని వధించెను. అతని డాలుడమాలను గుఱ్ఱములు మొదలగు వస్తువాహనమంతయుఁ జూఱఁగొని చెంజిపై నడచి యామార్గమును ముట్టడించెను. లక్ష్మీపురము మొదలైన పేఁటలఁగాల్చెను. చెంజి లగ్గల కెక్కి వీథులఁద్రొచ్చి యచ్చటి గుఱ్ఱములను విడిపించెను. అంబారుఖానుఁడు దీనుఁడై చేయునదిలేక యూరకయుండెను. తక్కిన సర్దారులు పాఱిపోయిరి.

దామెర వెంకటప్ప కృష్ణారెడ్డి పరాక్రమమును మెచ్చుకొని యాతని తమ్ముఁడగు రంగప్పను వెంటఁబెట్టుకొని నబాబుగడ కేఁగి యాతనికిఁ గృష్ణారెడ్డియొక్క విజయముల నెఱింగించెను. నవాబు సంతసించి పెక్కు బహుమానములను రంగప్పచే నిచ్చి పంపెను.

ఇది యీ సీసమాలికయందలి యితివృత్తము. ఇందు వర్ణింపఁబడిన యుద్ధ మెచ్చట నేకాలమున నడిచెనో, ఇందు పేర్కొనఁబడిన స్థలము లెచ్చటివో, పురుషులెవ్వరో, వారేకారణమునఁ బోట్లాడిరో కనుఁగొన వలసి యున్నది,

యుద్ధకారణము.

క్రీ. శ ౧౬౪౦ వ సంవత్సరముతో విజయనగర సామ్రాజ్య మంతరించినది. రాయ రాజ్యమును తురకలు పంచుకొనిరి. తూర్పుభాగమును గోల్కొండసుల్తాను స్వాధీనపఱచుకొనెను. పశ్చిమభాగమును బిజాపుర సుల్తాను స్వవశముఁ గావించుకొనెను. ఈ రెండు తురక రాజ్యములకును నడిమి యెల్ల దక్షిణమున చదరంగపట్టణమునుండి యుత్తరమున గుంటూరువఱకును వ్యాపించియుండెను. ఇప్పటి గుంటూరు కడప నెల్లూరు చిత్తూరు చెంగల్పట్టు జిల్లాలును, కర్నూలు జిల్లాలోని నంది యాలపట్టణమునకుఁ బూర్వభాగమునందలి తాలూకాలును అనంతపురము జిల్లా పూర్వభాగమును ఉత్తర ఆర్కాటు జిల్లాలోని విశేష భాగమును గోల్కొండ సుల్తానుకుఁ జెల్లుచుండెను. దీనికిఁ బశ్చిమదక్షిణములనున్న రాజ్యమంతయును బిజాపురపు రాజ్యములోనికి నణఁకువ యైయుండెను. ఇట్లీ తురకరాజులు రాయరాజ్యమును బంచుకొన్నను పొందుకుదరక నొండొరులతో వారు సర్వదా పోట్లాడుచుండిరి. తత్కారణమున కర్ణాటకమున బిజాపుర గోల్కొండ పాదుశాహుల ప్రతినిధులెల్లప్పుడును గయ్యమునకుఁ గాలుద్రవ్వుచుండిరి. ఈసీసమాలిక యందు వర్ణింపఁబడిన యుద్ధము పై కారణమువల్లఁ బొడమినదే.

ఇందు పేర్కొనఁబడిన నబాబు ఖాన్ ఖానులు గోల్కొండ బిజాపుర పాచ్చాహుల ప్రతినిధులు. నవాబని చెప్పఁబడినాతఁడు సుప్రసిద్ధుఁడైన మీర్ జుమ్లా. అతఁడు గోల్కొండసుల్తానుగారి ప్రతినిధి. అతని సంపూర్ణనామము నబాబు సయ్యదు హాసన్ మహమ్మదు మీర్ జుమ్లా.

గవలానామితి రేఫలోపే మస్యగత్వే శేషాదేశస్యేతి ఆదేశస్య ద్విత్వే 'అగ్గ' ఇతిస్థితే 'వర్ణలోపాగమాశ్చేతి బహవ స్సంతి తద్భవే" ఇత్యత్వ... ...ప్రాప్తయోః అగ్గువ ఇతిస్థితం. ఇతితద్భవప్రక్రియా సర్వం సమాప్తం.

29. ఆంధ్రకౌముది 16

గణపవరపు వేంకటకవి విరచితము. ఈతఁడు రచియించిన 'లక్షణశిరోమణి' యను సుగ్రంథములోని మూఁడవ యుల్లాసమే యీ యాంధ్రకౌముది. ఈప్రతిలో 'చింతామణి' మున్నగునవిగలవు* వ్రాఁతమంచి ది. తప్పులంతగ లేవు. గ్రంథపాతము లేదు. పత్రములు మంచిస్థితిలోనున్నవి.

ప్రారంభము :—

క. శ్రీభామానరోక్తి క
ళాభవ నిజమందహాస భాగధగశ్రీ
శోభిత శుభతత్కాచకుం
భాభోగకలాస వేంకటాచలవాసా.

అవధింపుము :—

సీసమాలిక :—

సీ. శ్రీకరమ్ముగను సంస్కృతమునకును బ్రాకృ
తమునకుఁగల లక్షణములు చెప్పి
తెలుఁగున నానావిధమ్ముగ లక్షణముఁ జేయ,
రామస్కాందిము నేరమ్ము గాను
తొల్లిటి సుకవుల కెల్లను ననుధన్యుఁ
గావించు తలఁపింతె కాని యనుచు
కుకవిజనాజ్ఞాన ఘోరాంధతమసము
పోఁగొట్టఁగల్గుఁ గౌముదివిధాన...

---

* మా. ష. పు. భాం. మూఁడవభాగము వ్యాకరణగ్రంథములు. పు 1-8 సంపు

ప్రబంధరాజ వేంకటేశ్వర విలాసమును రచియించిన కవియాతఁడే.

ఈ కౌముది పరిషత్తునందు ముద్రితమయినది. విశేషము లట నరయునది.

30. ఆంధ్రకౌముది 31.

పరిషత్పుస్తక భాండాగారము మూఁడవభాగమున 6-8పుటలలో నీప్రతినిగూర్చి విపులముగ వ్రాయఁబడినది. అందలి మూఁడవయుల్లాస మేయిది. కావున నటఁ జూచునది.

31. ఆంధ్రకౌముది 133.

సంస్కృతముతోడను, తెలుఁగుతోడను గూడినది. 17 పత్రములుగలది. వ్రాఁత బాగుగ లేదు. తప్పులంతగ లేవు. వ్రాయసగానిపేరుగాని, కవిపేరుగాని తెలియరాదు. సూత్రములు వృత్తి సంస్కృతభాషను, ఉదాహరణములు తెలుఁగునను వ్రాయఁబడినవి. పత్రములు శిథిలములు-క్రిమిదష్టములును.

గ్రంథారంభము:—

శ్లో. శ్రీమచ్ఛంకర మానమ్య నారాయణమునిం గురుం
కుర్మస్సుకృత్య? తా మాంధ్రకౌముదీం జ్ఞానసిద్ధయే
అదావర్ణవివేకః. అః ప్రీతింతనుతే నిషేమురా......నబ్రూతే
యభ-మాకారః. అకారోహర్షం. క్రోవిద-క్రోధాదివాచకోన
చేత్. ఇకారాది చతుష్కం తుష్టిమనోరథమూలం భవేత్.

ఇందు-వర్ణశుభాశుభవిచారము గణశుభాశుభఫలవివేకము. రేఫ రకారనిర్ణయము, యతిప్రాస ప్రకరణములును గలవు.

తుదిభాగము.

అథద్విప్రాసః:—

స్థానే ద్వివర్ణా చరణ చరణయోః
నియమేషు యథాపూర్వా ద్వౌ వర్ణౌ స్థాచేత్ స......

అథబిందుప్రాసః:—

నియమవర్ణపూర్ణబిందుః స్యాత్. పద్యస్య యథాపూర్వక్రమేణ నియమస్థితో వర్ణః పూర్ణబిందుశ్చేత్సోఽపి బిందుప్రాసః. ఇతిప్రాసప్రకరణం సంపూర్ణం.

తుదిని రెండుపత్రములలోఁ గొన్ని స్తోత్రశ్లోకములు గలవు.

32. ఆంధ్రశబ్దచింతామణి - సంస్కృతవ్యాఖ్యానము.

ఇందు 46 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనే యున్నది. తప్పులంతగ లేవు. పత్రము లటనటఁ గ్రిమిదష్టము లయినను మంచి స్థితిలో నున్నవి. వ్రాయసగానిపేరు తెలియరాదు. తొలుత 5 పత్రములు చింతామణి కారికలును, ఆవెనుక 34 పత్రములు చింతామణి కారికలకు సంస్కృతవ్యాఖ్యానమును, పిమ్మట 8 పత్రములు వివిధవిషయములును గలవు. టీక రచియించినవా రెవరో సరిగాఁ దెలియవచ్చుట లేదు. తుదినిమాత్రము "బాలసరస్వతీయ టీకాసహితాంధ్రశబ్దచింతామణి స్సమాప్తః" అని కలదు. ఇంతమాత్రమున నిది బాలసరస్వతి రచియించిన టీకయనుటకు వలనుపడకున్నది. ఏలయనఁ బ్రారంభమున అప్పకవినిగూడ నీతఁడు స్తుతించినాఁడు. కావునఁ దరువాతివా రెవరో యీటీకను రచించి బాలసరస్వతి రచియించినట్లు దెలుపుటకై తుదినిట్లు వ్రాసినారేమో? కాని యుదాహరణములు, విషయమును ముద్రిత బాలసరస్వతీయమునకుఁ జాలవఱకు సరిపడియున్నవి. విమర్శకు లిందలి యథార్థమును నిర్ణయించెదరుగాక.

ప్రారంభము:—

నమస్కృత్వాన్నపాఖ్యార్య మథర్వణవిపశ్చితమ్
తథైవాప్పకవిం చాంధ్రసూత్రవ్యాఖ్యా విరచ్యతే.

విశ్వేతి-కవయతీతి కవిః తస్యకర్మ కావ్యం. పంకజాదివత్ యోగరూఢత్వాద్రస సోల్లసిత శబ్దార్థాత్మకమేవ న కర్మమాత్రమ్. తత్కావ్యం విశ్వశ్రేయః ప్రపంచశ్రేయస్కరం భవతి. సారోపలక్షణయా అవ్యభి

చారేణ కార్యనిష్పాదకత్వం ధ్వనితమ్. ఏతేన సకలజనానాం ధర్మాద్యఖిలపురుషార్థప్రదమితి తాత్పర్యమ్.

తుదిభాగము:—

అత్వాదీతి:—తత్సమానామివ తత్సమక్రియాణామివ దేశ్యానాం క్రియాపదానాంచ అత్వాదికార్యం స్యాత్. వ్యతిరేకాదా భావిసీత్యాది సూత్రేణ విహితాకారాదికార్యాణి తత్సమక్రియాణామివ దేశ్యక్రియాణామపి భవన్తీత్యర్థః. ఉదాహరణం తత్ర తత్రోక్తమ్. పురుషేషు, వర్తమానార్థప్రభృత్యర్థేషుచ, ఏకవచనప్రభృతివచనేషుచ వర్ణాగమో విశేషతయా భవతీత్యన్వయః. యథా:—ఉన్నాఁడు, రాఁడు, రావించె, కాఁచె, కావఁడు, పోయె, పోతివి, పంపె, చనియె, చనితివి, వినియె, వింటి, అయితిని, కాఁడు, కమ్ము, కావించె, చూచున్, చూడఁడు, ఇత్యాదయః.

పిమ్మట గోమూత్రికాబంధము మున్నగునవి చిత్రములతోపాటు చిత్రింపఁబడినవి.

33. ఆంధ్రశబ్దచింతామణి-తెలుఁగుటీక.

ఇది 28 పుటలుగల కొండపల్లి పీచుకాగితపుప్రతి. శ్రీమహారాజావారు పరిషత్తునకొసఁగినది. వ్రాఁతతీరు బాగుగనేయున్నది. తప్పులంతగ లేవు. టీకవ్రాసినవారెవరో తెలియదు. వ్రాయసగానిపేరు తెలియరాదు. పత్రముల తుదలు తునిఁగిపోయినవి. తొలుత నాలుగుపుటలు లేవు. 'యరలవసహాళం తు హల్వర్గః' అనుసూత్రము టీకతో నారంభమయినది. అది మొదలు అజంతపరిచ్ఛేదమునందలి 'టాదిః భక్త్యాదిన్తే త్యేకే' అనుసూత్రము టీక తుదివఱకు నింకవ్రాయఁబడినది.

ఆరంభము:—

హల్వర్గః-హల్ =హల్లుల యొక్క, వర్గః=సముదాయము. అనఁగా దేశ్యతద్భవాత్మకమయిన యీ యాంధ్రభాషయందుఁగల ముప్పది యాఱువర్ణంబులలో హ్రస్వదీర్ఘభేదమువలన రెండువిధములయిన-అ,

ఇ, ఉ, ఎ, ఒ, లును, ఐకారౌకారములును, పూర్ణఖండబిందువులును, ఈపదునాలుగచ్చులు దంత్యతాలవ్యభేదమువలన రెండు విధములయిన చకారజకారములును, కగటడణ తదన ఫబమ యరలవ సహళములును నీయిరువదిరెండు హల్లులని తాత్పర్యము.

తుదిభాగము:—

టాదిబిభక్తౌ నిత్వేత్యేకే-టాదిబిభక్తౌ=తృతీయైకవచనము, ఆది=మొదలుగాఁగల విభక్తౌ=విభక్తి పరమగుచుండఁగా నిః=న్యాగమము, నేతి=లేదని, ఏకే=కొందఱు. అనఁగా-టాదివిభక్తిపరంబగునపుడు న్యాగమంబులేదని కొందఱందురని తాత్పర్యము. రాముచేతన్-రాముకొఱకున్ ఇత్యాదులు.

34. హరికారికావళి 4678.

శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారిచే రచింపఁబడినది. ఇందు 54 పత్రములు గలవు. క్రమముగ-10 పత్రములు హరికారికావళి, 34 పత్రములు ఆంధ్రశబ్దచింతామణివృత్తిజ్యోత్స్న-10 పత్రములు హరిమీడేస్తవమును గలవు.

కారికావళిప్రారంభము.—

పరిభాషాప్రకరణము.

శ్లో. సిద్ధిస్సంస్కృతశబ్దానాం భవేత్పంచాశదక్షరైః
ద్విధాక ఏవోఽనుస్వారో విసర్గ ష్షోడశ స్వరాః. ౧
స్పర్శా అంతస్థ ఊష్మాణ శ్చతుస్త్రింశ ద్ధల స్స్మృతాః
ప్రాకృతానాంచ సిద్ధిస్స్యాత్ తే చత్వారింశదక్షరైః. ౨

ఈరీతి కారికలు 226 గలవు

ఇందలి పరిచ్ఛేదములు.—

1. పరిభాషా 2. సంజ్ఞా 3. సంధి 4. అజంత 5. హలన్త 6. ఆచ్ఛిక 7. కారక 8 సమాస 9. తద్ధిత 10 క్రియా 11. కృదంత 12. ప్రకీర్ణపరిచ్ఛేదములను నివి.

తుదిభాగము.—

శ్లో. యువలా లఘువో౽లఘువ స్సిన్నహ్యంతి నరా తథా లరో రేఫః
అన్యే విశేషవిషయా శ్చార్యవ్యవహారసరణితో జ్ఞేయాః.

ఇతి ప్రకీర్ణ పరిచ్ఛేదః.

ఆంధ్రశబ్దచింతామణి వృత్తిజ్యోత్స్న.

కృష్ణమూర్తిశాస్త్రిగారు కారికావళిని దాము రచించినట్లు దెలుపలేదు గాని యీ చింతామణి వృత్తిజ్యోత్స్నను దాము రచియించినట్లు దెలుపుచు గ్రంథారంభమున శ్లోకముల రచియించినారు కారికలు మాత్రము వెనుక దెలిపిరి లేదు. టీక సంస్కృతభాషను, ఉదాహరణములు తెలుఁగుభాషను గూర్పఁబడినవి.

ఆరంభము:—

౧ శ్రీసతీస్తన శైలాగ్రవాస ప్రత్యగ్రవాదం
కంచన ద్విజరాజాబ్యం కమలాశ్రిత మాశ్రయే
౨. శ్రీమత్కదంబవర్యస్థిరలసదైశ్వర్యయుక్తి రజయత్.
ఆనగాలగోత్రధర్మా స్ఫురిత శ్రీకాళహస్తి ధరణీశః.
3. శ్రీమదవ్వరదామరకుల కులధామాదరరామ సూక్తిశ స్సో౽హం
సుమతి ర్వృత్తి ర్నాన్నసూత్రాణాం కృష్ణమూర్తి రిహకుర్వే.
౪. అతులా మత్కృతి స్సేయ మభ్రాంతవినుతాకృతిః
దిగంతవ్యాపినీ జ్యోత్స్నా ధినోతు రసికావళిం.
౫. మాత్సర్యమలిన వృత్తీ నతాన్యర్య మదీయకృతి రియం వృత్తిజ్యోత్స్నా. లోకానివ సవివేకాన్ లోకా నిహ రంజయతి చకోరానా.
౬. జయతిసకలవిద్యాజన్మభూమి ర్జగత్యాం
జనితసరసచేత స్సంభ్రమా సాధ్యభాషా
తదనుసరణ లీలాదత్త హీత్కామనీషా
తరళయతిచ శీర్షం తావదే వాంధ్రభాషా.

౭. శ్రీరామాయణభారతాది వచనోదారార్థ వల్మీకభూ
పారాశర్యముఖాన్ప్రణమ్య కవితాధారా నిదానీంతనాన్
ధీరానన్తరమిత్రపాత్రపదవీమారా నతీవాదరా
దారాధ్య ప్రకృతార్థసార్థఘటనాచారాయ సమ్యగ్యతే.

౮. యే కేచన ప్రకృతిమత్సరిణో మదీయ
గ్రంథం సందర్భమపి సంప్రతి దూషయన్తి
బుధ్వాపి సాధ్విదమితి స్థితి మత్యజన్త
స్తేఽపీహ భూతకవితుల్యతయా ప్రణమ్యాః.

తుదిభాగము:—

శ్లో. సర్వత్ర నప్రమితః క్త్వార్థే వ్యతిరేకేతు వాభవేత్
ఉత్తరస్య కొనే ర్ధాత్రోః క్వంబుధాః కేచిదూచిరే.

వ్యా. ఇక్కర్జము ఁరించి యేగుము. రొక్కమిచ్చి వెడలుము. ఓర్వకనుండెడి. ఓర్వకుండెడి ఊఁతనక నడఁలో వేటాడె. గబ్బిమరుఁ డానఁబెట్టక గొబ్బునపైఁబడును. తమ్ములఁదీసుక వచ్చితి. పత్తే-అసఁబెట్టుకొని, తమ్ములఁదీసికొని ఇత్యాది.

శ్లో. యవలా లఘవోఽలఘవ స్స్నుహ్యంతి నలా తథాలకో రేఫః
అన్యే విశేషవిషయా శ్చార్యవ్యవహార సరణితో జ్ఞేయాః.

ఇతి ప్రకీర్ణ పరిచ్ఛేదః.

శ్లో. శిష్టాస్యవాయుజలనిధిజనిత శ్రీకృష్ణమూర్తి కృతిచంద్రః
వ్యతనోద్విద్వచ్చేతఃకువలయసంమోద దాయినీం జ్యోత్స్నాం.

శ్రీలలితార్పితా భవతు.

శ్రీకృష్ణమూర్తి రచితా వృత్తి రియం నన్నయార్య సూత్రాణాం
జ్యోత్స్నా సతతం వసతా దాచంద్రార్కం కవీంద్రరసనాసు

"నలనామసంవత్సర వైశాఖ శు ౩ శుక్రవారం మల్ల సూరయ్య"
అని తుదినిగలదు.

35. హారికారికావళి-ఆంధ్రశబ్దచింతామణి వృత్తిజ్యోత్స్న 49.

పై మాతృక కిది పుత్రిక. 41 పుటలుగల కాగితపుప్రతి. క్రొత్త పల్లి సూర్యరావుగారిచే వ్రాయఁబడినది. వ్రాఁత చక్కనిది.

36. కావ్యాలంకారచూడామణి. 75.

విన్నకోట పెద్దనకవి విరచితము. ఇది 76 పత్రములుగలది. వ్రాఁతమంచిదిగాదు. తప్పులు మెండు. లిపి కన్నడమోడినున్నది. వ్రాయసగానిపేరు గానరాదు. తొలిపత్రము లేదు.

గ్రంథారంభము:—

అభ్యుదయపరంపరల కకంపితస్థితి నానతిల్లునట్లుగా మద్వచోర
చనీయంబగు కావ్యాలంకారచూడామణి యను నలంకారలక్షణంబునకు
ప్రథమావతరణం బెట్టిదనిన.

ఇది మొదలుగఁ దొమ్మిదవయాశ్వాసము తుదివఱకు నిండు వ్రాయఁబడినది.

తుదిభాగము—తరళ.

బిరుదమిత్రుఁడు భిన్నశత్రుఁ డుపేంద్రపుత్రుఁడు యామినీ
శ్వరకులేశుఁడు మాఁవేశుఁడు వాహినీ... ... ...
... ...కాముఁడు పూర్ణసోముఁడు కీర్తులన్.
పరఁగుచుండెడ నాసుధాకర భానుతాకరవిక్రుతిన్.

ఇతి శ్రీమదుమారమణ చరణారవిందవందన గోవిందామాత్యనందన వివిధ... ...యనామధేయప్రణీతంబైన కావ్యాలంకారచూడామణి యనునలంకారశాస్త్రంబునందు సంధ్రభాషావిశేషసంధి సమాసాదినిరూపణలక్షణస... ...ల్లాసము.

37. కావ్యాలంకార చూడామణి 871.

విన్నకోట పెద్దనకవి ప్రణీతము. ఇం దుల్లాసములు తొమ్మిదియును సమగ్రముగ వ్రాయఁబడినవి. వ్రాఁతచక్కనిది. తప్పులంతగ లేవు. 90 పత్రములు. అటనటఁగ్రిమిదష్టములు. "సర్వజిన్నామసంవత్సరపుష్య

శు॥ ౮ జయవారం వరకు పూసపాటి రామభద్రరాజుగారి మాతృక క్రమంగా ముష్టి వెంకన్న కావ్యాలంకారచూడామణి కృష్ణార్పణంగా వ్రాసెను" అని తుదినిగలదు.

గ్రంథారంభము:—

శ్లో. శ్రీరాగాస్పదయోః పరస్పరయుజోః శ్రుత్యుత్సవశ్లాఘయోః
రాగాలాపనిరూఢయో ర్యతిగణవ్యాపారపారీణయోః
సారస్యం గిరిజేశయోరివ సదాసంగీతసాహిత్యయో
ర్విద్వద్విశ్రమహేతుకం విహరతాం చాళుక్యవిశ్వప్రభో.

తుదిభాగము:—తరళ
బిరుదమిత్రుఁడు భిన్నశత్రుఁ డుపేంద్రపుత్రుఁడు యామినీ
శ్వరకులేశుఁడు మానవేశుఁ డుపాహిశేశుఁడు విక్రమ
స్ఫురణరాముఁడు నూత్నకాముఁడు పూర్ణసోముఁడు కీర్తిలక్
బరఁగుచుండెడ నాసుధాకరభానుతారకవిశ్రుతిన్.

ఇది శ్రీమదుమామహేశ చరణారవిందవందన గోవిందామాత్య నందన వివిధబుధవిధేయ విన్నకోట పెద్దయ నామధేయవిరచితంబైన కావ్యాలంకారచూడామణి యను నలంకారశాస్త్రంబునందు, (సకం)ధ్ర భాషావిశేష సంధిసమాస దేశీయప్రయోగక్రియాది నిరూపణ లక్షణ సముద్దేశంబులంగల నవమోల్లాసము.

మిగిలినప్రతులందుఁ గానరాని పద్యములొకకొన్ని యీప్రతి యందుఁగలవు. పరిషత్తునందు వెలువడిన కావ్యాలంకార చూడామణిలో వానిని జూడనగును.

38. కావ్యాలంకారచూడామణి 3826.

ఇది 86 పత్రములుగలది. ఈప్రతియందే అహోబలపండితీయ మును గలదు. ఇందలి తొలిపత్రమును తుదిపత్రమును లుప్తములైన వి. మిగిలిన తొమ్మిది యాశ్వాసముల విషయము సమగ్రముగ వ్రాయఁబడినది. వ్రాఁత బాగుగనున్నది. అహోబలపండితీయమును

వ్రాసిన యాతఁడే యీకావ్యాలంకారచూడామణి వ్రాసినవాఁడును.* పత్రములు లటనటఁ దునిఁగినను విషయముమాత్రము లోపింపలేదు. తప్పు లంతగ లేవు.

ఆరంభము:—

క. రతిహాసశోక (క?) రోషము
లతులోత్సాహంబు భయసమాఖ్యజుగుప్సా
కృతివిస్మయ శమములుగా
సతతనవస్థాయిభావ సంపద నొందున్.

తుదిభాగము:—

గీ. తెలుఁగు పలుకులు పునరుక్తిఁ బలుకుచోటఁ
గదిసి రెండవపదమున మొదలివ్రాఁతఁ
దనరు గిత్వంబు ప్రాసంబు దప్పకుండ
వర్ణములు దీర్ఘసూత్రప్రవర్తి యగుచు.

ఈమూఁడు ప్రతులలోఁ గానవచ్చిన పాఠభేదములను పరిషత్పత్త్రిక ౨౮, ౨౯ సంపుటములలో ముద్రించినారము. పాఠకులా పాఠభేదములఁబరికించి ముద్రితప్రతులందలి వ్యత్యాసములను సవరించుకొనియెదరుగాక.

39. కావ్యాలంకారసంగ్రహము 242.

మూర్తికవిప్రణీతము. సమగ్రము. ఇందు 56 పత్రములు గలవు. వ్రాఁత చక్కనిది. తప్పులంతగ లేవు. పత్రములు క్రిమిదష్టములు. గ్రంథపాతములు లేవు. ప్రతి మిక్కిలి శిథిలావస్థలోనున్నది. పాఠములు నిర్దుష్టములు.

* చూ-పరిషత్పుస్తక భాండాగారము. మూఁడవభాగము. ఆంధ్రవ్యాకరణగ్రంథములు. పుట 11-పరిషత్పత్త్రిక సం ౨౯-సం. ౫-౬.

ఆరంభము:—

శా. శ్రీలీలావతి దానవరోమణిసభాసింహాసనస్తంభభా
వేలాభాప్రతిబింబితాంగి యయినన్ వేరొక్క తెందాల్చినాఁ
డాలేయంచుఁ దలంచునోయని యమందానందుఁడై లక్ష్మినే
వేళం గౌఁగిటఁ జేర్చు శౌరి నరసార్వీనాథునిం బ్రోవుతన్.

ఇత్యాదిగా నయిదాశ్వాసములు సమగ్రముగ వ్రాయఁబడినవి.

తుదిభాగము:—

హారహీర సారసారి హారశైలవాసవో
ర్వీరుహాహి హారశేష వేమహాసలాలనా
శ్రీరసారుహాయశస్సుశీలవైరివీరసం
హారసార శౌర్యసూర్యహార్యవార్య సాహసా.

గద్య.

ఇది శ్రీ హనుమత్ప్రసాద లబ్ధకవితాసార సారస్వతాలంకార
నిరంకుశప్రతిభాబంధుర ప్రబంధపఠన రచనా ధురంధర
ప్రబంధాంక వేంకటరాయభూషణ సుపుత్ర తిమ్మరాజ
పౌత్ర...నిరుపమావధాన శారదామూర్తి మూర్తి
ప్రణీతంబైన కావ్యాలంకార సంగ్రహంబను
మహాప్రబంధంబునందు... ... ...సంసృష్టి
సంకర నిర్ణయంబును నన్నది సర్వంబును,
పంచమాశ్వాసము.

40. కావ్యాలంకార సంగ్రహము 257.

ఇది 10 పత్రములు గలది. వ్రాఁత చిన్నదిగాదు. తప్పులు మెండు. పత్రములు శిథిలములు. వ్రాయసగానిపేరు గానరాదు. నాయికానాయకుల లక్షణములు నుదాహరణములు నిందు వ్రాయఁబడినవి.

41. కావ్యాలంకార సంగ్రహము 2968.

ఇందు 24 పత్రములు గలవు. వ్రాఁత బాగుగనున్నది. తప్పులు మెండు. పత్రములు మొదటను తుదిని తునిఁగిపోయినవి. వ్రాయసగాని పేరు తెలియరాదు. అసమగ్రము.

ఈప్రతిలో తృతీయాశ్వాసము పూర్ణముగను, చతుర్థాశ్వాసమునఁ గొంతభాగమును వ్రాయఁబడినవి.

ఆరంభము:—

క. శ్రీరమణీ చరణసేవా
పారాయణ యుభయవంశ పావనలక్ష్మాం
బారచిత భాగధేయ య
పార కృపారస రూటపార్థివవరసా.

గీ. అవధరింపుము లక్షలక్షణము లెల్ల
ననఘ భవదీయ నామధేయాంకితముగ
బహువిధక్తుల నొసరింతుఁ బద్యవితతి
నిచ్చుటఁ బ్రబంధతతివిధం బెట్లటన్న.

తుదిభాగము.—

క. శ్రుతికటువులైన పదములు
కృతిపరమములనఁగఁ జెలఁగు క్షితిసంధే
... ...
పతిఁగొల్తు నభీష్టసిద్ధి ఫలముల కనఁగన్.

42. కావ్యాలంకార సంగ్రహము 502.

ఇందు 155 పత్రములు గలవు. తొలుత 131 పత్రములు అయ్యలరాజు రామభద్రకవి విరచితమయిన రామాభ్యుదయము. సమగ్రము. పిమ్మట 24 పత్రములు కావ్యాలంకార సంగ్రహమునందలి ప్రథమ తృతీయాశ్వాసములు. సమగ్రములు. చతుర్థ మసమగ్రము. వ్రాతబాగుగనున్నది. తప్పులంతగ లేవు. రామాభ్యుదయము తుదిని "శా|| ద్రి సం|| వైశాఖ బ|| ౧౦ గు|| (గురువారము) పర్కు-వారణాశి వేంకటేశు రామాభ్యుదయము వ్రాసుకొనెను." అని కలదు. అతఁడే యీసరస భూపాలీయమునుగూడ వ్రాసినయాతఁడు.

ఆరంభము:—'శ్రీలీలావతిదానుణోమణి' ఇత్యాదిగనున్నది.

తుదిభాగము:—

సీ. అక్రమంబు విసంధి ప్రక్రమభంగంబు
పునరుక్తియుతము సంపూర్ణతరము
వాక్యసంకీర్ణంబు వ్యాకీర్ణమధిక ప
దంబు వాచ్యవివర్జితంబు రీతి
న్యూనోపమం బధికోపమంబు సమాప్త
మస్థానపునసమాస మనియతఛందంబు....

43. రసాభరణము. 1781.

ఇది అనంతకవిప్రణీతము. తెలుఁగు అలంకారగ్రంథము. నాలుగాశ్వాసములుగలది. సమగ్రము. ఇందు 32 పత్రములు గలవు వ్రాతచక్కనిది. తప్పులంతగ లేవు. వ్రాయసగాని పేరు లేదు. ప్రతి మంచిస్థితిలోనున్నది. నడుమ రెండుపత్రములు త్రుటితములు.

గ్రంథారంభము:—

శ్లో. శృంగార హాస్యకరుణా రౌద్రవీరభయానకాః
బీభత్సాద్భుతశాంతాఖ్యా రసాః పూర్వైరుదాహృతాః

సీ. చారుశృంగార రసస్థాయి రతియగు
హాస్యరసస్థాయి హాసమరయ
కరుణరసస్థాయి పరగ శోకంబు రౌ
ద్రస్థాయి క్రోధమై తనరు నంత
వీరరసస్థాయి వెలయు నుత్సాహంబు
తలఁప భయానకస్థాయి భయము
ప్రకట జుగుప్స బీభత్సరసస్థాయి
విపులాద్భుతస్థాయి విస్మయంబు
విమలశాంతరసస్థాయి శమమనంగ
నిట్లు నవరసములకు నూహింపఁగలిగి
యంచితస్థాయిభావంబు లతిశయిల్లు
ప్రసవఫలరాసులకుఁ బాదకంబులట్లు.

తుదిభాగము:—

శా. జానొందన్ శకవర్షముల్ బుధుశరజ్యావేందులై యొప్పు న
య్యానందాబ్దమునందు మాఘమున కృష్ణైకాదశీ భానుయు
క్తానామామృతవేళ నీకృతి యనంతాఖ్యుండు సమ్యగ్రస
శ్రీవిందన్ ధ్రువపట్టణాధిపున కిచ్చెన్ భక్తిపూర్వంబుగాన్.

క. తలఁచిన తలఁపు ఫలించును
వెలు లగుదురు శత్రులైన శ్రీలొదఁగూడన్
కలికాల దురితములు తు
ప్పల దూరును ధ్రువపురీశు భాసుర కరుణన్.

గద్య.—ఇది శ్రీవాణీప్రసాదలబ్ధ వాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయ ప్రణీతంబైన రసాభరణంబునందు సాధారణనాయక చతుష్టయంబు తెఱంగును, చతుర్విధ నాయికావిశేషంబును, తత్సఖీభేదంబులును, నాయికా ప్రకరణంబు నన్నది చతుర్థాశ్వాసము.

43. రసమంజరి 165.

గుడిపాటి కోదండకవి విరచితము. ఇందు 95 పత్రములు గలవు. వ్రాఁత బాగుగ లేదు. నడుమఁ గొన్ని పత్రములు లేవు. వ్రాయసగాని పేరు తెలియరాదు. క్రమముగ 71 పత్రములు పదములు తాళములును, 13 పత్రములు రసమంజరియును, 5 పత్రములు ఆంధ్రఛందస్సును, 6 పత్రములు సంగీతవిషయములు గలవు.

రసమంజరి ప్రారంభము :—

శా. శ్రీరంగేశ భుజాంతరాసితమణీ సింహాసనాధ్యక్షయై
స్మేరోల్లాసకటాక్ష వైఖరి జయశ్రీ చింతితాభీష్టముల్
సారప్రౌఢి నొసంగి మద్గృహమునన్ సానందయై యున్న మా
శ్రీరంగేశ్వర ... నాయకి మముఁ జేపట్టు నెల్లప్పుడున్.

క. శ్రీరంగనాయకీకుచ
సారంగమదార్ధపత్ర జయశాసనలే
ఖారుచి భుజాంతరుండగు
శ్రీరంగేశుండు నిష్టసిద్ధు లొసఁగుతన్.

వ. ఇట్లిష్టదేవతాప్రార్థనం బొనరించి కృతిపూర్వంబున మదీయ వంశాను
చరితం బభివర్ణించెద.

గీ. నందవర వంశజలధి పూర్ణేందుఁడగుచుఁ
దనరుపట్టి వసిష్ఠగోత్రమునఁ బుట్టి
బిరుదుగా ఘంటసురధాని పేరుఁ గాంచె
మహిని గుడిపాటి వెంగళమంత్రి ఘనుఁడు

క. ఆ వెంగళమంత్రికి హరి
సేవాపరుఁడగుచుఁ బుట్టె శిష్టజనుల్ సం
భావింప ... ... దల
ధీవరుఁడై యక్కమంత్రి ధీరులు వొగడన్.

క. ఆయక్కన మంత్రింద్రున
కాయత భుజుఁడైన వెంగళార్యుఁడు గలిగెన్

ధీయుక్తిని గురుఁడవ నుతి
సేయుఁగ వేదాంతశాస్త్ర...డగుచుఁ.

గీ. మహితగుణహారి వెంగళమంత్రి శౌరి
శ్రీసతీమణి కెనయైన సింగమాంబ
సతిముదంబునఁ బరిణయంబై వెలింగె
భాసురతరానుకూలదాంపత్యమునను.

క. వాణీ హరిరమణీ శ
ర్వాణీంద్రులకు సాటి వరఘంటాసుర
ధాణీ వెంగళమంత్రికి
రాణియగుఁ సింగమాంబ రమ్యగుణాలిఁ.

క. ఆవెంగళ బుధవర్యున
కావసుధాసదృశసింగమాంబకుఁ గలిగెఁ
శ్రీవనితా మాధవులకు
భావజుక్రియ రంగమంత్రి భావజ్ఞుండై.

సీ. తారతారాధీశ తారహారపటీర
తారకాహీర మందారకుంద
శారద నీరదాపార దైరావత
శారదాంబుద ఘనాసారతుహిన
హరిహారకైరవభా హరిరాజ హరిహయ
సురధునీమాలతీ దరమరాళ
శశికాంతకరదంతశతకోటి డిండీర
కరసుధాసాగర చరమకాల
... ...
చకచక స్ఫూర్తిమెఱయుమ సాంద్రకుముల
... ...
ఘంటాసురధాణీరంగ కరుణాపాంగా!

సంస్కృతలోకోక్తిముక్తావళి.

ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యుఁడు, ఎం. ఏ. కాకినాడ.

పస్పశము.

శ్రీ విజయనగరమహారాజాంగ్లకళాశాలలో నించుమించుగ నర్ధశతాబ్దము ప్రధానసంస్కృతాధ్యాపకులుగను నాంధ్రపండితులుగను నుండి పదులకొలఁది విద్యార్థుల కాంధ్రగీర్వాణభాషావాఙ్మయములఁ గఱపి ధన్యులై, ప్రకృత మెనుబదివర్షములు దాఁటియు వాసనాబలమున సారస్వతసేవావ్యసనమును దొలఁగించుకొనఁజాలక, యింకను ద్రావిడభాషాగ్రథితమగు వైష్ణవదివ్యప్రబంధామృతము నాంధ్రసువర్ణపాత్రమున నింపిన సుగృహీతనామధేయులగు ఉ. వే. శ్రీమాన్ మేడేపల్లి వేంకటరమణాచార్యపాదులవంటి మహామహులు ప్రాతఃకాలతారకల వలె సారస్వతాకాశమున బహువిరళముగాఁ గానవచ్చెదరు. ఆంధ్రగీర్వాణములయందు విద్వత్కవులై, యాంగ్లద్రావిడభాషలలో జితశ్రములై, సంస్థానాస్థానకవీంద్రులైన వీరిపవిత్రనామము నెఱుఁగనివా రాంధ్రవాఙ్మయప్రపంచమున నుండరని చెప్పవచ్చును. వీరు రచించిన 'లౌకికన్యాయవివరణ' మను గ్రంథరాజము నాంధ్రసాహిత్యపరిషత్తువారు 1939 వ సంవత్సరమునఁ బ్రకటించియున్నారు. అందు 232 సంస్కృతలోకోక్తులు, న్యాయములు, ఆభాణకములు వివరింపఁబడినవి. ఇం దింకను జేర్పవలసినవి పరస్సహస్రముగఁ గలవు. ఆచార్యచరణులచరణోపాంతమున గీర్వాణభాషావాఙ్మయముల నధ్యయనము చేసిన శిష్యపరమాణువునగు నేను వారికృతి కనుబంధమును గూర్చి సహృదయలోకమునకు నివేదించుచున్నాను. ఆచార్యులవారికృతిలో నడనడ ముద్రణదోషములు గలవు; కొన్ని యాభాణకములకు సంబంధించినశ్లోకముల

వా రుదాహరింపలేదు; ఆయాలోకోక్తులకుఁ బ్రసిద్ధగ్రంథములలో లభించు నాకరములఁ గొన్నిటిని వా రుల్లేఖింపలేదు. 'ఉజ్జ్వలమతులైన పండితులసన్నిధి నించుకబోధశాలినై' నే నాంగ్లాంధ్రగీర్వాణగ్రంథములఁ బరశ్శతముగాఁ బరిశీలించి, పైలోపలేశముల నా తెలివిమెఱుకలను బట్టి సవరించి, ఆంగ్లాంధ్రముల ననుహావములగు సూక్తుల నుదాహరించెదను. ఈయనుబంధనిర్మాణమున నేఁ బరిశీలించినకృతులలో నొకటి 'సంస్కృతన్యాయములు'— 2 భాగములు. (లక్ష్మీగ్రంథమండలి, తెనాలి, 1939). వీనికి వ్యాఖ్యానము రచించినపండితులు శ్రీ కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి, శ్రీ ఘట్టి లక్ష్మీనరసింహశాస్త్రి యను వారు. వీ రుదాహరించిన కొన్ని వాక్యముల కాకరమే చూపలేదు; కొన్ని చోటుల గ్రంథమును మాత్రము పేర్కొని, యేప్రతిదో, యేప్రకరణమున నేపద్యమో (లేక పుటమో) యుల్లేఖింపక- సురేశ్వరవార్తికము, భాగవతము, శాంకరభాష్యము, కుమారసంభవము, విక్రమోర్వశీయము, మహాభాష్యము- ఇట్లు పేర్కొనియున్నారు. ముద్రాశాలలు లేని ప్రాచీనకాలమునఁ దాళీదళసంపుటములతో గ్రంథవ్యాసంగము చేయు దినములలో నీరీతిగాఁ బ్రమాణముల సరిగా నుదాహరింపకపోవుట యించుక క్షంతవ్యము కావచ్చునేమో, కాని ముద్రణాలయములు గల నేఁడు వీ రిట్లు ప్రమాణముల సమగ్రముగాఁ జూపకుండుట శోచనీయము. ఒక వాక్యము మహాభాష్యములోని దనియో, మహాభారతములోని దనియో వీరు పేర్కొనినచో నాస్థగల మావంటి పాఠకుల కెంత కాలము వ్యయపడి, యెంతప్రయాసపడిన నావాక్య మాయాగ్రంథములలో లభించునో వీ రేమైన నాలోచించియుండిరా? ఒకవేళ ప్రమాదవశమున మహాభారతమనుటకు వారు మహాభాష్యమని యుండిరా, పాఠకుఁడు వ్యర్థముగా శ్రమపడుటయేకాని, యాయాకరము లభించుటయే దుస్తరము. ఇట్లు సరిగా ప్రమాణముల నాకరముల నుదాహరింపని గ్రంథకర్తలను జేకబ్ పండితుఁడు (Colonel G. A. Jacob) తన

'లౌకికన్యాయాంజలి' (౧ భాగము- నిర్ణయసాగరముద్రాలయము, బొంబాయి, 1900 సం.) పీఠికలోఁ తీవ్రముగ నిరసించి యున్నాఁడు.† ఈముక్తావళి సూర్యాలోకభాగ్యము నంది సహృదయకంఠాభరణమగుఁ గాక!

— ౨33 (1) * పంకప్రక్షాళనన్యాయము —

(లౌకికన్యాయాంజలి. I భా. 24. 48. పుట. సంస్కృతన్యాయములు, 47 పు; సంస్కృత లోకోక్తులు, 659 సంఖ్య.)

'అడుసు (బురద) త్రొక్కనేల, కాలు కడుగనేల?' అర్థమనర్థప్రదము. ధర్మకార్యాచరణము కొఱకైనను ధనేచ్ఛ వాంఛనీయము కాదు. ధనసంపర్క మేమాత్రమైనను గీడు నొసఁగుటచే నట్టిధనమును గోరనేల? ఆపదలపాలు కానేల? అను సందర్భమున 'పంచతంత్రము'న (II భా. 165 ప.) నీక్రిందిశ్లోకము గలదు:

'ధర్మార్థం యస్య విత్తేహా తస్యాపి న శుభావహా
ప్రక్షాలనాద్ధి పంకస్య దూరాదస్పర్శనం వరమ్.'—(సుభాషితరత్నభాండాగారము, ౧౭౦ పు. 472 ప. 'వ్యాసముకే')

---

† 'In Taranatha Tarkavachaspati's *Vacaspatyam* we have a list of 151 *nyayas*, popular and technical; but references to works where they are to be found are few and far between, and this considerably lessens their value. Thirty of these were reproduced in V. S. Apte's dictionary, in 1890 but with the same defect. Again in 1875, Pandit Satyavrata Samasrami published a small pamphlet of 36 popular maxims together with a large number of purely technical ones, and professed to give a reference for each of them. But a man who refers you to the *Bhagavata-Purana*, to 'A Comentary on the *Vedanta-Bhashya*' or to 'A Commentary on the *Kavya Prakasa*' and vouchsafes no further information whatever, is a worthless guide; and such mere semblance of guidance deserves nothing but reprobation. One can tolerate ambiguity of this kind in the ancient writings; but in modern times, when printed books of reference abound, such vagueness is inexcusable.'

*ఇట్టి గుఱుతు గల లోకోక్తులు శ్రీ వేంకట రమణాచార్యులవారి 'లౌకిక న్యాయ వివరణము'న లేవని గ్రహించునది.

మల్లినాథసూరి 'ప్రత్యాసన్నే' (౧-4) అను మేఘసందేశపద్య వ్యాఖ్యలో నిట్లు వ్రాసియున్నాఁడు—"దయితా-జీవితాలమ్బనార్థీ సన్ వర్షాకాలస్య విరహిదుస్సహత్వాత్—'ఉత్పన్నప్రతీకారాదనర్థస్య ఉత్పత్తిప్రతిబన్ధ ఏవ వర' మితి న్యాయేన ప్రాగేవ ప్రియాప్రాణధారణోపాయం చికీర్షన్నిత్యర్థః"—(8 పు. వేంకటరాయశాస్త్రిగారి ప్రతి.)

'ప్రక్షాలనాద్ధి...వరమ్' (చూ. రత్నసముచ్చయము, ౬౦ పు, 1111 సంఖ్య; లోకోక్తిరత్నప్రభ, ౪౧ పు, 920 సం; ఆభాణకమాల, ౩౧ పు. 145 సం; సంస్కృతలోకోక్తులు, 730 సం; సంస్కృతలోకోక్తిచంద్రిక, 277 సం.)

బ్రహ్మసూత్రభాష్యము (IV. ౧. 16) పై నానందగిరివ్యాఖ్యలో నీన్యాయము రెండుసారు లిట్లు పేర్కొనఁబడినది:

'అగ్నిహోత్రాదీనా మపి పుణ్యాన్తరవద్వినాశిత్వాత్ పఙ్కప్రక్షాలనన్యాయాపాతా దారురుక్షుణాపి తాని న అనుష్ఠేయాని.'

'ధీనాశ్యానామపి కర్మణాం అనుష్ఠానస్య విదోఽప్యర్థతయా పఙ్కప్రక్షాలనన్యాయానవకాశాత్ పూర్వం జ్ఞానాదనుష్ఠేయాని అగ్నిహోత్రాదీని ఇతి సిద్ధాన్తప్రతిజ్ఞాం వివృణోతి'. పై సూత్రముపై 'భామతి' 'భాష్యరత్నప్రభ'లను గూడఁ జూడఁదగును.

బ్రహ్మసూత్రభాష్యమున మఱియొకచోటఁ గూడ (III. 2. ౨౨)

శంకర భగవత్పాదులు—'ప్రక్షాళనాద్ధి...వరమ్'

అను శ్లోకపాదమును రెండుసారు లుదాహరించి యుండిరి. ఈ భాగముపై వ్యాఖ్య వ్రాయుచు ఆనందగిరి 'పంకప్రక్షాళనన్యాయము' నుమూఁడుసారులు పేర్కొనియుండెను.

పంచతంత్రములోనిదని సామాన్యముగా నెంచఁబడు నీపద్యము మహాభారతమునఁ గూడఁ గానఁబడుచున్నదని 'జేకబ్' పండితుఁడు వ్రాసియున్నాఁడు (లౌ. న్యా. అం. 1. ౪౯ పు.) మహాభారతము నందలి పాఠ మిట్లున్నది.

'ధర్మార్థం యస్య విత్తేహా వరం తస్య నిరీహతా
ప్రక్షాలనాద్ధి పఙ్కస్య శ్రేయో న స్పర్శనం నృణామ్'
—(అరణ్యపర్వ. అ. 49. బొంబాయిప్రతి)

పంచతంత్రపాఠమునే శంకరాచార్యులు స్వీకరించి యున్నారు.

పై లోకోక్తికి సరియగు నాంగ్లలోకోక్తి—

'Prevention is better than cure.'

వివిధవైద్యవిధానములలో సామాన్యముగా రోగనివారకౌషధములు ప్రయోగింపఁబడుచుండును. 'హోమియోపతి' మొదలగు కొన్ని విధానములలో మాత్రము రోగోత్పత్తినిరోధకములగు మందులు వాడుచుందురు. పై లోకోక్తి కిది లౌకికోదాహరణము.

— ౨౩౮. (2) * వర మద్య కపోతః, శ్వో మయూరాత్. †—

రేపు దొరకునన్న నెమలికంటె నేఁడు చేతఁజిక్కిన పావురమైనను మేలే—దీనికనురూపములగు సంస్కృతలోకోక్తులు:

—3. 'వరం తత్కాలోపనతా తిత్తిరీ, న తు దివసాన్తరితా మయూరీ'.—
—(విద్ధసాలభంజిక. ౧ అం. 21 పు)

వేఱొకనాఁడు లభించునన్న యాఁడునెమలికంటె నేఁడు లభించిన తిత్తిరిపక్షి (తీతువుపిట్ట) యే మేలు.

---

†సంస్కృతలోకోక్తులు, 1081 సం; అభాణకమాల, 18 పు. ౬౫ సం; సంస్కృతన్యాయములు, 851 పు; లౌ. న్యా. అంజలి, ౧. 82 పు; లో. ర. ప్రథ, 56 పు. ౧౨౫౧ సం.

— 4. 'వరం సాంశయికాన్నిష్కా దసాంశయికః కార్షాపణః'. —

—(ఆభాణక. ౧3 పు)

సందేహాస్పదమయిన బంగారునాణెముకంటెఁ గర్షమెత్తు తూనిక గల వెండినాణెమైనను సందేహములేనిదగుచో(మాఱునదగుచో)మేలు.

ఇదియు, 'వరమద్య' యనునదియు వాత్స్యాయనుని 'కామసూత్రము'న (౧౯ పు.) నుల్లేఖింపఁబడి యున్నవి.

— 5. 'వరం జీవన్ గర్దభః, న పున ర్మృతో ఘోటకః' —

—(ఆభా. మా. ౧3పు.)

చనిపోయిన గుఱ్ఱముకంటె జీవించిసగాడిద యైనను మేలు.

వీనికి సమానములగు నాంధ్రాంగ్లలోకోక్తులు:

'అరు వాలుకాసులకంటె రొక్కము మూఁడుకాసులు మేలు'

'A bird in the hand is worth two in the bush'.
'To-day is better than two tomorrows.'

— ౨3౫ (6) విక్రీతే కరిణి కిమఙ్కుశే వివాదః ? † —

గొప్పవిలువగల యేనుఁగునే యమ్మివేసి కొలఁదివెలగల యంకుశము నీయు నని పెనఁగులాడుట యేల ?

'గుమ్మడికాయ పోవుచుండ నూరుకొని, ఆవగింజలు పోవుచుంటె నట్టె పట్టి చూచెనఁట.'

'Penny-wise and pound-foolish'.

పైలోకోక్తి సమస్యగా గ్రహించి యెవరిచేతనో యీక్రిందిపద్యములు రచింపఁబడెను.—

అ. 'కాన్తారే భుజబలిమిరే భుజఙ్గమేభ్యో
నో భీతా, న చ గణితా మహాపగాపి,
కిం బాలే! కలిమి భయం మదఙ్గసఙ్గాత్, విక్రీతే.' (స. ప. మా. 61 పు. ౨౯)

† లౌ. న్యా. వి. 110 సం. 3౭పు; సం. న్యా. 3౫౧పు; స. ప. మా. 61 పు. ౨౯—3౧ శ్లో; రత్నస. 1502సం. ౭౧పు; సం. లో. 1049 సం ౧౬౨పు; లో. ర. ప్రథ. 1288 సం. ౫౭ పు.

(జారిణిని గూర్చి విటుని వాక్యము—పిల్లా, ఈ యామినిలో గాఢాంధకారమున, పాములు మొదలగు క్రూరజంతువులకును భయపడక, మహానదిని గూడ నవలీలగా దాఁటిన నీవు నాశరీరసంగమున కేల జడిసెదవు? ఏనుఁగు నిచ్చి యంకుశము కొఱకా పీకులాట!)

అ. "సౌమిత్రి ర్వదతి 'విభీషణాయ లఙ్కాం
దేహి త్వం భువనపతే! విహాయ కోశమ్'
ఏతస్మిన్ రఘుపతి రాహ వాక్యమేతద్, విక్రీతే." (స. ప. మా. 61 పు. 3౦)

(శ్రీరామునితో లక్ష్మణుని వాక్యము- 'జగత్పతీ, ధనాగారము మాత్రము తీసికొని, తక్కినలంకారాజ్యమును విభీషణున కీయఁదగును' — అనఁగా రాముఁడు 'ఏనుఁగు నిచ్చివేసి యంకుశముకొఱకుఁ బెనఁగులాట యేల' యని నఁట.)

ఇ. 'సంపీతేఽధరమధుని, స్తనే గృహీతే
సంజాతే గతవసనే తథోరుయుగ్మే
కిం నీవీగత మబలే! రుణత్సి పాణిం, విక్రీతే.' (స. ప. మా. 61 పు. 3౧)

(ప్రియురాలినిగూర్చి ప్రియుని వాక్యము—అధరమధు వాస్వాదింపఁబడె, స్తనగ్రహణము చేయఁబడె, జఘనము విగతవసనము కాఁగా, నిఁక నబలా! నీవియొద్దకుఁ జేరిన నాకరము నేల యడ్డగించెదవు. ఇదెట్టు లున్నదనఁగా నేనుఁగు నిచ్చి యంకుశముకొఱకుఁ దగవులాడిన ట్లున్నది.)

— ౫౩౬. (7) * శ్రోత్రియవిటన్యాయము. —

(సంస్కృతన్యాయములు. ౧౪౭ పు.)

ఛాందసవిటుఁడు ప్రియురాలిని మడి గట్టుకొని రమ్మనె నఁట— అని పై గ్రంథమునందలి శాస్త్రిసోదరుల వ్యాఖ్య. కాని యీనడుమ శ్రీ శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిపాదులు సంస్కృత న్యాయములంగూర్చి ప్రకటించిన వ్యాసమున† పై వ్యాఖ్యను గాదని యీక్రిందిపద్యము నుదాహరించిరి:

'వేదాధ్యయనసంభూతే మోదిష్టం మమ మే ముఖే
అస్త్విదే న్మహతీ ప్రీతి ర్వాచుం కర్ణం దశస్వ మే'.

(అధరపానావసరమున ఛాందసప్రియుఁడు ప్రియురాలితో ననిన వాక్యము — వేదాధ్యయనముచేఁ బవిత్రమగు నావదనము నెంగిలి చేయుకుము. అంతకుతూహలముగా నున్నచో నా యెడమచెవిని గొఱుకుము.)

పై శ్లోక మీక్రిందివిధముగా సుభాషిత-మణికంఠహారమున (171 పు. ౪౯౮ ప.) నున్నది —

'సామగాయనపూతం మే నోచ్ఛిష్ట మధరం కురు,
ఉత్కణ్ఠితాసిచే ద్భద్రే! వామం కర్ణం దశస్వ మే'.

('కస్యాపి'-శార్ఙ్గధరపద్ధతి. 4062 ప. ౬౨౦ పుట)

('సంభోగరసికురాలగు ప్రియురాలు ప్రియునియధరమున దంతక్షతములఁ జేయ యత్నింపఁగా నాకామినితో ఛాందసుఁడగు ప్రియుఁడు పలుకుచున్నాఁడు') రసాస్వాదనావసరమున శ్రోత్రియుఁడు కుంఠితహృదయుఁడని లోకప్రవాదము. కాళిదాసమహాకవి యిట్టులు నుడివియున్నాఁడు.

'వేదాభ్యాసజడః కథం ను విషయవ్యావృత్తకౌతూహలః
నిర్మాతుం ప్రభవే న్మనోహర మిదం రూపం పురాణో మునిః'.

(విక్రమోర్వశీయము. 1. ౮ ప.)

(వేదాభ్యాసముచే మొక్కపోయినబుద్ధితో విషయసుఖవిముఖమగుహృదయముతోఁ గూడిన యాముసలిముని యీమనోహరరూపము నెట్లు నిర్మింపఁగలుగును?)

'బుద్ధిజాడ్యజనితోన్మదుల్ గదా శ్రోత్రియుల్'. (మనుచ. 2. ౧౩)

అని పెద్దనయు నుడివియున్నాఁడు గదా.

వీణాప్రవీణయగు నొకసుందరి

'వీణాభ్యసనవేళాయా మహ మామలక స్తనీ'

† 'విభూతి'-పుంౘము 3, రేఖ 1, ౫-౮ పుట. (జూలై 1911)

అని తన గానకళానైపుణిం గూర్చి నుడువఁగా వేదాధ్యయనజడుఁడగు నామెభర్త యిట్లు తనవేదవిద్యావైదుష్యమును గూర్చి చెప్పుకొనె నఁట.

'వేదాభ్యసనవేళాయాం వార్తాక—వయమ్'.

'వైదికుని చేతివిడెము'-అను తెనుఁగుజాతీయము గూడ నిట్టిదే.

—౨౩౯.(8) *యా లతాన్విష్యతే సైవ లగ్నా సంప్రతి పాదయోః—

తాను వెదకఁబోయిన తీఁగె తనకాళ్ళకుఁ దగుల్కొనినట్టులు తా నే కార్యముకొఱకుఁ బ్రయత్నింపఁబోవుచున్నాఁడో దానిఫలము తలఁపని తలఁపుగా ననాయాసముగా సిద్ధించుట. పై పద్యపాదము కాంచనాచార్యుని ధనంజయవిజయవ్యాయోగములోనిది. దీనికి నుత్తరార్ధము:

'కురురాజోఽభియాతవ్యః స్వయమేవ సమాగతః' (౧౫ వ. 3 పుట.)

ఈలోకోక్తికి ననురూపములగు తెనుఁగుసామెతలు:

అ. వెదకఁబోయిన తీవ కాలఁ దవిలె.

ఆ. మ్రొక్కఁబోయినదేవర యెదురైనట్లు.

ఇ. ఆడఁబోయినతీర్థ మెదురైనది.

పై మూఁడు లోకోక్తులు ననురూపములే కాని ప్రయోగమున నించుక భేదము చూపట్టును. మనకంటెఁ జిన్నవారిని తక్కువవారిని జూచుట కేఁగునప్పుడు వారిని మార్గమధ్యముననే కలసికొనుట తటస్థించుచో 'వెదకఁబోయినతీవ కాలఁ దగిలె' ననియు, నిట్టి సందర్భముననే మనకుఁ బూజ్యులగు పెద్దలవిషయమునఁ దక్కిన రెండు సామెతలను వాడుదుము. ఇఁక వీనికిఁ బూర్వప్రయోగములు:

అ. 1. క. 'వినికోయుతీఁగ కాళ్లం
దెనఁగెఁగదా యనుచుఁ బొంగి భీష్ముఁడు ద్రోణున్
ఘనభుజు నభీష్టపూజల
ధనధాన్యవిధానముల ముదంబునఁ దనిపెన్.'

భారత. ఆదిప. ౭. 219 ప.

2. మ. 'వెదకంబోయినతీవ కాలఁ దవిలె న్వేయేల, (దుర్వాసుచే)'

ఉత్తరహరివంశ. ౪. 163.

3. శా. 'చూడంబోయెను తీవ కాళ్లఁదవిలెన్ శూరోత్తమా! సంగర
క్రీడారోపితచాపటంకరణమూకీభూతలోకత్రయా!
యాజ్ఞా నీకొక రంశుమంతుఁడవె నీ, వీడేరె నాకోర్కె నేఁ
డాడంబోయెనః పుణ్యతీర్థ మెదురై యబ్బెం బుకోధారుణిన్.'

సుదక్షిణాప. ౨. 64.

4. క. 'వెదకంబోయిన తీఁగియ
పదములఁ దగిలినవితంబు పాటింపఁగ నీ
న్నెదుటనె కనుగొంటిని స
మ్మదమున హరిణాంక వినుము మానిని వెతలన్.'

తారాశశాంకవిజయ ౪. 102.

ఆ. 1. ఉ. 'ఆడఁగఁబోవుతీర్థ మెదురైనవిధంబున నల్లి యేను తే
పాడియ చంద్రశేఖరు నుపాస్తి యొనర్చి యుపాయనంబుతోఁ
జూడఁగవచ్చువాఁడ నయి చూచుచునుండఁగ నీవ వచ్చితో
చేడియ! యెట్టిపుణ్యములు చేసినవాఁడనొ ప్రాగ్భవంబునన్.'

హరవి. ౭. 124.

2. క. 'మది నూఱను మిఁక నీతలఁ
పుఁదలంపన్ గూడె నాడఁబోయినతీర్థం
బెదురుగ వచ్చినక్రియ ని
మ్మదిరేక్షణ తాన వచ్చె మనకడ కర్థిన్.' దశకుమార. 3. 142.

3. శా. 'చూడంజూడ నృసింహకీర్తిచయ మీాక్షోణీనభోమధ్యమం
దేడం జూచినఁ దానయై నెగడఁగా నీక్షించి మిన్నేటిసి
రాడంబోయెసి జేసితాపసులు, మేలౌ ప్రోవాల సిద్ధించెఁగా
నాడంబోయినతీర్థమంచు మదిలో హర్షింతు రశ్రాంతమున్.'

నరసభూ. ౫. 57.

4, సీ. 'ఎదురయ్యె నాఁడుబోయిన తీర్థ మద్భుత
మూవహిల్లంగ నీయవసరమున.'

శంకరకవి, హరిశ్చంద్ర. ౪. 102.

5. ద్వి. 'పుడమిపై మరుఁడ ! నీ పొందు సేఁ గోరి
తడ వాయె నేఁటికి దైవయోగమున
నాఁడుబోయినతీర్థ మరుదెంచినట్లు
నేఁడు మోహము దీఱ నినుఁ జూడఁగంటి.'

సారంగధర. ౧. 571-'74.

6. ఉ. 'ఆడఁగఁబోవుతీర్థ మెదురైనగతిన్ భవదాగమంబు బల్
వేడుకతో నిరంతరము వేఁడుచునుండఁగ నేఁడు మాకుఁ జే
కూడె నభీప్సితంబు లొనఁగూడె నమాత్యసుహృజ్జనంబు మా
నాడును భృత్యకోటి సదనంబులు ధన్యతనొందె మాధవా.'

—అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి. భద్రాపరిణయ. 3-30.

౭. క. 'ఈవేళ ద్రొక్కఁబోయిన
దేవర యెదురయ్యె, బుద్ధదేవర మనకుం
గావలసిన వర మియ్యఁగఁ
దా వచ్చినవాఁడు, రండు తామరసాక్షుల్.'

—దశావతార. బౌద్ధ. 347.

ఇట్టిభావమే భవభూతికృతియందును గలదు.—

శ్లో. 'అన్వేష్టవ్యో యదసి భువనే భూతనాథః శరణ్యో
మా మన్విష్య న్నిహ వృషలకం యోజనానాం శతాని
క్రాన్త్వా ప్రాప్తః స ఇహ తపసాం సంప్రసాదోఽన్యథా చేత్
క్వాయోధ్యాయాః పునరుపగమో దణ్డకానాం వనే వః.'

—ఉత్తరరామచరిత. ౨ -13.

— ౨౩౮. (9) * శీతాంశో రమృతార్పణమ్. —

అమృతకిరణుఁ డగుచంద్రుని కమృత మర్పించినట్లు నిష్ప్రయోజన మైనపనులయం దిది వర్తించును. ('కుమ్మరివీథిని కుండలమ్మట')

— 10. * హిమాద్రౌ హిమవిక్రయః. —

హిమాలయపర్వతమునొద్ద మంచుగడ్డ నమ్ముట.

— 11. * అయస్కారవాటికాయాం సూచీవిక్రయః. —

కమ్మరవీథిని సూదు లమ్ముట.

దీని కనురూపమగు నింగ్లీషుసామెత.—

'To carry coals to Newcastle.'

'జర్మన్'సామెత—'To carry water to the sea.'-(Proverbs from East and West, p. 29)

ఇంగ్లండుదేశములోని న్యూకాసిల్ నగరమున బొగ్గు సమృద్ధిగా దొరకును. అక్కడకు బొగ్గు తీసికొనివెళ్లుట వృథాయాసము.

1\. శా. 'వాతాందోళితచందనాగరులతావ్యాలీఢకేళీవనీ
జాతంబుల్ భవదీయనర్మగృహముల్, చైత్రుండు నీబంటు నీ
కేతత్కాననజాతిః స్తనిచయంబే మెచ్చి పూజించుటల్
శీతాంశో రమృతార్పణ మ్మను క్రియం జేకొమ్ము చేతోభవా.'

—వసుచ. 3. 172.

2\. శ్లో. 'సేవయా దృష్టకష్టస్య దాక్షిణ్యోత్పాదనే శ్రమః
అస్య యోన స భృత్యానాం హిమాద్రౌ హిమవిక్రయః.'

—రాజతరఙ్గిణీ. 3. 138.

('అతికష్టసాధ్యమగు నీతనిసేవఁ జేయు తమయం దీతనికి దాక్షిణ్యము గలుగునట్లు ప్రయత్నించుట హిమాద్రియందు మం చమ్ముటకై పూనుకొనుటవంటిది')—ఆంధ్రరాజతరంగిణి. ౮౮ పు.

3. శ్లో. 'వ్యక్తితాస్య సదాచారం కలికృత్యం ద్విషి త్వయి
ప్రారబ్ధో దేవ ! భోజేన హిమాద్రౌ హిమవిక్రయః.'

—రాజత. ౮. 3102.

4. 'కి మాత్థ రే కితవ సాధు సమ్య గుక్తం.—
అయస్కారవాటికాయాం సూచీవిక్రయవ దస్మాభిః కి ముపాలంభి.

—వసంతతిలకభాణ. ౧౪ పు'

— ౨౩౯. (12) * త్వయా స్వహస్తేన అంగారాః కర్షితాః —

నీచేతులతో నీవు నిప్పులను నలిపితివి. స్వయంకృతాపరాధము వల్ల నిది వర్తించును.

— 13. * నాహ మాత్మనాశాయ వేతాళోత్థాపనం కరిష్యామి. —

వేతాళమును లేపి నాకు నేను హానిని దెచ్చుకొనను.

దీని కాంగ్లమున—

'To dig one's own pit (grave)'.

'I shall not raise a devil for my own destruction.'

—(Apte:- Guide to Sanskrit Composition, pp. 327-'28.)

ఫ్రెంచ్ భాషాలోకోక్తి :

'The fool cuts himself with his own knife.'

— (Proverbs from East and West, p. 25.)

అనురూపములగు నాంధ్రలోకోక్తులు—

'కొంగున నగ్ని దాఁచినట్లు'. 'చెట్టు కొట్టి పై వేసికొనినట్లు'. 'తన్నుఁ గట్టఁ ద్రాళ్లు తానె తెచ్చుకొనినట్లు'.

— 14. * అజాకృపాణీయన్యాయము. —

దీనికిఁగల రెండుమూఁడు వివరణములలో నొకటి పై సామెతలవంటిదే.

'యథా అజయా భూమిం ఖనన్త్యా ఆత్మవధాయ కృపాణో దర్శితః,
తత్తుల్యం వృత్తం కేనచి దాత్మవినాశాయ కృతం అజాకృపాణీయమ్.'†

—వర్ధమానుని 'గణరత్నమహోదధి'. 3. 196

(కత్తి లేకపోవుటచేఁ దన్నుఁ జంపఁజాలక యుపాయము నరయుచుండు నొకనిపై నొకమేఁక మదమునఁ గాలిచే నేలఁ ద్రవ్వెను. అట్లు త్రవ్వఁగా మట్టిలోఁ గప్పఁబడిన యొకకత్తి బయటపడెను. దానిచే నాతఁడా మేఁకను దెగటార్చె నఁట. ఇట్లాజంతువు తనగోతిని దానే త్రవ్వుకొనెను.)‡

1. శ్లో. 'అనాలోచ్య ప్రేమ్ణః పరిణతి, మనాదృత్య సుహృద
స్త్వయాకాణ్డే మానః కిమితి తరళే సంప్రతి కృతః ?
సమాకృష్టా హ్యేతే ప్రళయదహనోద్భాసురశిఖాః
స్వహస్తే నాఙ్గారా స్తదల మధునారణ్యరుదితైః.'

['స్వహస్తే నాఙ్గారాః సమాకృష్టాః—ఇత్యనేన భవత్యా అజ్ఞత్వైవ అనర్థః కృత ఇతి సూచితమ్.'— వేమభూపాలుని శృఙ్గారదీపికా వ్యాఖ్య.]

—అమరుశతక. ౭౮ ప.

(అతని యనురాగ మెట్లుమాఱునో యనునదైన నాలోచింపక, చెలులమాటలు లెక్కచేయక, నీ విసమయమున నాతనిపై నలిగితివి. దీనికి ఫల మాతఁ డలిగి వెడలుటయే. కావున నీవు చేసినపని ప్రళయాగ్నిజ్వాలాజటాలంబులయిన నిప్పులను దెచ్చి మీఁద వైచికొనినట్లయినది. కార్యము మించినతరువాత నిప్పు డేల యరణ్యరోదనము చేసెదవు.)

2 కొంగున నగ్ని (చిచ్చు) దాఁచుకొనినట్లు—

(తననాశమును దానే కొనితెచ్చుకొనినట్లు.)

---

† లౌకికన్యాయాఞ్జలి. 1. భా. ౧ పుట.

‡ సంస్కృతన్యాయములు. ౮ పుట.

తే. 'మమ్ము నందఱ నెవ్వనిమహితశక్తి
యెక్కుడై సంగరంబునఁ జిక్కుపఱచె
నట్టికర్ణునిఁ, గొంగున నగ్నిఁ దాఁచి
నట్టు, లెమ్మొయి దాఁచితో యమ్మ చెపుమ'.

—భారత. స్త్రీపర్వ. ౨. 178.

3. కొఱవిని దల గోఁకికొనుట.

(కొఱవితోఁ దల గోఁకికొనిన, తల కాలి స్వవ్యాఘాతమే యగును గాని తలదురద తీరునా?)

చ. 'మెఱసిన మృత్యుదేవతకు మృత్యువు లైన ముకుందదాసులన్
దరలక మారుకొం టరయఁ దాఁ గొఱవిం దల గోఁకుకొంట.'

—శ్రీరంగమహాత్మ్య. 3. 686.

4. క. 'చిఱునవ్వు నవ్వి, భళిరే
కొఱవిం దలగోఁకికొనుటకుం దలఁచిరి, యే
డ్తెఱ నిత్తఱిఁ బైకొని నే
నఱిమెద యమనగరి దఱియ నరివర్గములన్.'

—సిరిపెగడ ధర్మయామాత్యుఁడు నలచరిత్ర. ౨ 124.

5. తే. 'ఇట్టి చలపాది నోట న న్నెఱిఁగి యెఱిఁగి
యెట్లు గైకొని దమయంతి నీ నలుండు?
కొఱవి చేఁబూని తలగోఁకుకొనఁదలంచెఁ
గటకటా! గర్వమున వీఁడు గానఁడయ్యె.'

—ధర్మయామాత్యుఁడు నలచ. ౪. 252.

6. క. 'వెఱ పొకయింతయు లేక
తెఱఁగున మిము నెవ్వఁ డింత తెగి చేసెనొకో
ఎఱిఁగెఱిఁగియుండి యకటా
కొఱవిం దల గోఁకుకొనుటకుం దలపెట్టెన్.'

—రాజశేఖరచ. ౨. 23.

7\. క. 'జలధిఁ బడఁ గడపె మును నను
వలదు నర భ్రాంతి నీకు వైరం బేలా
బలవంతునితోఁ, గొఱివిం
దల గోఁకికొనంగఁ దగునె దనుజాధీశా.'

—రామాభ్యుదయ. ౫ ఆ. 156. ప.

8\. తన్ను గట్టఁ ద్రాళ్ళు తానె తెచ్చుకొనునట్లు.

సీ. '...ఆత్మఘాతార్థ మత్యంతమూఢులై
చేయరానివి వీరు చేసినారు
మిమ్ముఁ గట్టఁగఁ ద్రాళ్ళు వీరె చేకొంటిరి
యిఁక వీరు వగవంగ నేమి కలదు?'

—శివధర్మోత్తరఖండ ౪. 97.

9\. క. 'తను గట్టఁ ద్రాళ్లు తానై
కొనివచ్చినజాడ యనుచుఁ గుదియించి కరం
బునఁ బాశముఁ గొని దానవ
వనధీశునిఁ గట్టె నసురవర్యం డాజిన్.'

—కవికర్ణరసాయన. ౨ ఆ. 119 ప.

10\. 'కుడిచి కూర్చుండలేక చెట్టు గొట్టి పయి వేసికొన్నాఁడు.'

—ధర్మజరాజసూయ ౭౦ పు. 2 పఙ్క్తి.

—౨౮౦. (15) *హస్తకటకః కిం దర్పణేనేక్ష్యతే?—

చేతియున్న కడియము నద్దములోఁ జూడవలెనా? పైలోకోక్తి భోజుని 'సరస్వతీకంఠాభరణము'న నుదాహరింపఁబడినయొకానొకపద్యమునఁ గలదు. (I. 159 ప. ౧౧౦ పు)

'హే తో జ్జలదేశ నైవ మదనః సాక్షాదయం భూతలే
తత్కిం దీనశి సచ్చమూ హతవపుః కామః కిల శ్రూయతే
ఐ దూప కిఅలేఉ భూతపతినా గౌరీవివాహోత్సవే
విసోం నచ్చ జి బోల్లు హస్తకటకః కిం దర్పణే నేక్ష్యతే.'

ఆంధ్రసాహిత్యపరిషత్తునకు
భూరివిరాళము.

ధవళేశ్వరము నివాసులును, కీ. శే. ప్రభల సుందరరామయ్య గారి ధర్మపత్నియు, విదుషీమణియు నగు శ్రీమతి ప్రభల వేంకట సుబ్బమ్మగారు మహోదారభావముతోఁ దమభర్తగారి స్మారకార్థమై వారిపేర నాంధ్రసాహిత్యపరిషత్తునకు శాశ్వతమైన భవనమును నిర్మింపఁబూనుకొని ఆఱువేల రూప్యములు విరాళ మొసంగిరి. ఈ సాధ్వీలలామ యౌదార్యముచూడ నీ సతీమణి హృదయమునం దాంధ్రభాషాభిమాన మెట్లు తరంగిత మగుచున్నదియు విదితమగుచున్నది. ఈనడుమనే శ్రీ తిరుపతి వేంకటేశ్వరకళాశాలలో నాంధ్రమునఁ బ్రథమోత్తీర్ణునకుఁ బారితోషిక మొసంగుటకుఁగాను సార్థసహస్రరూప్యములు విరాళ మొసంగిరని ఆ కళాశాలవారు ప్రకటించియున్నారు.

అట్టి భాషాభిమానుల యుదారసహాయముతో నచిర కాలముననే యనురూపమైన భవనమును నిర్మించుటకుఁ దీవ్రమయిన కృషి జరుగుచున్నది. భవననిర్మాణమునకు స్థలము సంపాదింపఁబడినది. శ్రీమతి సుబ్బమ్మగారు సంకల్పించిన కార్యము వారు మాకిచ్చుచున్న ప్రోత్సాహమువలన శీఘ్రకాలములో సిద్ధించునని యాశించుచు నాంధ్రలోకము పక్షమున శ్రీమతి సుబ్బమ్మగారికి మాకృతజ్ఞతాభివందనములు తెలుపుచు వారి నిరంతరాదరాభిమానములకుఁ బరిషత్తు పాత్రమగునని విజ్ఞప్తి యొనరించుచున్నాము.

ఇట్లు,
పరిషత్కార్యవర్గము.

మనవి.

యుద్ధపరిస్థితులవలన కాగితములు లభింపకపోవుటచేత, పత్త్రికను ముద్రించుట కాలస్యమైనది. నాలుగైదాఱు సంచికలు కలిపి ప్రకటింపవలసివచ్చినది. అందులకుఁ బాఠకులు మన్నింతురుగాక.

ఇట్లు,
పరిషత్కార్యదర్శులు.